



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక · PEN POWER TELUGU DAILY · ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక : 195 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 22 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 195 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 22 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




# వేంకటేశ్వరుడి ప్రాణభిక్షతోనే బతికున్నా

- నారా దేవాన్ష్ పుట్టినరోజు
- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు కుటుంబం
- అన్న ప్రసాద కేంద్రంలో ప్రసాదాల వితరణ
- 24 క్లేమోర్స్ పేలినా బతికున్నానంటే వేంకటేశ్వరస్వామి భిక్షతోనేనన్న ముఖ్యమంత్రి





పెన్ పవర్ డెస్క్:సీఎం చంద్రబాబు నాయుడు తన మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం వేంకటేశ్వరస్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు వెంగ మాంబ అన్నవితరణ కేంద్రంలో అన్నప్రసాదం స్వయంగా వడ్డించారు. అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు.

"రాష్ట్రంలో ఇప్పటికీ చాలా గ్రామాల్లో వేంకటేశ్వరస్వామి దేవాలయాలు లేవు. ఆయా గ్రామాల్లో వెంకన్న ఆలయాల నిర్మాణాల కోసం నిధులు సేకరించేందుకు ట్రస్టు ఏర్పాటు చేస్తాం. నాడు ఎన్టీఆర్ అన్నదానం, నేను ప్రాణదానం కార్యక్రమాలు ప్రవేశపెట్టాం. మూడవ కార్యక్రమంగా ఆలయాల నిర్మాణాలను తలపెడుతున్నాం. మాధవ సేవ కోసమే ఆలయాల నిర్మాణానికి ట్రస్ట్ ఏర్పాటు చేస్తాం. ట్రస్ట్‌కు వచ్చే నిధులు పగడ్బందీగా ఖర్చు చేస్తాం.

వేంకటేశ్వరస్వామి ఆస్తులు ఎవరు కబ్జా చేసినా వాటిని తిరిగి దేవుడికే చెందేలా చేస్తాం" అని చంద్రబాబు అన్నారు.

**వేంకటేశ్వరుడి ప్రాణభిక్షతోనే బతికున్నా...**

దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నామని చంద్రబాబు తెలిపారు. ప్రతి పుట్టిన రోజు నాడు తిరుమలలో అన్నదానం చేయడం ఆనవాయతీగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. తిరుమలలో అన్నదానాన్ని

వివరాలు 2లో..

## మంత్రి ఫరూఖ్ కు భార్యావియోగం...
# దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చంద్రబాబు, పవన్, లోకేశ్

- కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మంత్రి ఫరూఖ్ భార్య
- హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స
- ఉదయం కన్నుమూత
- సంతాపం తెలిపిన కూటమి పెద్దలు



పెన్ పవర్ డెస్క్:ఏపీ మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ కు భార్యావియోగం కలిగింది. ఆయన భార్య షహనాజ్ హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

వివరాలు 11లో..

# నాడు చంద్రబాబు తల్లి ఆశీస్సులు తీసుకుని పాదయాత్ర ప్రారంభించాను

- మంద కృష్ణ మాదిగ ప్రెస్ మీట్
- చంద్రబాబు వల్లే ఎస్సీ వర్గీకరణపై ఏకగ్రీవ తీర్మానం వచ్చిందని వెల్లడి
- వర్గీకరణపై వైసీపీ ఇంకా అభిప్రాయమే చెప్పలేదని ఆరోపణ
- గతంలో జగన్ కలిసేందుకు కూడా తమకు అనుమతి ఇవ్వలేదని వెల్లడి



పెన్ పవర్ డెస్క్: వివిధ రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ముందుకు తీసుకుపోతున్న నేపథ్యంలో, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మీడియా ముందుకు వచ్చారు. ఏపీ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై ఏకగ్రీవ తీర్మానం చేయడాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. 1997లో తాను చంద్రబాబు తల్లి ఆశీస్సులు తీసుకుని పాదయాత్ర ప్రారంభించానని గుర్తుచేసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం చంద్రబాబు

వివరాలు 11లో..

## తెలంగాణ హైకోర్టులో వైఎస్
# వివేకానంద కూతురు సునీత పిటిషన్

- తన తండ్రి హత్య కేసు సీబీఐ కోర్టులో రోజువారీగా విచారణ జరిగేలా ఆదేశించాలని పిటిషన్
- నాలుగేళ్లుగా కేసు విచారణ కొనసాగుతున్నప్పటికీ పురోగతి ఏమీ లేదని పిటిషన్‌లో పేర్కొన్న సునీత
- విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసిన కోర్టు




పెన్ పవర్ డెస్క్:వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణపై తెలంగాణ హైకోర్టులో ఆయన కూతురు సునీత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో ఆమె సీబీఐని ప్రతివాదిగా చేర్చారు. సీబీఐ కోర్టులో తన తండ్రి హత్య కేసును రోజువారీగా విచారించేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు.

వివరాలు 2లో..

# పోసానికి ఊరట... సీఐడీ కేసులో బెయిల్ మంజూరు

- పోసానికి బెయిల్ మంజూరు చేసిన గుంటూరు కోర్టు
- ఏపీలో పోసానిపై 19 కేసులు
- కూటమి ప్రభుత్వం వచ్చాక పోసానికి తిప్పలు!



పెన్ పవర్ డెస్క్:ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళికి ఊరట కలిగింది. గుంటూరు కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. సీఐడీ నమోదు చేసిన కేసులో పోసానికి బెయిల్ లభించింది. పోసాని బెయిల్ పిటిషన్‌పై గుంటూరు కోర్టు బుధవారం విచారణ జరిపి తీర్పును

వివరాలు 2లో..

# చిరంజీవికి ఒక్కసారి చెబితే మానేశాడు... స్పిరిట్ అంటే అదీ!

- బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో సినీ తారల పేర్లు
- ఆసక్తికర విషయం వెల్లడించిన సీపీఐ నారాయణ
- గతంలో తాను చెబితే కోకాకోలా యాడ్ కు చిరు గుడ్ బై చెప్పాడని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో సినీ తారల పేర్లు కూడా తెరపైకి రావడం పట్ల సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందించారు. గతంలో మెగాస్టార్ చిరంజీవి ఓసారి కోకాకోలా డ్రింక్ కు ప్రచారం చేశాడని, కానీ తాను ఓసారి లేఖ రాశానని, ఆ డ్రింక్ కు ప్రచారం కల్పించవద్దని చెప్పానని వెల్లడించారు. "బాండీలో కోకాకోలా పోసి వేడి చేస్తే అది రంగు మారింది. ఇదే విషయాన్ని చిరంజీవికి వివరించాను.

వివరాలు 11లో..

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం...
# విద్యాశాఖ మూసివేత...
## తనదైన శైలిలో మస్క్ ట్వీట్

- అమెరికా విద్యాశాఖ మూసివేతకు ట్రంప్ ఆమోదం
- విద్యా వ్యవహారాలపై ఇకమీదట రాష్ట్రాలకే అధికారాలు
- ఈ మేరకు ఉత్తర్వులు



పెన్ పవర్ డెస్క్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏకంగా విద్యాశాఖనే ఎత్తేశారు. ఈ మేరకు విద్యాశాఖ మూసివేత ఉత్తర్వులపై ట్రంప్ సంతకం

వివరాలు 11లో..

## హరీశ్ రావు 'బుద్ధిమాంద్యం' వ్యాఖ్యలపై
# శాసనసభలో దుమారం

- బుద్ధిమాంద్యం వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్న భట్టి విక్రమార్క
- రేవంత్ రెడ్డి బట్టలూడదీసి కొడతాననంటే వారించలేదన్న హరీశ్ రావు
- బుద్ధిమాంద్యం అంటే తప్పెలా అవుతుందన్న హరీశ్ రావు



పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు శాసనసభ లో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. హరీశ్ రావు సభలో మాట్లాడుతూ 'బుద్ధిమాంద్యం' అని వ్యాఖ్యానించడంపై ఉప ముఖ్యమంత్రి

వివరాలు 2లో..

# హిందీ ఏ భాషకూ పోటీ కాదు..
## రాజకీయంగా లబ్ధి పొందేందుకే భాషా వివాదం: అమిత్ షా

- భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా విభజన వచ్చిందన్న అమిత్ షా
- ఇకపై ఎంత మాత్రం అలా జరగనివ్వబోమన్న అమిత్ షా
- తమిళనాడులో బీజేపీ అధికారంలోకి వస్తే తమిళంలో మెడికల్, ఇంజినీరింగ్ విద్య అందిస్తామని హామీ



పెన్ పవర్ డెస్క్:హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అది అన్ని భాషలకూ సోదర భాష అని కేంద్ర మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే కొన్ని పార్టీలు భాషా అంశాన్ని తెరపైకి తెస్తున్నాయని

వివరాలు 2లో..

# ఇండియాలో టాప్-10 రిచ్చెస్ట్ ఎమ్మెల్యేలు వీళ్లే..




పెన్ పవర్ డెస్క్: భారతదేశంలోని ప్రజాప్రతినిధుల గురించి అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ఆసక్తికర వివరాలను బయటపెట్టింది. ఇండియాలో కోట్లకు పడగలెత్తిన టాప్-10 రిచ్చెస్ట్ ఎమ్మెల్యేల డేటాను %ూణ=% ప్రకటించింది. ఈ జాబితాలో మహారాష్ట్రకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే పరాగ్ షా 3 వేల 383 కోట్ల ఆస్తిపాస్తులతో టాప్ ప్లేస్?లో ఉన్నారు. పరాగ్ షా మహారాష్ట్రలోని ఘట్కోపర్ తూర్పు నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రెండో స్థానంలో కర్ణాటక కాంగ్రెస్ కీలక నేత, ట్రబుల్ షూటర్?గా పేరొందిన కర్ణాటక మంత్రి, కనకపుర ఎమ్మెల్యే డీకే శివకుమార్ నిలిచారు.డీకే శివకుమార్ ఆస్తి 14 వందల 13 కోట్లుగా ఏడీఆర్ వెల్లడించింది. మూడో స్థానంలో కూడా కర్ణాటక ఎమ్మెల్యేనే ఉన్నారు. కర్ణాటకలోని గౌరిబిదనూరు నుంచి స్వతంత్ర ఎమ్మెల్యేగా గెలిచిన

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# యాంటీ ఇండియా టెర్రరిస్టుల గుండెల్లో టెర్రర్

ఎప్పుడు ఎవడొస్తాడో తెలియదు! ఎలా వేసేస్తాడో అర్థం కాదు! వారి చావు ఎంత ఘోరంగా ఉంటుందో.. అస్సలు ఊహించలేరు. వారి నేల మీదే.. క్షణాల్లో ఖతమైపోతున్నారు. టెర్రర్ ఎటాక్స్‌ని ప్లాన్ చేస్తున్న టెర్రరిస్టులందరి గుండెల్లో ఇప్పుడు టెర్రర్ మొదలైంది. పాకిస్థాన్ ఉగ్రవాదులకైతే.. కంటిమీద కునుకు లేకుండా పోయింది. ఎక్కడున్నా.. ఎంత రహస్య ప్రదేశంలో దాక్కున్నా.. వారి చావు వారిని వెతుక్కుంటూ వచ్చేస్తోంది. ఒక్కొక్కరి ప్రాణాలు తీసేస్తోంది. గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో వరుసగా హతమవుతున్నారు మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టులు. మొన్నటికి మొన్న కుల్ భూషణ్ జాదవ్ కిడ్నాప్ వెనకున్న మతపెద్ద హతమయ్యాడు. ఇప్పుడు.. 26/11 ముంబై దాడుల ప్రధాన సూత్రధారి అయిన హఫీజ్ సయీద్ మేనల్లుడు.. అబూ కతల్ పాకిస్థాన్‌లోనే ఖతమయ్యాడు. కొన్నాళ్లుగా గుర్తుతెలియని వ్యక్తులు అనేకమంది భారత వ్యతిరేక శక్తులను ఖతం చేస్తున్నారు. లేటెస్ట్‌గా.. ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా వ్యవస్థాపకుడైన హఫీజ్ సయీద్ మేనల్లుడు.. అబూ కతల్ హతమయ్యాడు. తన అనుచరులతో కాన్వాయ్‌లో వెళ్తుండగా.. ఒక్కసారిగా గుర్తు తెలియని వ్యక్తులు బుల్లెట్ల వర్షం కురిపించారు. ఈ దాడిలో అబూ కతల్‌తో పాటు అతని బాడీగార్డ్స్ కూడా చనిపోయారు. నిత్యం పాకిస్థాన్ ఐఎస్ఐ నీడలో సంచరించే అబు కతల్‌ని.. ఇలా లేపేయడం హాట్ టాపిక్‌గా మారింది. హఫీజ్ సయీద్, అబూ కతల్ హిట్ లిస్టులో ఉన్నారని ఐఎస్ఐకి తెలుసు. వాళ్లను.. పదేళ్లుగా జాగ్రత్తగా కాపాడుతూ వస్తుందనే సమాచారం ఉంది. అబూ కతల్‌కి ఐదు మారుపేర్లు ఉన్నాయి. హఫీజ్ సయీద్.. లష్కరే తోయిబాకి చీఫ్ అయినా.. తన మేనల్లుడైన అబూ కతల్‌ని చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా నియమించాడు. ప్లాన్ హఫీజ్ వేస్తే.. దానిని అమలు చేసేది అబు కతల్. లష్కరే తోయిబా ఉగ్రవాది అబూ కతల్.. ఇండియాలో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా ఉన్నాడు. 2023లో రాజోరి జిల్లాలో జరిగిన ఉగ్ర దాడి, 2024 రియాసి జిల్లాలో జరిగిన బస్సు దాడిలో పాల్గొన్నాడు అబూ కతల్. ఇవి మాత్రమే కాదు జమ్మూకశ్మీర్‌లో అనేక దాడులకు ఇతనే బాధ్యుడు. అందువల్ల.. ఎన్ఐఏతో పాటు ఇండియన్ ఆర్మీ, ఇతర భద్రతా సంస్థల హిట్ లిస్టులో ఉన్నాడు. 2024 జూన్ 9న రియాసి జిల్లాలో.. శివకోరి గుహలో ఉన్న శివాలయాన్ని దర్శించుకునేందుకు వెళుతున్న హిందూ యాత్రికుల బస్సుపై దాడి చేశారు. అబూ కతల్ నాయకత్వంలో జరిగిన ఈ దారుణమైన దాడిలో.. 9 మంది పౌరులు మరణించారు. 40 మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఉగ్రదాడి తర్వాత రియాసి జిల్లాలో కొత్త భయాందోళన మొదలైంది. 2023 జనవరిలో రాజోరి జిల్లాలోని దంగ్రీ గ్రామంలో నలుగురు ఉగ్రవాదులు ప్రవేశించి.. పౌరులని లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారు. ఈ ఉగ్రదాడిలోనూ అబూ కతల్ పాత్ర ఉంది. ఈ దాడిలో ఇద్దరు పిల్లలు సహా ఏడుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. జమ్మూకశ్మీర్ సరిహద్దు గ్రామాల్లోని యువకులకు డబ్బు ఆశ చూపి.. లష్కరే తోయిబాలోకి రిక్రూట్ చేస్తున్నాడు అబు కతల్. అదొక్కటే కాదు.. మైనారిటీ సమాజానికి చెందిన పౌరులని, భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని ఎటాక్స్ చేయడంలో అబూ కతల్ పాత్ర ఉంటుంది. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులకు శిక్షణ ఇవ్వడం, బోర్డర్ దాటి చొరబడటం, పౌరులని లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడం, అశాంతి సృష్టించేందుకు ప్రయత్నించడం లాంటివన్నీ.. అబూ కతల్ కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. వీటన్నింటిపై లోతైన దర్యాప్తు తర్వాత ఐదుగురు నిందితులపై ఎన్ఐఏ ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. వీరిలో ముగ్గురు పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా కమాండర్లు ఉన్నారు. అందులో.. అబూ కతల్, సైఫుల్లా అలియాస్ సాజిద్ జట్, మహమ్మద్ ఖాసిం ఉన్నారు. జమ్మూకశ్మీర్‌ని అస్థిరపరిచేందుకు దాడులు ప్లాన్ చేయడం, పాకిస్థాన్ నుంచి వచ్చే సూచనల్ని అమలు చేయడం లాంటివి చేయడంలో ఇతనిదే కీలకపాత్ర. అలాంటి.. అబూ కతల్ ఇప్పుడు గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హతమవడంతో.. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదంపై పోరాటంలో.. ఓ ముఖ్యమైన పరిణామానికి నాంది పలుకుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయ్. పాకిస్థాన్ టెర్రరిస్టులకు, ఖలిస్థాన్ వేర్పాటువాదులందరికీ.. ఇప్పుడు గుర్తు తెలియని వ్యక్తుల భయం పట్టుకుంది. ఇదంతా.. కొత్తగా జరుగుతున్నదేమీ కాదు. కొన్ని నెలలుగా నడుస్తున్న వ్యవహారమే. ఇప్పటికే.. ఈ తరహాలో చాలా మంది హతమయ్యారు. ఇక ముందు కూడా ఇది కొనసాగుతుందనే సంకేతాలిస్తున్నారు. ఊరు లేదు.. పేరు లేదు.. స్ట్రాంగ్ ఎవిడెన్స్ లేదు. ఉగ్రవాదులను ఏరిపారేస్తున్న గుర్తు తెలియని వ్యక్తుల జాడ కూడా తెలియట్లేదు. ఎవరు చంపేస్తున్నారో అస్సలు అర్థం కావట్లేదు. ఇదంతా.. మూడు నాలుగేళ్లుగా జరుగుతున్న వ్యవహారమే. ఇప్పటికే.. ఇలాంటి హత్యలు చాలానే జరిగాయ్. సిరీస్ ఆఫ్ ఈవెంట్స్‌ని చూశాక.. ఇప్పుడిప్పుడే అందరిలోనూ అనుమానం కలుగుతోంది. మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులందరినీ.. ఒకరి తర్వాత ఒకరిని హతమారుస్తున్నారు గుర్తు తెలియని వ్యక్తులు. ముఖ్యంగా.. భారత్‌కు శత్రువులుగా ఉన్న వాళ్లు, ఇండియా హిట్ లిస్టులో ఉన్న వాళ్లంతా.. విదేశాల్లో హతమైపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇలా.. గుర్తు తెలియని వ్యక్తులు దాడులు చేస్తుండటంతో.. చాలా మంది ఉగ్రవాదులు పాకిస్థాన్‌లోని రహస్య ప్రదేశాల్లో దాక్కుంటున్నారు. . లష్కరే తోయిబా చీఫ్ హఫీజ్ సయీద్‌కు, జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు అత్యంత సన్నిహితులైన వాళ్లు కూడా.. గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హతమయ్యారు. భారత వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న ఎందరో తీవ్రవాదులు, ఖలిస్థానీ ఉగ్రవాదులంతా ఒక్కొక్కరిగా ప్రాణాలు కోల్పోతున్నారు. లష్కరే తోయిబాకు చెందిన అబ్దుల్ సలామ్ భుట్టావి, జియార్ రెహమాన్, అబూ ఖాసిం, ముఫ్తీ ఖైజర్ ఫరూక్, సర్దార్ హుస్సేన్ లాంటివాళ్లంతా.. పాకిస్థాన్ గడ్డ మీదే హత్యకు గురయ్యారు. ఇక.. జైషే మహ్మద్‌కు చెందిన ఉగ్రవాదులు దావూద్ మాలిక్, షాహిద్ లతీఫ్, అతని సోదరుడు హారిస్ హాషిమ్, జహూర్ మిస్త్రీ కూడా పాక్ నేల మీదే ప్రాణాలు కోల్పోయారు. నిషేధిత ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్ హర్దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలో గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో హతమయ్యాడు. అతనే కాదు.. ఖలిస్థాన్ ఉగ్రవాదులుగా పేరున్న సుఖ్దూల్ సింగ్, రిపూదామన్ సింగ్ కూడా కెనడాలోనే హత్యకు గురయ్యారు. అవతార్ సింగ్.. లండన్‌లో మర్డర్ అయ్యాడు. పరంజిత్ సింగ్, హర్వీందర్ సింగ్ సంధూ.. లాహోర్‌లో గుర్తుతెలియని వారి చేతిలో చనిపోయారు. ఇక.. భారత్‌లో ఉగ్రదాడులకు పాల్పడిన బషీర్ అహ్మద్ పీర్, సయ్యద్ ఖలీద్ రజా, ఎజాజ్ అహ్మద్.. లాంటోళ్లంతా చనిపోయారు. ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఎఐ-814 హైజాకర్లలో ఒకరైన మిస్త్రీ జహూర్ ఇబ్రహీంని కూడా కరాచీలో కాల్చి చంపారు. 2022 నుంచి ఇప్పటివరకు ఇదే తరహాలో.. చాలా మంది ఉగ్రవాదులు, భారత వ్యతిరేక శక్తులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఓ వైపు ఈ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల్ని కనిపెట్టేందుకు భారత ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. ఇదే సమయంలో ఉగ్రవాదులంతా హత్యకు గురవడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఉన్న అనుమానాలు, ఆరోపణల మేరకు పాకిస్థాన్ సైన్యం ఎంత రక్షణ కల్పించినా.. ఏ ఉగ్రవాది కూడా సేఫ్‌గా లేడనే విషయం అర్థమవుతోంది. ఇందుకు.. వరుసగా జరుగుతున్న ఉగ్రవాదుల ఏరివేత ఎపిసోడ్లే బిగ్ ఎగ్జాంపుల్. ఏదో ఒకరోజు వాళ్లంతా.. గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో బలైపోక తప్పదంటున్నారు. ఎంత సెక్యూరిటీ ఉన్నా.. వాళ్లంతా సురక్షితంగా లేరనే విషయం తెలుస్తోంది. ఎక్కడున్నా.. ఎలాంటి చోట దాక్కున్నా.. ఎంత సేఫ్‌గా ఉన్నామని అనుకున్నా.. ఏదో ఒక రోజు చావు వాళ్ల దాకా వెళ్తుందనే విషయం.. ఇప్పటికే అర్థమై ఉంటుందంటున్నారు.

# నీ ఋణం తీర్చుకోగలమా బాబు...!

"సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ ఒక నిర్ణయం తీసుకుంది. సామాజిక న్యాయం తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం. ఒకరికే కాదు, అందరికీ న్యాయం జరగాలి. అందుకే 1996-97లలో రామచంద్ర రాజు కమిషన్ వేసి ఆర్థిక పరిస్థితులన్నీ అధ్యయనం చేసిన తర్వాత ఎస్సీలలో ఏ, బి, సి, డి వర్గీకరణ నేనే తీసుకొచ్చా. తర్వాత అది కోర్టులలో చాలెంజ్ అయ్యింది. ఈరోజు ఏడుగురు సభ్యుల ధర్మాసనం దానిని ఆమోదించారు. జనాభా దామాషా ప్రకారం ప్రతి కులానికి న్యాయం చేయడం తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం"

**ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అనంతరం చంద్రబాబు**

"షెడ్యూల్ కులాల వర్గీకరణ అనేది గతంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం అమలు చేసింది. ఆనాడు ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ చేసింది చంద్రబాబునాయుడే, ఈరోజు తీర్పు వచ్చే సమయానికి ఆంధ్రప్రదేశ్లో మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడే ఉన్నారు. అప్పుడు ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబునాయుడుకి మేము ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నాం. ఆనాడు ఆయన వర్గీకరణ చేయకపోతే వేలాది ఉద్యోగాలు మాకు వచ్చేవి కావు. విద్యావకాశాలు మాకు వచ్చేవి కావు. ఈరోజు న్యాయం బతికింది అంటే ఆ రోజు ఆయన తీసుకొచ్చిన చట్టమే. ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు అధికారంలో ఉండడం మా జాతి భవిష్యత్తుకు ఉపయోగపడుతుంది. త్వరలో వర్గీకరణ జరుగుతుందనే సంపూర్ణ విశ్వాసం మాకు ఉంది."

**సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణమాదిగ**

చంద్రబాబు వ్యాఖ్యలు వర్గీకరణపై ఆయన చిత్తశుద్ధిని తెలియజేస్తుంటే, మందకృష్ణ మాదిగ వ్యాఖ్యలు మాదిగలకు చంద్రబాబు మీద ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తున్నాయి. ఆ చిత్తశుద్ధి, నమ్మకాలు కార్యరూపం దాల్చాయి. దశాబ్దాల మాదిగల ఆకాంక్ష నెరవేరింది. ఎస్సీ వర్గీకరణ పై వేసిన కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా నివేదికను ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఆమోదించి, అసెంబ్లీలో ప్రకటన చేసింది. ఇక ఆర్డినెన్స్ లాంచనమే కావడంతో ఆంధ్రప్రదేశ్ లోని మాదిగల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

**చరిత్రలోకి వెళ్ళితే...:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితంగా దళితులకు వచ్చిన రిజర్వేషన్లలో (ఆంధ్రప్రదేశ్లో 15%) సింహభాగం ఒక్క సామాజివర్గానికే వెళ్తున్నాయని దళితులందరికీ వారి జనాభా దామాషా ప్రకారం పంపిణీ చేపట్టాలని సంకల్పంతో 1994 జులై 7న మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా, ఈదుమూడి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆవిర్భవించింది. ఉమ్మడి రిజర్వేషన్ విధానం వల్ల నష్టపోతున్న మాదిగలను సమీకరించి, బీసీలలో ఉన్న విధంగానే ఎస్సీలను కూడా ఎ, బి, సి, డి లుగా వర్గీకరించాలని తద్వారా విద్యా, ఉద్యోగ అవకాశాలు ఎమ్మార్పీఎస్ అనేక విధాలుగా పోరాటాలు చేసింది. ఇందులో భాగంగా మందకృష్ణమాదిగ 1997 ఏప్రిల్ 14న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తల్లి గారైన అమ్మన్నమ్మ ఆశీర్వాదం తీసుకుని, వారి స్వగ్రామమైన నారావారి పల్లె నుండి హైదరాబాద్ వరకు 1052 కి.మీ. మాదిగ మహా పాదయాత్ర పేరిట పాదయాత్ర చేసి ఎస్సీ వర్గీకరణకు అన్ని వర్గాల మద్దతు కూడగట్టాడు.



కృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమంలో నిజాయితీ, వాస్తవాలు గ్రహించిన చంద్రబాబు ఆ ఉద్యమాన్ని గుర్తించి, గౌరవించి దళితుల అసమానతలు తెలుసుకోవడానికి 1996 సెప్టెంబర్ 10న జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ ను నియమించాడు. ఆ కమిషన్ ఎస్సీల్లో అసమానతలు నిజమేనని గుర్తించి, 1997 మే 28న ఎస్సీలను ఎ, బీ, సీ, డి లుగా వర్గీకరించాలని, ఏ గ్రూపులో రెల్లి మరియు ఉప కులాలకు 1%, బి గ్రూపులో మాదిగ మరియు ఉప కులాలకు 7%, సీ గ్రూపులో మాల మరియ ఉపకులాలకు 6%, డి గ్రూపులో ఆది ఆంధ్ర కులానికి 1% కేటాయించాలని ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. దరిమిలా చంద్రబాబు ప్రభుత్వం 1997 జూన్ 6న ఎస్సీలను ఎ, బి, సి, డి లుగా వర్గీకరిస్తూ ఆర్డినెన్స్ ను విడుదల చేసింది. అయితే జాతీయ ఎస్సీ కమిషన్ ను సంప్రదించలేదన్న కారణంతో 1997 సెప్టెంబర్ 18న రాష్ట్ర హైకోర్ట్ ఆ ఆర్డినెన్సు కొట్టివేసింది. తర్వాత చంద్రబాబు నాయుడు 2000 సంవత్సరం మే లో ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని చేశాడు.

చట్టం అమలు కాలమైనా 2000-2004 సంవత్సరాల మధ్యకాలంలో మాదిగలు 24 వేల పైచిలుకు ఉద్యోగాలు పొందారని గణాంకాలు చెప్తున్నాయి. అయితే 2004లో చంద్రబాబు నాయుడు అధికారం కోల్పోయిన తర్వాత నవంబర్ 6, 2004 సంవత్సరంలో రాష్ట్రాలకు వర్గీకరణ చేసే అధికారం లేదని సుప్రీంకోర్టు ఈవి చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో చంద్రబాబు చేసిన చట్టాన్ని కొట్టేసింది. 2004 లో చంద్రబాబు అధికారం కోల్పోవడం వల్ల మాదిగ జాతి తీవ్రంగా నష్టపోయిందని ఇప్పటికీ మాదిగలు బలంగా నమ్ముతారు. 2004లో ఏ సుప్రీంకోర్టు అయితే రాష్ట్రాలకు ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం లేదని చెప్పి చంద్రబాబు చేసిన చట్టాన్ని కొట్టేసిందో, 20 ఏళ్ల తర్వాత అదే సుప్రీంకోర్టు రాష్ట్రాలు వర్గీకరణ చేయవచ్చు అని తెలిపింది. దీని ద్వారా 20 ఏళ్ల క్రితం చంద్రబాబు చేసిన వర్గీకరణ చట్టం న్యాయమని చెప్పకనే చెప్పింది.

ఎస్సీ వర్గీకరణకు తెలుగుదేశం పార్టీ కృషి చేసినంతగా మరే పార్టీ చేయలేదంటే అతిశయోక్తి కాదు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా 2012 అక్టోబర్ 10న వర్గీకరణపై పార్లమెంట్లో బిల్లు పెట్టమని చంద్రబాబు ప్రధానికి లేఖ రాశారు. ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు చేసిన వస్తున్నా మీకోసం పాదయాత్రలో ఎస్సి వర్గీకరణ చేసి పెద్ద మాదిగ అనిపించుకుంటానని మాదిగలకు మాట ఇచ్చాడు. 2014- 2019 మధ్య చంద్రబాబు నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దళితుల జనాభా నిష్పత్తి ఆధారంగా నిధులు ఖర్చు చేయడానికి జీవో నెంబర్ 25 విడుదల చేసి అమలు చేశాడు. ఆగస్టు 1 2024న సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఆ తీర్పును స్వాగతించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సివర్గీకరణ అమలు కార్యాచరణలో భాగంగా 2024 నవంబర్ 15న విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాతో వన్ మాన్ కమిషన్ నియమించాడు. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ 27 నవంబర్ 2024న బాధ్యతలు స్వీకరించి రాష్ట్రంలోని అన్ని జిల్లాలను పర్యటించి, వారి వద్ద నుండి 3820 వినతులను స్వీకరించి, దళితుల స్థితిగతులను అధ్యయనం చేసి ఎస్సీలను మూడు గ్రూపులుగా చేసి ఏ గ్రూపులో రెల్లి మరియు ఉపకులాలకు 1%, బి గ్రూపులో మాదిగ మరియు వారి ఉపకులాలకు 6.5%, సీ గ్రూపులో మాల మరియు వారి ఉప కులాలకు 7.5% కేటాయించాలని సిఫారసు చేసి, తన నివేదికను మార్చి 10, 2025న రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. మార్చి 17, 2025న రాష్ట్ర మంత్రివర్గం రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ సిఫారసులను ఆమోదించి, మార్చి 20, 2025 అసెంబ్లీలో ప్రకటన చేసింది.

**నాడు నేడు బాబే:** మాదిగల దశాబ్దాల కలయైనా ఎస్సీ వర్గీకరణను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారి 1997లో చేసింది చంద్రబాబే. 27 ఏళ్ల తర్వాత ఇప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్ లో కూడా వర్గీకరణ అమలు చేయనున్న ఘనత ఆయనకే దక్కింది. సామాజిక నిచ్చెనమెట్ల వ్యవస్థలో అణగదొక్కబడిన దళితుల్లో కూడా వైరుధ్యాలు ఉన్నాయని గుర్తించి,

అందరికీ సమానత్వం అనే సత్యాన్ని వర్తింప చేయడానికి ఎస్సి వర్గీకరణ చేసిన చంద్రబాబుపై కొన్ని పార్టీలు వర్గీకరణపై అపోహలు రేకెత్తించిన కారణంగా దళితుల్లో ఒక వర్గం ఆ పార్టీకి దూరమవడం బాధాకరం. అయినప్పటికీ మాదిగలకు ఇచ్చిన మాట కోసం, సామాజిక న్యాయం కోసం చంద్రబాబు ఎస్సి వర్గీకరణపై చేసిన కృషికి మాదిగలు జీవితాంతం ఆయనకు ఋణపడి ఉంటారనడంలో సందేహం లేదు. నిజానికి వర్గీకరణ వల్ల ఏ వర్గానికి నష్టం జరగదు. ఆయా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కోటా కేటాయింపులు జరుగుతాయి.

-గెద్దం గణేష్,
ఎం.ఎస్సీ., బి.యిడి
మాదిగ ఉద్యోగ సమాఖ్య నాయకుడు
పైడిమెట్ట

# హిందీ ఏ భాషకూ పోటీ కాదు..

- మొదటి పేజీ తరువాయి

ఆయన ఆరోపించారు. భాష పేరిట దేశంలో ఇదివరకే చాలా విభజన జరిగిందని, ఇకపై ఎంతమాత్రం అలా జరగనివ్వబోమని ఆయన అన్నారు. దరాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం భాషను వివాదాస్పదం చేస్తున్నాయని మండిపడ్డారు. భాష పేరుతో వారు తమ అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలోని అన్ని భాషలూ భారత్‌కు ఒక నిధి వంటివని ఆయన అభివర్ణించారు. భాష పేరిట విభజన తీసుకువచ్చేందుకు చేసే ప్రయత్నాలు ఏవీ సఫలం కావని అమిత్ షా పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు చేసిందని ఆయన గుర్తు చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ వంటి అన్ని భాషలకూ ప్రాచుర్యం కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని

కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగైతే తాను గుజరాత్ నుండి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుండి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ఆయన ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని రెండేళ్లుగా కోరుతున్నామని, కానీ ఆ దిశగా అడుగులు పడటం లేదని ఆయన విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళంలో అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# ఇండియాలో టాప్-10 రిచ్చెస్ట్ ఎమ్మెల్యేలు వీళ్లే..

- మొదటి పేజీ తరువాయి

కేహెచ్ పుట్టస్వామి గౌడ 12 వందల 67 కోట్లతో మూడో స్థానంలో నిలిచారు. నాలుగో స్థానం కూడా కర్ణాటక ఎమ్మెల్యేకే దక్కింది. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రియకృష్ణ 11 వందల 56 కోట్లతో 4వ స్థానంలో నిలిచారు. దేశంలో సగం మంది ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులువరుసగా ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది స్థానాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒకటైన ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేలు నిలిచారు. ఏపీ ముఖ్యమంత్రి, కుప్పం ఎమ్మెల్యే నారా చంద్రబాబు నాయడు 9 వందల 31 కోట్ల ఆస్తులతో ఐదో స్థానంలో నిలవగా, ఏపీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పొంగూరు నారాయణ 8 వందల 24 కోట్ల ఆస్తితో ఆరో స్థానంలో ఉన్నారు. ఇండియాలోని టాప్ టెన్ రిచ్చెస్ట్ ఎమ్మెల్యేల్లో ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ఏడో స్థానంలో ఉన్నారు. ఏడీఆర్ రిపోర్ట్ ప్రకారం.. పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆస్తి 7 వందల 57 కోట్లు. నెల్లూరు జిల్లా కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి 7 వందల 16 కోట్లతో 8వ స్థానంలో నిలిచారు. 9వ స్థానంలో గుజరాత్ బీజేపీ ఎమ్మెల్యే జయంతిభాయ్ సోమాభాయ్ పటేల్ 6 వందల 61 కోట్లతో ఉండగా, టాప్ 10లో చివరి స్థానంలో కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే సురేషా బీఎస్ 6 వందల 48 కోట్లతో నిలిచారు. రాష్ట్రాల వారీగా చూసుకుంటే ఈ టాప్ టెన్ రిచ్చెస్ట్ ఎమ్మెల్యేల జాబితాలో నలుగురు ఆంధ్రా ఎమ్మెల్యేలు, నలుగురు కర్ణాటక ఎమ్మెల్యేలు ఉండటం గమనార్హం. మిగిలిన ఆ ఇద్దరు ఎమ్మెల్యేల్లో ఒకరు మహారాష్ట్ర, మరొకరు గుజరాత్ రాష్ట్రానికి చెందిన వారు కావడం గమనార్హం.

ఇండియాలో టాప్-10 ధనిక ఎమ్మెల్యేల జాబితా-2025

1. పరాగ్ షా (బీజేపీ, మహారాష్ట్ర) %-% రూ. 3,383 కోట్లు
2. డీకే శివకుమార్ (కాంగ్రెస్, కర్ణాటక) %-% రూ. 1,413 కోట్లు
3. కేహెచ్ పుట్టస్వామి గౌడ (స్వతంత్ర ఎమ్మెల్యే, కర్ణాటక) %-% రూ. 1,267 కోట్లు
4. ప్రియకృష్ణ (కాంగ్రెస్, కర్ణాటక) %-% రూ. 1,156 కోట్లు
5. నారా చంద్రబాబు నాయుడు (టీడీపీ, ఆంధ్రప్రదేశ్) %-% రూ. 931 కోట్లు
6. పొంగూరు నారాయణ (టీడీపీ, ఆంధ్రప్రదేశ్) %-% రూ. 824 కోట్లు
7. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి (వైఎస్ఆర్ సీపీ, ఆంధ్రప్రదేశ్) %-% రూ. 757 కోట్లు
8. వేమిరెడ్డి. ప్రశాంతి రెడ్డి (టీడీపీ, ఆంధ్రప్రదేశ్) %-% రూ. 716 కోట్లు
9. జయంతిభాయ్ సోమాభాయ్ పటేల్ (బీజేపీ, గుజరాత్) %-% రూ. 661 కోట్లు
10. సురేషా బీఎస్ (కాంగ్రెస్, కర్ణాటక) %-% రూ. 648 కోట్లు

# పోసానికి ఊరట... సీఐడీ కేసులో బెయిల్ మంజూరు

- మొదటి పేజీ తరువాయి

శుక్రవారానికి వాయిదా వేసింది. తిరిగి నేడు విచారణ జరిపి బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసాని, తనకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ న్యాయవాదుల ద్వారా సీఐడీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై కోర్టు తీర్పును వాయిదా వేసింది. కాగా, పోసానిని ఫిబ్రవరి 26న హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. ఏపీలో ఆయనపై 19 కేసులు నమోదైనట్టు తెలుస్తోంది. అవార్డులకు సంబంధించిన సినీ పరిశ్రమలో విద్వేషాలు రగిల్చే వ్యాఖ్యలు చేశారని... చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయనపై ఫిర్యాదులు అందడంతో కేసులు నమోదు చేశారు.

# వేంకటేశ్వరుడి ప్రాణభిక్షతోనే బతికున్నా

- మొదటి పేజీ తరువాయి

ఎన్టీఆర్ ప్రారంభించారన్నారు. ఇప్పటికి విరాళాల ద్వారా రూ. 2,200 కోట్లు కార్పస్ ఫండ్ ఏర్పాటైందని, అన్నదానం ఒక మహత్తర కార్యక్రమమని సీఎం అభివర్ణించారు. ఇది శాశ్వతంగా జరుగుతుందన్నారు. తాను ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించానని, మానవ సేవ మాధవ సేవ రెండూ ఉంటాయని ప్రాణదానం తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించి కిందకు వస్తున్న సమయంలోనే తనపై 24 క్లేమోర్‌మైన్స్ పేల్చారని తెలిపారు. అన్ని క్లేమోర్స్ పేల్చినా తాను ప్రాణాలతో ఉన్నానంటే దానికి కారణం సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి ప్రాణభిక్ష పెట్టడమేనని అన్నారు. ఎవరైనా సరే... 24 క్లేమోర్ మైన్స్ పేలితే ప్రాణాలతో తప్పించుకోలేరని, తాను కేవలం వేంకటేశ్వరస్వామి మహిమ వల్లే బతికానని చెప్పుకొచ్చారు.

### హరీశ్ రావు 'బుద్ధిమాంద్యం' వ్యాఖ్యలపై

# శాసనసభలో దుమారం

- మొదటి పేజీ తరువాయి

మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హరీశ్ రావు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకుండా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తరహాలో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అందుకు హరీశ్ స్పందిస్తూ.. బుద్ధిమాంద్యం అనే పదం ఏమైనా తప్పా అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బట్టలూడదీసి కొడతా, బట్టలిప్పి ఊరేగిస్తానని మాట్లాడితే వారిని ఎందుకు వారించలేదని ఆయన స్పీకర్‌ను అడిగారు. తాను బుద్ధిమాంద్యం అంటే తప్పెలా అవుతుందని, దీనిని వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. హరీశ్ రావు విజ్ఞులైతే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని భట్టివిక్రమార్క సూచించారు. సభాపతితో వాదన సరికాదని ఆయన అన్నారు. హరీశ్ రావు స్పందిస్తూ, స్పీకర్ పట్ల తమకు గౌరవభావం ఉందని అన్నారు. స్పీకర్ అందరికీ పెద్దన్నలాంటి వారని, తమ ఆవేదనను స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.

# తెలంగాణ హైకోర్టులో వైఎస్ వివేకానంద కూతురు సునీత పిటిషన్

- మొదటి పేజీ తరువాయి

పిటిషన్‌పై హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇప్పటికే దాదాపు నాలుగేళ్లుగా ఈ కేసు విచారణ కొనసాగుతున్నప్పటికీ పురోగతి ఏమీ లేదని, సునీత ఈ పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టులో విచారణ సందర్భంగా సునీత తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. 2019 మార్చి 14వ తేదీ అర్ధరాత్రి హత్య జరిగిందని, విచారణ జరిపిన సీబీఐ అధికారులు ఇప్పటికే రెండు ఛార్జ్‌షీట్లు దాఖలు చేశారని పేర్కొన్నారు. సీబీఐ కోర్టులో విచారణ కొనసాగుతోందని, దీనిని ఆరు నెలల్లో ముగించేలా కోర్టును ఆదేశించాలని కోరారు. సీబీఐ అధికారులు హార్డ్ డిస్కులను ప్రతివాదులకు ఇచ్చారని, అవి తెరుచుకోవడం లేదని, దీంతో పదిహేను నెలలుగా విచారణ ముందుకు సాగడం లేదని హైకోర్టుకు తెలిపారు. సునీత ప్రధానంగా సీబీఐ అధికారులతో పాటు తన తండ్రి హత్య కేసులో నిందితులుగా ఉన్నవారందరినీ ప్రతివాదులుగా చేర్చారు. ఈ అంశంపై విచారణ జరిపిన ప్రత్యేక ధర్మాసనం సీబీఐతో పాటు ఈ కేసులో నిందితులందరికీ నోటీసులు వ్యక్తిగతంగా ఇచ్చేందుకు సునీత న్యాయవాదికి అనుమతి ఇచ్చింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.



# నగర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ అమలు

**నెల రోజుల్లోగా పెండింగ్ లో ఉన్న టీ.డీ.ఆర్ బాండ్ల జారీ ప్రక్రియను పూర్తి**

**విశాఖ అభివృద్ధిపై పురపాలక శాఖ మంత్రి నారాయణ సమీక్ష**

**భాగస్వామ్యమైన స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ అధికారులు ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాకే మాస్టర్ ప్లాన్ అమల్లోముందుకెళ్లాలన్నఎమ్మెల్యే లు**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్టణం,మార్చి 21 :** భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని విశాఖపట్టణంలో అభివృద్ధి చర్యలు చేపట్టాల్సి ఉందని, దానికి తగినట్లు అక్కడ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లా లని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. నగర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ అమ లు, డీటీఆర్ బాండ్ల జారీ తదితర అంశాలపై శుక్రవారం అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి ఆయన సమీక్షించారు. స్థానిక ఎమ్మెల్యే లు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, గణబాబు, పంచకర్ల రమేష్, వంశీ కృష్ణ శ్రీనివాస్, విష్ణు కుమార్ రాజు, కొణతాల రామ కృష్ణ, ఏపీయూఎఫ్ఐడీసీ చైర్మన్ పీలా గోవింద్, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా, మున్సి పల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ పి. సంపత్ కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ మం త్రితో కలిసి సమీక్షలో పాల్గొనగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వర్చువల్ గా భాగస్వామ్యమయ్యారు.మంత్రి నారాయణ మాట్లాడు తూ విశాఖలో టీడీఆర్ బాండ్ల జారీలో మరింత వేగం పెంచాలని, చాలా వరకు పెండింగ్ ఉన్న ట్లు తన దృష్టికి వచ్చిందని, దీనిపై జీవీఎంసీ కమిషనర్ యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకో వాలని పేర్కొన్నారు. నెల రోజుల్లోగా పెండింగ్ లో ఉన్న టీడీఆర్ బాండ్ల జారీ ప్రక్రియను పూర్తి చేయాలని నిర్దేశించారు. మెట్రో, మెట్రో లైట్, మోడరన్ ఎలక్ట్రిక్ బస్ కారిడర్లపై ప్రధానంగా చర్చించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాజెక్టులను దశల వారీగా చేప ట్టేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమ న్వయం వహించాలని పేర్కొన్నారు. నిబంధనల మేరకు అన్ని రకాల పనులు చేపట్టాలని, ఎక్క డా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్త వ హించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పలు అంశాలపై స్పందించా రు. టీడీఆర్ బాండ్ల జారీ ప్రక్రియలో మరింత లోతుగా పరిశీలించాల్సి ఉందని, తర్వాత వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. మాస్టర్ ప్లాన్, తాగునీటి సదుపాయం, అంతర్గత రోడ్ల అభివృద్ధి, ప్రభుత్వ నిబంధనల అమలు, ఆక్రమణల తొలగింపు విషయంలో మరింత అప్రమత్తంగా ఉంటామని పేర్కొన్నారు.అప్పుడే మాస్టర్ ప్లాన్ అమల్లో ముందుకెళ్లాలి ఎమ్మెల్యే లు,విశాఖ అభివృద్ధిపై జరిగిన సమీక్షలో ప్రధానంగా మాస్టర్ ప్లాన్ లో మార్పులు, చేర్పులపై చర్చించారు. గతంలో కొందరి ప్రయోజనాల దృ ష్ట్యా రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై పునరా లోచన చేయాలని, తప్పకుండా మార్చాలని స్థానిక ఎమ్మెల్యేలు అభిప్రాయపడ్డారు. రోడ్ల విస్తరణ అవసరం ఎంత మేరకు ఉందో అంతవ రకే ప్లాన్ అమలు చేయాలని, భూసేకరణ చేప ట్టాలని సూచించారు. స్థానిక ప్రజలు, నేతల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్నాకే ప్లాన్ అమలు విషయంలో ముందుకెళ్లాలని పేర్కొన్నా రు. భోగాపురం అంతర్జాతీయ విమా నాశ్రయాని కి అనుసంధానించే రోడ్ల అభివృద్ధిపై తక్షణమే దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేలం దరూ మంత్రిని కోరారు. డబుల్ డెక్కర్ రోడ్లు, మెట్రో కారిడార్ నిర్మించేందుకు యోచిస్తున్నామ ని, అతి త్వరలోనే ముఖ్యమంత్రి సూచనల మేరకు కార్యాచరణ ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు. ప్రస్తుతం నగరం నుంచి భోగాపురం వైపు వెళ్లాలంటే విపరీతమైన ట్రాఫిక్ ఉంటోంద ని, భవిష్యత్తులో ఈ పరిస్థితి ఇంకా క్లిష్టతరంగా మారుతుందని ఎమ్మెల్యేలు మంత్రితో చెప్పారు. త్వరితగతిన ఉపశమన చర్యలు చేపట్టాలని కోరారు. అమరావతి అభివృద్ధిపై వారానికి మూ డు సార్లు సమీక్షిస్తున్నట్లుగానే విశాఖ అభివృ ద్ధిపై కూడా వారానికి ఒకసారి సమీక్ష నిర్వహిం చాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంత్రికి విన్నవించారు. భూముల అన్యాక్రాం తం విషయంలో అధికారులు కఠినంగా వ్యవహ రించాలని, భూముల కొనుగోలు విషయంలో మోసపోయిన ప్రజలకు అండగా నిలవాలని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.

విశాఖపట్టణం కలెక్టరేట్ మీటింగు హాలు నుంచి కలెక్టర్ తో పాటు జీవీఎంసీ అధికారులు వీసీలో భాగస్వామ్యమయ్యారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# నిఘా విభాగం నిద్దర పోతుందా....?





- **ఏజన్సీలో సారా ఏరులై పారుతోంది.....**
- **మద్యం ధరలు పెరగటంతో సారా పేకెట్స్ వైపు మందు బాబుల పరుగులు...**
- **అడపా దడపా సారా తో పట్టు పడుతున్న విక్రయ దారులు...**
- **కురుపాం నియోజక వర్గ కేంద్రం నుంచే ఏజన్సీ గ్రామాలకు సారా తయారికి ఉపయోగించే నల్ల బెల్లం, యూరియా సరఫరా...?**

**కురుపాం, పెన్ పవర్, మార్చి - 21,** కురుపాం నియోజక వర్గంలో నిఘా విభాగం నిద్దర పోతోందా....? లేక అక్రమార్కులు ఇచ్చే తాయిలాల కు తలోగ్గిందా. ? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గత కొన్ని నెలలుగా నియోజక వర్గంలో ఉన్న ఐదు మండలాల్లో నాటు సారా వంట కాలు, విక్రయాలు జోరు అందుకున్నాయి. దీనికి నిదర్శనమే ఈ మధ్య కాలంలో స్థానిక పోలీసులు, అబ్కారీ అధికారుల తనిఖీల్లో నాటు సారా విక్రయ దారులు,తయారీ దారులు పట్టు బడుతున్నారు.

**:కురుపాం నుంచే నల్ల బెల్లం, యూరియా, సారా తయారీ పరికరాలు ఎగుమతి...**

కురుపాం నియోజకవర్గ పరిధిలో ఉన్న కురుపాం, గుమ్మ లక్ష్మీపురం, కొమరాడ, జియ్యమ్మవలస మండలాల్లో ఉన్న గిరిజన గ్రామాలకు కురుపాం నుండే కొంత మంది వ్యాపారులు సారా తయారికి ఉపయోగించే నల్ల బెల్లం, యూరియా, వంటకు ఉపయోగించే పరికరాలు ను విక్రయాలు చేస్తున్నారు.ఇదంతా సంబంధిత అధికారులకు తెలిసినా చూసి చూడ నట్లు, తెలియనట్లు వ్యవహరిస్తున్నట్లు సమాచారం.

**సారా పేకెట్స్ వైపు మందు బాబుల పరుగులు...**

మద్యం దుకాణాల్లో ధరలు పెరగటంతో మందు బాబులు నాటు సారా వైపు పరుగులు పెడుతున్నట్లు తెలుస్తోంది.ఒక సారా ప్యాకెట్ రు 20 కే సారా వ్యాపారులు విక్రయాలు చేస్తుండటంతో మందు బాబులు ఆరోగ్యం పక్కన పెట్టి సారా వైపే మొగ్గు చూపుతున్నారు. స్థానిక మద్యం దుకాణాల నుండి బెల్ట్ షాపులకి మద్యం విక్రయాలకు తరలిస్తున్నా..ఎక్కువ ధరకు బెల్ట్ నిర్వాహకులు విక్రయాలు చేస్తుండటంతో సారా వైపుపరుగులు పెడుతున్నట్లు తెలుస్తోంది.

: పట్టు పడుతున్నా...భయం లేని వైనం...

అబ్కారీ శాఖ, పోలీసుల తనిఖీల్లో సారా తయారీ, విక్రయాలు చేసే వారు పట్టు పడుతున్నా సారా జోరు తగ్గ లేదని . ఏజన్సి లోని ఒడిస్సా సరిహద్దు ప్రాంతాల్లో పలు గిరిజన గ్రామాలకు చెందిన వారు విక్రయాలు చేసి ఆంధ్రా ప్రాంతానికి చెందిన వ్యాపారులకు సారా టిన్స్ ను సరఫరా చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు సారా తయారికి ఉపయోగించే ముడి సరుకు బెల్లం, యూరియా, పరికరాలు క్రయ,విక్రయాలు పై దృష్టి పెట్టాలని స్థానిక ప్రజలు,పలు కుటుంబాల వారు కోరుతున్నారు.



# పల్లెపండుగలో మంజూరైన పనులు ఉగాధికి ప్రారంభించాలి







- **సమీకృత వ్యవసాయ విధానం అమలు చేయాలి**
- **ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్**
- **మార్చి 22వ తేదీన ప్రపంచ జల దినోత్సవం**
- **జిల్లాలో 3381 ఫాం పాండ్స్ మంజూరు**
- **జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,అనకాపల్లి, మార్చి 21:** పల్లెపండుగ కార్యక్రమలో మంజూరై పూర్తిచేసిన పనుల ప్రారంభోత్సవాలను ఉగాధి నుండి వారం రోజులు పాటు పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఉపముఖ్యమంత్రి మరియు గ్రామీణాభివృద్ధి, అటవీ,పర్యావరణశాఖమంత్రి కొణిదెల పవణ్ కళ్యాణ్ తెలిపారు. నరేగా (జాతీయ ఉపాధి హామీ) పనులపై శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్లు, డ్వామా లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో మంజూరైన నరేగా ద్వారా చేపట్టిన గోశాలలు, సిసిరోడ్లు, బిటి రోడ్లు పనులను ఉగాదికి ప్రారంభించుటకు ఏర్పాట్లు చేయాలని అదికారులను ఆదేశించారు. ఉగాధి నుండి వారం రోజుల పాటు పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవకార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ఫాం పాండ్స్ (వ్యవసాయ చెరువులు) మంజురైన చోట్ల సమీకృత వ్యవసాయ విధానాలను అమలు చేసి రైతులు ఆర్థికంగా లబ్దిపొందేలా ప్రోత్సహించాలని తెలిపారు. అందుకుగాను ప్రతి జిల్లాకు మూడు నమూనా వ్యవసాయ క్షేత్యాలను తయారుచేయాలని తెలిపారు. గ్రామాలలో మౌళిక సదుపాయాలు కలిగిన చోట్ల సామూహిక గోశాలు ఏర్పాటుచేయాలని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ అధికారులతో సవ్మీక్షనిర్వహించారు. ఈ నెల 22వ తేదీన ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. పల్లెపండుగ కార్యక్రమం ద్వారా మంజురెట్కన పనులు ప్రారంబోత్సవాలకు ఎర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. జిల్లాలో మంజూరైన 3381 ఫాం పాండ్స్(వ్యవసాయ చెరువులు)ల పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సవ్మీకృత వ్యవసాయ విధానం అమలు చేయుటకు అనువైన వ్యవసాయ క్షేత్రాలను గుర్తించాలని తెలిపారు.

ఈ సమావేశంలో డుమా ప్రోజెక్టు డైరెక్టరు ఆర్. పూర్ణిమాదేవి, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.వి.నాయుడు జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటరు జిల్లా కో ఆర్డినేటరు ఇ. నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషా రాణి పాల్గొన్నారు.

# కేంద్ర క్రీడా శాఖా మంత్రి ని కలిసిన ఎం.పీ.భరత్

**ఖేలో ఇండియా పథకం కింద మల్టీ పర్పస్**

**ఇండోర్ హాల్ కోసం ప్రాజెక్టును ఆమోదించాలని మంత్రికి విజ్ఞప్తి.**

**విశాఖపట్నం లో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కృషి చేయాలి అని వినతి.**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 21 :** విశాఖపట్నంలో క్రీడా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి మరియు కీలక ప్రతిపా దనలను చర్చించడానికి ఎం.పీ భరత్ క్రీడా మరి యు యువజన శాఖా మంత్రి శ్రీ మాన్ సుఖ్ మాండ వీయాని కలిశారు. ఈ సందర్భంగా ఖేలో ఇండియా పథకం క్రింద ఆరిలోవ లో మల్టీ పర్ప స్ ఇన్డోర్ హాల్ మరియు నేషనల్ సెంటర్ అఫ్ ఎక్సెన్స్ ఏర్పాటు చేయాలి అని ఆయన కోరా రు.చినగదిలి వద్ద అత్యాధునిక మల్టీపర్పస్ ఇండోర్ హాల్ నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ మ రియు విశాఖపట్నం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ సమర్పించిన ప్రతిపాదనను ఆమోదించా లని ఎం.పీ. భరత్ మంత్రిని కోరారు.14.00 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రతిపాదిత ప్రాజెక్ట్ రూ పొందించబడింది, బ్యాడ్మింటన్, వాలీబాల్, జూ డో, రెజ్లింగ్, హ్యాండ్‌బాల్ మరియు కబడ్డీ వంటి క్రీడా విభాగాల కోసం ఈ ప్రణాళిక రూపొందించ బడింది.ఈ సౌకర్యం ఔత్సాహిక అథ్లెట్లకు ఆధు నిక శిక్షణ సౌకర్యాలు మరియు అధునాతన మౌలిక సదుపాయాలను అందించడం,వారి నై పుణ్యాలను మెరుగుపరచుకోవడం మరియు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో పో టీ పడటానికి సహాయపడుతుంది అని ఎంపీ శ్రీభరత్ ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖప ట్నంలో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్థాప నకు కూడా ఎంపీ శ్రీభరత్ మంత్రికి అభ్యర్థిం చారు. ప్రపంచ స్థాయి శిక్షణా సౌకర్యాలు, నిపు ణుల శిక్షణ మరియు ఉన్నత అథ్లెట్లను అభివృ ద్ధి చేయడానికి అత్యాధునిక పద్ధతులను అం దించే ఈ ప్రతిష్టాత్మక కేంద్రం కోసం రాష్ట్ర ప్రభు త్వం భూమిని కేటాయించడానికి సిద్ధంగా ఉం దని ఆయన పేర్కొన్నారు. సెంటర్ అఫ్ ఎక్సె న్స్ స్థాపన ఆంధ్రప్రదేశ్ నుండి మాత్రమే కాకుం డా భారతదేశం అంతటా క్రీడా ప్రతిభను పెంపొం దించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, అథ్లెట్లు వారి సంబంధిత రంగాలలో రాణించడానికి అగ్ర శ్రేణి వనరులను అందిస్తుందని ఆయన అన్నారు.

## పరీక్షా కేంద్రాల లోపలె పదవ తరగతి విద్యార్థులకు మాస్ కాపీయింగ్ కు ప్రణాళికల సిద్ధం చేసుకున్న విద్యాశాఖ అధికారులు.




**అనంతగిరి పెన్ పవర్ మార్చ్ 21.** పరీక్ష కేంద్రాల లోపలే మాస్ కాఫీ కి రంగం సిద్ధం చేస్తున్న విద్యాశాఖ అధికారులు,పదవ తరగతి పరిక్షా కేంద్రాల లోపల అయితే ఎవరి ఎటువంటి అనుమానం రాదని, లోపలకు పత్రిక విలేకరులకు ప్రవేశం లేకపోవడంతో పరీక్షకు సంబంధించిన పుస్తకాలు లోపల కొన్ని రహస్య ప్రదేశాల్లో ఉంచి విద్యార్థులకు అందించే ప్రణాళికలు సిద్ధం చేసుకున్న విద్యాశాఖ అధికారులంటు బయట గుసగుసలు వినిపిస్తున్నాయి. పరీక్ష ప్రారంభమై గంటన్నర తర్వాత సిసి ఫుటేజ్లు నిలిపివేసి మాస్ కాపీయింగ్ ప్రారంభిస్తున్నట్లు లోలో పల ఉపాధ్యాయుల నుంచే పరీక్షలు రాసే పదో తరగతి విద్యార్థులకు మాస్ కాపీయింగ్ చేసే విధంగా సాయి సహకారాలు పూర్తిగా అందిస్తున్నట్లు సమాచారం. ఈ సమాచారం జిల్లా అధికారులకు తెలిసినప్పటకి ఎటువంటి మాస్కాఫింగ్ జరగకుండా పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని ఎటువంటి మాస్ కాఫీ జరగటం లేదంటూవల్ల మెహర్బానీ గా అధికారులు చెప్తున్నారు. ఇలా అయితే మెరిట్ విద్యార్థులకు ర్యాంకులు ఏ విధంగా వస్తాయని పూర్తిగా పై చదువులు కి వెళ్ళిన ఇటువంటి వాటిపైనే వాళ్ళు ఆధారపడతారని, దయవుంచి జిల్లా అధికారులు ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి, జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో స్క్వేడలను నిర్వహించి మాస్కాఫింగ్ సహకరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆయా తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విధంగా వారికి సహకరిస్తే మెరిట్ ఉన్న విద్యార్థులు ఇబ్బందులకు గురవుతారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు.

## ప్రతి బుధవారం వినతులు స్వీకరణ.

**అరకు టిడిపి ఇన్చార్జి దొన్ను దొర**



**అరకులోయ పెన్ పవర్ 21:** అరకులోయ నియోజకవర్గం మండల కేంద్రంలోని ప్రస్తుత టిడిపి కార్యాలయం దొన్ను దొర నివాసంలో ప్రతి బుధవారం ప్రజల వద్ద నుండి వినతులు స్వీకరిస్తామని టిడిపి అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జ్, విజయనగరం ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. అరకులోయ నియోజకవర్గ ప్రజలు మీ గ్రామంలో సమస్యలపై వినతి పత్రాలు అందించాలని దొన్ను దొర విజ్ఞప్తి చేశారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటీ,విద్య శాఖ మంత్రి లోకేష్ బాబు రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు రేపటికి శనివారం జరగవలసిన గ్రీవెన్స్ బుధవారం (26-మార్చి 2025) రోజున మార్చడమైనది. అందరు గమనించగలరని వారు విజ్ఞప్తి చేశారు. ఇప్పటి నుండి ప్రతి బుధవారం అరకులోయ నియోజకవర్గ ఇంచార్జి సియ్యారి దొన్నుదొర క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమము జరుగునని గ్రీవెన్స్ కు వచ్చేవారు గమనించగలరని ఒక పత్రిక ప్రకటనలు వారు విజ్ఞప్తి చేశారు.

## 23న ఉల్లాస్ అర్హత పరీక్ష



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 21 :** అక్షరాస్యత అర్హత పరీక్ష ఈ నెల 23న నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఉల్లాస్ పోస్టర్ ను విడుదల చేశారు. "ఉల్లాస్ కార్యక్రమం" మన్యం జిల్లాలో 2024 నవంబరు 15వ తేదిన ప్రారంభించామని, ఈ కార్యక్రమంలో భాగంగా వయోజనులకు చదవడం, రాయడం, చిన్న చిన్న లెక్కలు చేయగలగడం నేర్పించామని, ఉల్లాస్ కార్యక్రమం ద్వారా ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత ఇతర జీవిత నైపుణ్యాలను అభివృద్ధి చేయొచ్చు అన్నారు. పౌరులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటం ఉల్లాస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. హెచ్.జి లలో చదువు రాని 22,944 మందిని అభ్యాసకులు గాను, చదవుకున్న 2,294 మందిని వాలంటరి టీచర్స్ గారు గుర్తించడం జరిగిందన్నారు. టి.సి.ఎస్ తయారు చేసిన వీడియో ఆడియో లెసన్స్ ద్వారా ఉల్లాస్ పాఠాలు బోధించామన్నారు. ఈ నెల 23వ తేది న ఎఫ్లంట్ ను నిర్వహిస్తున్నామని, ఈ పరీక్ష చదవడానికి 50 మార్కులు, రాయడానికి 50 మార్కులు, గణితానికి 50 మార్కులు చొప్పున 150 మార్కులకు ఉంటుందని అన్నారు. ఈ టెస్ట్ లో 33% శాతం పొందిన వారిని ఉత్తీర్ణులుగా గుర్తించి వారికి ఎన్ఐఒఎస్ ద్వారా ధ్రువపత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ టెస్ట్ పార్వతీపురం మన్యం జిల్లాలో గుర్తించిన స్కూల్స్, అంగన్వాడీ కేంద్రాలలో మొత్తం 844 కేంద్రాలలో నిర్వహిస్తామని, అంగన్వాడీ కార్యకర్తలు ఇన్విజిలెటర్స్ గా వ్యవహరిస్తారని, టెస్ట్ కు సంబందించిన మెటీరియల్ అన్ని మహిళా సమాఖ్య కేంద్రాలకు చేరవేయడం జరిగిందని ఆయన చెప్పారు.

# అరకులోయ,కొత్తబల్లుగుడ, మాస్ కాపీయింగ్ జోరు?

- పట్టించుకునేవారు ఎవరు.
- నామమాత్రాంగ సీసీ కెమెరాలు.




**అరకులోయ పెన్ పవర్ 21 :** పదవ తరగతి పరీక్షలలో అరకులోయ పరీక్ష కేంద్రాల్లో జోరుగా మాస్ కాపింగ్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో అరకులోయ, డుంబ్రిగుడ మండలానికి సంబంధించి అనేక ఆశ్రమ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం దారుణంగా పడిపోవడంతో పాఠశాలల నిర్వాహకులు ఉన్నత అధికారుల ఆగ్రహానికి గురి అయ్యారు దీంతో ఈ ఏడాది జరుగుతున్న 10 పరీక్షల్లో ఏ విధంగానైనా గణనీయమైన ఉత్తీర్ణత సాధించి అధికారుల ప్రశంసాల పొందాలి అన్న సంకల్పంతో పాఠశాలల నిర్వాహకులు మాస్ కాపీయింగ్ కు తెర తీసినట్లు తెలిసింది. అరకులోయ కొత్త బల్లుగుడ,డుంబ్రిగూడ పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ అవి నామమాత్రంగానే మిగిలాయని విమర్శలు ఇక్కడ వినిపిస్తున్నాయి. పరీక్ష ప్రారంభం వరకు పనిచేసే సీసీ కెమెరాలు పరీక్ష ప్రారంభమైన అర్ధగంట తర్వాత పరీక్ష ముగిసేంతవరకు పనిచేయటం లేదనే కథనాలు ఇక్కడ వినిపిస్తున్నాయి. పాఠశాలల నిర్వాహకులంతా తమ ఆలోచనకు వదిలి పెట్టి అధికారులకు దొరకకుండా స్థానిక పాత్రికేయులకు మీడియాకు చిక్కకుండా అనేక విశ్వప్రయత్నాలు చేసి మాస్ కాపీయింగ్ కు పాల్పడుతున్నట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా అరకులోయ పరీక్ష కేంద్రాలలో జరుగుతున్న మాస్ కాపీయింగ్ వలన రాత్రి పగలు కష్టపడి మంచి విద్యార్థుల భవిష్యత్తుపై ర్యాంకుల కోసం ఎదురుచూసే విద్యార్థుల భవిష్యత్తుపై ఈ పది పరీక్షల మాస్ కాపీయింగ్ తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని అరకులోయ,కొత్తబల్లుగుడ, డుంబ్రిగూడ మండలంలోని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పరీక్షలు కట్టుదిట్టంగా పగడ్బందీగా మాస్ కాపీయింగ్ కు అవకాశము లేకుండా నిర్వహిస్తే బాగా కష్టపడి చదివిన విద్యార్థులు ఫస్ట్ ర్యాంకు పొంది ఉన్నత కళాశాలలో ఉచిత సీట్లు పొందుతారని తల్లిదండ్రులు అంటున్నారు. అయితే మాస్ కాపీయింగ్ జోరుగా జరగడం వలన అసలు ఎప్పుడు పాఠశాలలకు రాని పుస్తకాలు ముట్టని ఏనాడు చదవని విద్యార్థులు ఉత్తీర్ణులై ర్యాంకులు సాధించే అవకాశం ఉందని దీని వలన బాగా చదివిన విద్యార్థులు మనోవేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం కూడా లేకపోలేదని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు. ఇక సోమవారం ప్రారంభమైన మొదటి పరీక్ష రోజే నిర్వాహకులు తెరతీసి పరీక్షలు రాయించినట్లు ఈ ప్రాంతంలో పలువురు చర్చించుకుంటున్నారు. ఇక ముందు ముందు జరిగే పరీక్షలలో కూడా జోరుగా మాస్ కాపింగ్ నిర్వహించి విద్యార్థులను భారీ మార్కులతో ఉత్తీర్ణత సాధించే విధంగా సోమవారం రాత్రి ఉపాధ్యాయులు అంతా సమావేశమై చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ఇదంతా ఒక ఎత్తైతే పది పరీక్షలను దృష్టిలో పెట్టుకొని మూడు నెలలుగా ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల మెనూకు భారీగా కోత విధించి విద్యార్థులను పాస్ చేయిస్తామని స్పష్టమైన హామీ కూడా ఇచ్చినట్లు తెలియ వచ్చింది. అంతేకాకుండా ఇన్విజిలేటర్లకు ప్రత్యేక స్క్వాడ్లలకు,సెట్టింగ్ స్కాడ్ లకు ఇతర అధికారులకు డబ్బులు ఇవ్వాలని విద్యార్థులకు చెప్పి ఒక్కో విద్యార్థి నుండి 2000 రూపాయల నుండి2200 రూపాయల వరకు వసూలు చేసినట్లు కూడా అరకులోయ ప్రాంతంలో కథనాలు ముమ్మరంగా వినిపిస్తున్నాయి. అధికారుల మెప్పుకోసం తమ స్వార్ధ స్వలాభం కోసం తమ ప్రమోషన్ల కోసం పది పరీక్షల్లో మాస్ కాపీయింగ్ కు తెరతీసి మెరిట్ విద్యార్థులను బలి చేయడం ఎంతవరకు సభమని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అధికారులు కూడా పరీక్ష కేంద్రాల్లో తనిఖీలు చేసిన దాఖలాలు కనిపించడం లేదని ప్రత్యేక సిట్టింగ్ స్క్వాడ్ లు ఉన్నాయని అధికారులు చెబుతున్న మాటలు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయని పలువురు అంటున్నారు. ఇక పరీక్ష కేంద్రంలోకి మీడియాకు అనుమతి ఇవ్వకపోవడంతో కేంద్రాలలో నిర్వాహకులు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ వారే ప్రశ్నలకు సమాధాన పత్రాలు రూపొందించి జిరాక్స్ తీసి ప్రతి విద్యార్థికి కూడా ఇస్తున్నట్లు ఇక్కడ గుసగుసలు వినిపిస్తున్నాయి. మరి అధికారులు అరకులోయ, కొత్తబల్లుగూడ,డుంబ్రిగూడ, కేంద్రంలో పరీక్ష కేంద్రాల్లోనూ మాస్ కాపీయింగ్ ను ఎందుకు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే అనుమానాలు కూడా ఇక్కడ వ్యక్తం అవుతున్నాయి. ఉన్నత అధికారులు ఎన్నికల హడావిడిలో ఉండడం వలన ఇదే అదనగా చేసుకొని పరీక్ష కేంద్రాల నిర్వహకులు పది పరీక్షల్లో మాస్ కాపీయింగ్ కు కూడా పాల్పడుతున్నట్లు చర్చ ఎక్కువగా ఇక్కడ జరుగుతుంది. ఇక ముందు ముందు జరగనున్న ప్రధాన పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,జిల్లా ఉన్నత అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మెరిట్ విద్యార్థుల తల్లిదండ్రులు గిరిజన సంఘాల ప్రతినిధులు ప్రజాసంఘాల సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. అరకులోయ, కొత్తబల్లుగుడ, డుంబ్రిగుడ పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరుపై కూడా నిగా పెట్టి సమగ్ర విచారణ జరిపితే అనేక వాస్తవాలు వెలుగు చూసే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. పది పరీక్షల్లో మాస్ కాపీయింగ్ కథనాలపై అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీని ఆంధ్రప్రభ వివరణ కోరగా పది పరీక్షాలను అత్యంత కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామని మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా సిట్టింగ్ స్క్వాడ్ ను కూడా నియమించామని తెలిపారు. అంతేకాకుండా ఫ్లైయింగ్ స్క్వాడ్ లు ఆకస్మికంగా పరీక్షా కేంద్రాలను తరికి చేస్తారని ఆయన తెలియజేశారు.

## ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహానికి ఫార్మాజెల్ (ఎక్స్ ఫ్లోరా) వెలుగులు.



**ఇన్వెర్టర్, ఎల్ఈడి బల్బులు, సీలింగ్ ఫ్యాన్లు ఏర్పాటు.**



**పరవాడ (పెన్ పవర్): మార్చ్ 21:** స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహానికి జవహర్లాల్ నెహ్రూ ఫార్మసిటీ సెజ్ లో ఉన్న ఫార్మా జెల్(ఎక్స్ ఫ్లోరా) ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా కంపెనీ వెలుగులు నింపింది. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినప్పుడు విద్యార్థులు చదువుకోవడానికి, పడుకోవడానికి పడుతున్న ఇబ్బందులను వార్డెన్ ఏ. సుజాత ఫార్మా జెల్ ప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లారు. వార్డెన్ అభ్యర్థన మేరకు ఇటీవల వసతి గృహాన్ని సందర్శించిన ఫార్మ జెల్ ప్రతినిధులు విద్యార్థులు పడుతున్న అవస్థలను గమనించి
సామాజిక బాధ్యతలో భాగంగా ఇంటర్నల్ వైరింగ్ తో పాటు 2కేవియే ఇన్వర్టర్,70 ఎల్ఇడి లాంప్ లు,5 సీలింగ్ ఫ్యాన్లు సమకూర్చారు. వీటిని శుక్రవారం ఫార్మా జెల్ మేనేజింగ్ డైరెక్టర్ అనంత డి. అనంత బార్భాధికర్, ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ టి. జె. శ్రీనివాస్, హ్యూమన్ రిసోర్స్ వైస్ ప్రెసిడెంట్ సూర్యదేవర అప్పారావు, జనరల్ మేనేజర్ సేఫ్టీ హెల్త్ అండ్ ఎన్విరాన్మెంట్ వి. అనిల్ కుమార్, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వైస్ ప్రెసిడెంట్ అప్పారావు మాట్లాడుతూ వసతి గృహ సంక్షేమ అభివృద్ధికి వార్డెన్ ఏ. సుజాత చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రభుత్వం, సామాజిక బాధ్యతలో భాగంగా ఫార్మా కంపెనీలు అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో బాగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రవేట్ పాఠశాలలకు దీటుగా వసతి గృహ బాలికలు బాగా రాణించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల, వసతి గృహాల మౌలిక సదుపాయాల కల్పనకు తాము కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. సామాజిక బాధ్యతలో భాగంగా వసతి గృహానికి అడిగిన వెంటనే ఇన్వర్టర్, ఎల్ఇడి లాంప్ లు, ఫ్యాన్లు మంజూరు చేసిన ఫార్మా జెల్ యాజమాన్యానికి వసతి గృహ సంక్షేమ అధికారిని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమానికి ముందు వసతి గృహానికి వచ్చిన ఫార్మాజల్ ప్రతినిధులకు విద్యార్థులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఫార్మాజల్ సిఎస్ఆర్ ప్రతినిధులు రవికుమార్, వసతి గృహ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## 25న పాలకొండ లో సంకల్ప్ మెగా జాబ్ మేళా..

- జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య..

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, మార్చి 21 :** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన పాలకొండలో సంకల్ప్ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధి కల్పనలో భాగంగా పదో తరగతి, ఇంటర్, ఐటిఐ, ఏదైనా డిగ్రీ చదువుకుని 18 ఏళ్లు నిండి 29 ఏళ్ల లోపు వయసు గల నిరుద్యోగ యువతి యువకులు ఈ మేళాకు హాజరుకావచ్చని అన్నారు. మార్చి 25వ తేదీ మంగళవారము ఉదయం 9.00 గం.ల నుంచి పాలకొండలో గల శ్రీ సత్య సాయి డిగ్రీ కాలేజీ నందు సంకల్ప్ మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ జాబ్ మేళాలో 15 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీల్లోకి ఎంపిక చేసుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు. కావున ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు తమ వివరాలను వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబరుతో పాటు బయోడేటా, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9. 00 గం.లకు డ్రైవ్ జరుగు ప్రదేశంలో హాజరుకావాలని కోరారు. ఇతర వివరాలకు 63012 75511, 79937 95796 సెల్ నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## సి.పి. హెచ్. సి శిక్షణా కార్యక్రమంలో సూచనలు చేసిన డిఎంహెచ్ఓ ...




**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి - 21:** సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ (%జూఎజ%) శిక్షణ ద్వారా నేర్చుకున్న నైపుణ్యంతో గ్రామీణ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందజేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. స్టాఫ్ నర్స్,ఏఎన్ఎం లకు సిపిహెచ్సీ శిక్షణా కార్యక్రమాన్ని బ్యాచ్ ల వారీగా నిర్వహించారు. ఈ మేరకు ఎన్జీఓ హెూమ్ లో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో శుక్రవారం డిఎంహెచ్ఓ మాట్లాడుతూ పలు రకాల వ్యాదులకు గల మూల కారణాలు,వాటి నివారణోపాయాలు,ప్రాథమిక మరియు అత్యవసర వైద్య సేవలకు సంబంధించి ఆరోగ్య సమస్యలను గుర్తించే విధానం,చికిత్స,నివారణ చర్యలపై శిక్షణ ద్వారా సమగ్రంగా తెలుసుకొని ఆరోగ్య కేంద్రాల్లో, క్షేత్ర స్థాయిలోనూ వైద్య సేవలు మరింతగా విస్తృతం చేసి,వ్యాదులు ప్రబలకుండా కృషి చేయాలన్నారు. గర్భిణీ,శిశు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలాన్నారు.

జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు పలు ఆరోగ్య అంశాలపై శిక్షణ ఇచ్చారు. నోటి సంబంధిత వ్యాదులు, చెవి, ముక్కు,గొంతు,దృష్టి సమస్యలు, మానసిక ఆరోగ్యం, రుగ్మతలు,నరాల సంబంధిత వ్యాదులు,వృద్ధుల ఆరోగ్య సంరక్షణ,అత్యవసర ప్రాథమిక వైద్యం పై వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది జగన్నాథం,యోగీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో చట్టంపై విద్యార్థినులకు అవగాహన




**చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ జడ్జ్ ఎం.రోహిత్**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చ్ 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడా గ్రామంలో గల గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ జడ్జ్ ఎం.రోహిత్ విద్యార్థినులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థి దశ నుండే చట్టాలను తెలుసుకోవాలని ఆసక్తిని కలిగి ఉండాలని తెలిపారు. 18 సంవత్సరాల లోపు విద్యార్థిని విద్యార్థులు మంచి మార్గాలలో నడవాలని, మంచి విద్య మంచి ఆలోచన మంచి నడవడిక అలవర్చుకోవాలని తెలిపారు. పోక్సో చట్టం యొక్క విశిష్టతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పాపయమ్మ, ఉపాధ్యాయురాళ్లు కృష్ణవేణి, సౌమ్య, లలిత, పారా లీగల్ వాలంటీర్లు పనసల చిట్టిబాబు, కవడం కృష్ణ,కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన వెన్నుపోటు తోఫా...



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 21** :మద్దిలపాలెం, కృష్ణ కాలేజ్ రోడ్డులో గల వై.సి.పి. పార్టీ కార్యాలయంలో మాజీ రాష్ట్ర హజ్ కమిటి సభ్యులు , 66 వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్ జిల్లా మైనార్టీ విభాగ అధ్య క్షులు 53 వ కార్పొరేటర్ బర్కత్ అలీ, సీనియర్ నాయకులు డాక్టర్ జహీర్ అహ్మద్ పత్రిక సమావేశం జరిగిం ది,రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన వెన్ను పోటుతోఫా.హజ్ యాత్రికుల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన విజయవాడ ఎంబర్కేషన్ పాయింట్ ను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం. ఈ నిర్ణయం తీసుకుం టోందని తెలిసినా కూడా మౌనం వహించిన రాష్ట్ర కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు. ముస్లింల పట్ల ఉన్న నిబద్ధత అర్ధమవుతుందని, ముస్లింలు జీవితంలో ఒక్కసారైన పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లాలనే కోరికను ఈ కూటమి ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్య ధోరణి వహిం చింది.గత ప్రభుత్వంలో విజయవాడ నుండి వాజ్ యాత్రికుల కోసం మాజీ రాష్ట్ర ముఖ్య మంత్రి–వైఎస్.జగన్మోహన్ రెడ్డి చొరవతో మన ఆంధ్ర నుండి బయలుదేరే యాత్రికులకు విజయవాడ." విమానాశ్రయం నుండి వెళ్లేలా ఎం టార్కేషన్ పాయింట్ కూడా లేకుండా చేసిం ది. లిగత హజ్ యాత్రలో భాగంగా 2873 యాత్రి కలకు వైఎస్. జగన్ ప్రభుత్వం 14.04 కోట్లు నిధులు కేటాయించడమే కాకుండా వివిధ ఎం బార్కేషన్ పాయింట్లు నుండి బయలుదేరిన వారికి కూడా ఆర్థిక చేయుతనిచ్చారని కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆర్థికంగా ఎలాంటి సహాయం చేయకపోగా కనీసం ఆంధ్రప్రదేశ్ నుం డి వెళ్లే యాత్రికులకు గన్నవరం విమాశ్రయం నుండి వెళ్లే' వీలు లేకుండ చేయడం కేంద్ర, రాష్ట్ర కూటమి ప్రభుత్వాలకు తగదని, విజయవాడ నుండి నేరుగా మక్కాకు వెళ్లే పరిస్థితి లేకుండా చేసి హైద్రాబాద్, బెంగుళూరు నుండి వెళ్లే దౌర్భ గ్యస్థితికి కూటమి ముఖ్యమంత్రి సీ.ఎం చంద్రబాబు, మైనారిటీ మంత్రి ఫరూఖ్ తీసుకొచ్చారు. పవిత్ర హజ్ యాత్ర వెళ్లి వారికి విజయవాడ టాగేషన్ పాయంటీ తొలగింనకు కూటమి ప్రభు త్వం మైనార్టీలను నీరేక్ష్యం చేయడం వెళ్లి విజ యవాడ ఎంటారషన్ పాయింట్ రద్దు జరిగింది . గత ప్రభుత్వం వైఎస్ఆర్సిపి వాయాంలో ఎంతో ప్రయానితో, కట్టపడి విజయవాడ పాయంట్ సాధించాము.గతంలో హజ్ యాత్రకు హైదరాబా ద్, బెంగళూరు నుండి వెళ్లేవారు.2020,లో మన రాష్ట్రం నుండి ఎంటారిగేషన్ సాయంట్ ప్రకటిం చింది. 2023 లో మన రాష్ట్రం నుండి విజయవాడ ఎంటరిడేషన్ పాయంట్ నుండి 1813 మంది హజ్ యాత్రకు వెళ్లారు,2024 ఎన్నికల కోడ్ వెలువడక ముందే వైసీపీ ప్రభుత్వం 20 24/25 ఆర్థిక సంవత్సరనికి సంబంధించిన బడ్జెట్ కాలానికి ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంటే కాలము ఏప్రిల్ 1 నుండి 31జులై 2024 నందు 14.04 కోట్లు హజ్ యాత్రికులకు మంజూరు చేసింది. దీనికి సంబందిచిన వివరాలు రాష్ట్ర హజ్ కమిటీ సి.ఎఫ్.ఎం.ఎస్ ద్వారా చెల్లింపు కొరకు ప్రభుత్వానికి పంపడం జరిగింది.ప్రస్తుతం ఈ బిల్లు సి.ఎఫ్.ఎం.ఎస్. లో సీఎం చంద్రబాబు వల్లే పెండింగ్ లో ఉంచారు. మైనారిటీ శాఖ మం త్రి ఆయన మీరు పవిత్ర హజ్ యాత్ర కు సంబం ధించిన బిల్లు మంజూరు చేయించుకోలేక పోవ డం సిగ్గుచేటు. ఈ కారణం గా 2024 లో విజ యవాడ, హైదరాబాద్, బెంగళూరు నుండి వెళ్లి న సుమారు 1797 మందికి అందవలసిన ఫైనా న్సియల్ అసిస్టెన్స్ వారి ఖాతాలో జమ కాక పోవడం, ప్రస్తుతం జగన్ సీ.ఎం.గా లేకపోవటం, కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు పై భరోసా లేక, 2025 హజ్ కు యాత్రికులంతా హైదరాబా ద్, బెంగళూరు నుండి 1872 మంద దరఖాస్తు చేసుకున్నారు. విజయవాడ ఎంటరిగేషన్ నుండి కేవలం 101 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు.

ఈ సమావేశంలో కో ఆప్షన సభ్యులు మహ్దా షరీఫ్ , షేక్ బాబ్జి , ఆప్రోజ్ లతిఫ్, ముజీబ్ ఖాన్ ,ఎం.డి నౌషాద్ ,ఎం.డి ముక్బాల తదిత రాలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం..

# అనుబంధ ప్రాజెక్టులపై ఉప ముఖ్యమంత్రి సమీక్ష

- వీసీలో భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, అధికారులు






**విశాఖ దక్షిణం పెన్ పవర్ మార్చి 21:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, దాని పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, ప్రాజెక్టులపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్షించారు. శుక్రవారం సచివాలయం నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో నిర్వహించిన వీసీలో ఆయన పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పథకం అమల్లో పూర్తి పారదర్శకత పాటించి ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అత్యధిక పనిదినాలు కల్పించాలని, ఆర్థికంగా భరోసా ఇవ్వాలని పేర్కొన్నారు. వ్యవసాయ భూముల్లో నీటికుంటల ఏర్పాటు, పండ్ల తోటల పెంపకం, పచ్చదనం పెంపుదలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. పల్లెపండగలో భాగంగా చేపట్టిన పనులను పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచి ప్రజలకు ఆర్థికంగా అండగా నిలవాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. తమ పరిధిలో ఉన్నతంగా ఆలోచించి ప్రభుత్వ పథకాలను నిష్పక్షపాతంగా, పారదర్శంగా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, ఉన్నతాధికారులపై ఉందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.విశాఖపట్టణం కలెక్టరేట్ వీసీ హాలు నుంచి భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్థానికంగా చేపడుతున్న చర్యలను వివరించారు. మరిన్ని ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని చెప్పారు. జడ్పీ సీఈవో, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ, పంచాయతీ రాజ్ ఎస్.ఈ., డీపీవో, డ్వామా పీడీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాదలింగి పిహెచ్సీ ను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ





**కురుపాం / కొమరాడ, పెన్ పవర్, మార్చి21:** మాదలింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు,లేబొరేటరీ,మందుల నిల్వలు,వార్డు,లేబర్ రూమ్ పరిశీలించారు.ఈ నెలలో ఎన్ని జ్వర నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు,రక్త పరీక్షలు చేయు పద్ధతి,వాటి నివేదికలు ల్యాబ్ రికార్డులో తనిఖీ చేసి తగు సూచనలు చేశారు.ఓఆర్ఎస్ ప్యాకెట్ల లభ్యత పరిశీలించారు. పిహెచ్సీ ప్రసవాలపై ఆరా తీసారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు(%జుఎ=%) నమోదు తక్కువగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.సిబ్బంది అన్ని వేళలా పిహెచ్సీ లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

ఫ్రైడే డ్రైడే పరిశీలన : గ్రామంలో డ్రైడే నిర్వహణ తీరును పరిశీలించారు.ఇల్లు,గ్రామ పరిసరాల్లో నిశితంగా పరిశీలించి దోమల లార్వా ప్రదేశాలను గుర్తించాలన్నారు.వెక్టార్ కంట్రోల్ హైజీన్ యాప్ లో సమస్యాత్మక ప్రదేశాల వివరాలు వెంటనే నమోదు చేయాలన్నారు. సర్పంచ్ కళావతి తో మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం మెరుగుపడాలన్నారు.

అనంతరం దళాయిపేటలో గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఎన్సీడి సర్వే తీరుపై ఆరా తీశారు. ఆన్లైన్ నమోదు పరిశీలించారు.వేసవి నేపథ్యంలో సన్ స్ట్రోక్ పై ప్రజలను అప్రమత్తం చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఎస్.తనూజ, కార్యాలయ డెమో సన్యాసిరావు, సిసి శ్రీనివాసరావు వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పోలీసు సిబ్బంది సమస్యల పట్ల సానుకూ లంగా స్పందించిన జిల్లా ఎస్పీ





- పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు
- పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారంకు ప్రత్యే కంగా "పోలీసు వెల్ఫేర్ డే"
- పోలీసు సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపడతానన్న
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, మార్చి 21** :విజయనగరం జిల్లా పోలీసుశాఖలో వివిధ హెరీదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మార్చి 21న జిల్లా పోలీసు కా ర్యాలయంలో "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వ హించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరి ష్కారానికి చర్యలు చేపట్టారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,మాట్లాడుతూ – పోలీసు సిబ్బంది సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సం క్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబరు లోకి పిలిచి, వారి వ్యక్తి గత, వృత్తిపరమైన, శా ఖాపరమైన సమస్యల ను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. సిబ్బంది వి జ్ఞాపనలు పరిశీలించిన జిల్లా ఎస్పీ, వాటి పరి ష్కారానికి సానుకూలం గా స్పందించారు. పో లీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖాపరమై న సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా పుస్తకం లో నోట్ చేసుకొని, వాటి పూర్వాపరాలు పరిశీ లించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# జాతీయ స్థాయి పోలీసు ఫెన్సింగు పోటీల్లో



కాంస్య పతకం సాధించిన ట్రాఫిక్ కానిస్టేబులు బి.ఎస్.ఎన్.మూర్తి అభినందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం మార్చి 21** :విజయనగరం జిల్లా పోలీసుశాఖలోని ట్రాఫిక్ కానిస్టేబులుగా పని చేస్తూ, ఇటీవల పంజాబు రాష్ట్రం జలంధర్లో జరిగిన 1వ ఆల్ ఇండియా పోలీసు కబడ్డీ క్లస్టరు 2024–25 పోటీల్లో కాంస్య పతకం సాధించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 21న తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ – జిల్లా పోలీసు శాఖ ట్రాఫిక్ పోలీసు స్టేషనులో కానిస్టేబులుగా పని చేస్తున్న బి.ఎస్.ఎన్. మూర్తి ఇటీవల పంజాబ్ రాష్ట్రం జలంధర్ జరిగిన 1వ ఆల్ ఇండియా పోలీసు కబడ్డీ క్లస్టరు 2024–25 పోటీల్లో పాల్గొన్న రాష్ట్ర పోలీసు విభాగం తరుపున పాల్గొన్నారన్నారు. ఈ పోటీలు జలంధర్ పోలీసు హెడ్ క్వార్టర్సులో మార్చి 2 నుండి 6 వరకు జరిగాయన్నారు. ఈ జాతీయ పోటీల్లో కబడ్డీ, జిమ్నాస్టిక్స్, ఖోఖో, ఫెన్సింగు విభాగాల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీసు జట్లు పాల్గొన్నాయన్నారు. జిల్లాకు చెందిన బి.ఎస్.ఎన్. మూర్తి ఫెన్సింగ్ విభాగంలోని సీనియర్స్ ఫోయిల్స్ లో రాష్ట్ర పోలీసు జట్టు తరుపున పాల్గొని కాంస్య పతకం సాధించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జాతీయ స్థాయిలో ఫెన్సింగు విభా గంలో కాంస్య పతకం సాధించిన బి.ఎస్.ఎన్. మూర్తి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గార్ని జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా, కానిస్టేబులు మూర్తిని జిల్లా ఎస్పీ అభినందించి, క్రీడా ప్రతిభను ప్రశంసించారు. జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించిన కానిస్టేబులు మూర్తిని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా మంగళగిరిలోని రాష్ట్ర డిజిపి కార్యాలయంలో అభినందించారు. పతకాలు సాధించిన పోలీసు సిబ్బందికి త్వరలో ప్రోత్సా హక నగదు బహుమతిని, అదనంగా వార్షిక ఇంక్రిమెంటు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టరు ఎన్. గో పాల నాయుడు, ట్రాఫిక్ సి.ఐ సూరి నాయుడు, ఎస్బీ సిఐ ఎవి లీలారావు మరియు ఇతర పోలీ సు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# దేశవ్యాప్త బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు మద్దతు ఇవ్వండి ?

సిఐటియు అధ్యక్షులు. బోనంగి చిన్నయ్యపడాల్



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 21:**–ఈనెల 24 25న బ్యాంకు ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మెకు సిఐటియు సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తుందని. సిఐటియు అల్లూరు జిల్లా అధ్యక్షులు. బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. శుక్రవారం చింతపల్లి యూనియన్. గ్రామీణ బ్యాంక్ సిబ్బందికి సమ్మెకు మద్దతు తెలియజేస్తూ కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ బ్యాంకులో ఖాళీలను భర్తీ చేయాలని. టెంపరరీలను రెగ్యులరైజ్ చేయాలని. ద్వైపాక్షిక ఒప్పందాలకు తూట్లు పొడుస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశాలను ఉప సవరించాలని. తదితర కోర్కెలు న్యాయం చేయాలని. యు ఎఫ్ బి యు నాయకత్వంలో ఉద్యోగులు అధికారులు ఐక్యంగా చేస్తున్న మీ సమ్మె పోరాటానికి సిఐటియు పూర్తిగా బలపరుస్తుందని మీరు కోరుకున్నవి నీకోసమే కాకుండా నిరుద్యోగులకు సాయపడతాయని. నియమకాలు పెరిగితే మీకు పని భారం తగ్గుతుందని. టెంపరరీలకు ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేయగలిగితే మిగతా ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు మీరు తోడ్పడినవారు అవుతారని అన్నారు. మీరు సర్వీస్ లో కండిషన్లో నష్టదాయకమైన మార్పులను ఎదుర్కొంటున్నారని అన్నారు. పర్మినెంట్ ఉద్యోగుల స్థానంలో నిర్దేశిత కాల పిక్సెడ్ టర్మ్ ఉద్యోగులు ప్రవేశిస్తున్నారన్నారు. ఉద్యోగ సంఘాల ఉనికినే ఈ పరిణామాలు సవాల్ చేస్తున్నాయని అన్నారు. ఇటువంటి పరిణామాలను తీసుకొచ్చే లేబర్ కో డ్ లకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు మే నెలలో దేశవ్యాప్తంగా సమ్మెలతో సహా ఐకపోరాటాలకు పిలిపించిందన్నారు. ఈ ఐకపోరాటంలో మీరు కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఈరోజు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఒక పెద్ద సమస్యగా ముందుకు వస్తుందన్నారు. కీలక రంగాలతో సహా అన్నింటిని ప్రైవేటుకరిస్తామని మోడీ ప్రభుత్వం ప్రకటించింది. మౌలిక రంగంలో ఉన్న రైల్వేలు రోడ్లు విమానాశ్రయాలు తదితర ప్రజల ఆస్తులను మొత్తం ప్రైవేట్ పెట్టుబడుదారులకు తౌకగా ఇవ్వాలని నిర్ణయించారు. వీటిని ఎదుర్కొని ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాలని. కార్మిక హక్కులను నిలబెట్టుకోకపోతే మన భవిష్యత్తు ఉండదని ప్రజలు కూడా తీవ్రంగా నష్టపోతారని ఎవరికి వారు తమ తమ రంగాలకే పరిమితమయ్యే రోజులు పోయాయని. అందరూ ఐక్యమై ప్రభుత్వాన్ని వెనక్కి పెట్టడమే మార్గమని. ఈ బాటలో బ్యాంకు ఉద్యోగులు సమ్మె ఒక మైలురాయి కావాలని. ఐక కార్మిక ఉద్యమాల్లో కూడా పాల్గొని మీ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

# అంగన్వాడీ పోస్టుల నియామకానికి నోటిఫికేషన్ విడుదల...

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 21 :** జిల్లాలో వివిధ ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న 17 పోస్టుల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా. టి కనకదుర్గ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్వతిపురం డివిజన్ లో పార్వతీపురం ప్రాజెక్టు పరిధిలో పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో రెండు సహాయకులు పోస్టులు, సాలూరు ప్రాజెక్టు పరిధిలో మూడు సహాయకుల పోస్టులు, బలిజిపేట ప్రాజెక్టు పరిధిలో ఒక అంగన్వాడీ కార్యకర్త పోస్టు, మూడు సహాయకులు పోస్టులు, సీతానగరం లో రెండు సహాయకులు పోస్టులు ., పాలకొండ డివిజన్ లో పాలకొండలో మూడు సహాయకులు పోస్టులు, భామిని ప్రాజెక్టు పరిధిలో రెండు సహాయకులు పోస్టులు, వీరఘట్టం లో ఒక సహాయకులు పోస్టు

ఖాళీగా ఉన్నాయని, వాటి భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశామని ఆమె చెప్పారు. పార్వతీపురం, సాలూరు, బలిజీపేట,సీతానగరం, పాలకొండ, వీరఘట్టం, భామిని ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టులలో ఏర్పడిన 17 పోస్టుల ఖాళీలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు ఒక యూనిట్ గా పరిగణించి కేటగిరిని నిర్ధారించి ప్రకటించడం జరిగిందన్నారు. స్థానిక స్థిర నివాసం కలిగిన అర్హులైన వివాహిత మహిళా అభ్యరద్దుల నుండి దరఖాస్తులు కోరడం జరిగిందని అన్నారు. ధరఖాస్తులను మార్చి 31వ తేది సాయంత్రం 5 గంటలలోపు సంబందిత ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ కార్యాలయంలో అందజేయాలని ఆమె తెలిపారు. ఇంటర్వ్యూ తేదీ, స్థలము తదుపరి తెలియజేయడం జరుగుతుందని ఆమె అన్నారు. భర్జీ నియమ నిబంధనల ప్రకారం వచ్చిన ధరఖాస్తుల్దారులను మాత్రమే ఇంటర్వ్యూ నకు పిలవడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ పోస్టుల భర్తీ చేయుటకు గానీ, నిలుపుటకు గానీ, రద్దు పరుచుటకు గాని నియామకపు కమిటీ చైర్మన్ కు పూర్తి అధికారం ఉందని ఆమె అన్నారు.

అంగన్వాడీ సహాయకుల నియమకానికి స్థానిక స్థిర నివాసం కలిగిన వివాహిత మహిళా అయి ఉండాలని, 2024 జూలై 1వ తేదీ నాటికి 21 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని అన్నారు. ఎస్.టి. కేంద్రాలకు ఎస్.టి కేటగిరికి రోస్టరులో రిజిస్టరు కాబడిన పోస్టులకు 21 సంవత్సరములు నిండిన అభ్యర్థులు లేని ఎడల 18 సంవత్సరములు నిండిన వారిని కూడా పరిగిణలోకి తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులు అయినవారు అర్హులని, 10వ తరగతి పాస్ అయిన వారు లేనియెడల దాని కన్నా తక్కువ విద్యా అర్హత కలిగిన వారిని పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని ఆమె వివరించారు. ఎస్ టి హేబిటేషన్ కు కేటాయించిన పోస్టులలో ఎస్ టి అభ్యర్థులను మాత్రమే భర్తీ చేయడం జరుగుతుందని అన్నారు. ఎంపికపై తుది నిర్ణయం కమిటీ కలిగి ఉంటుందని ఆమె చెప్పారు. అభ్యర్థులు దరఖాస్తులను సంబంధిత ప్రాజక్టు కార్యాలయంలో పొందవచ్చని, పూర్తి చేసిన దరఖాస్తులను అదే కార్యాలయంలో అందజేసి రశీదును పొందవచ్చని చెప్పారు.

అంగన్వాడీ కార్యకర్తలు , సహాయకులు నియామకానికి క్రింద తెలిపిన నిబంధనలు అనుసరించడం జరుగుతుందని పేర్కొంటూ ఈ విధంగా తెలిపారు. 10వ తరగతి పరీక్ష ఉత్తీర్ణత అయిన అభ్యర్థులకు 50 మార్కులు,

ప్రీస్కూలు టీచర్/కృషి/ప్రీస్కూల్ మేనేజ్మెంట్ లో ఇంటర్ మీడియట్ బోర్డు, గుర్తింపు పొందిన యూనివర్సిటీ ద్వారా పొందిన సర్టిఫికేట్ కలిగిన వారు లేదా ఇసిఇ వర్కర్ గా పనిచేయుచున్న వారికీ 5 మార్కులు, వితంతువులకు 5 మార్కులు,

మైనార్టీ తీరని పిల్లలు కలిగిన వితంతువులకు 5 మార్కులు., పూర్తి ఆనాథ, బాలసదన ప్రభుత్వ సంస్థలలో నివసించి మంచి నడవడిక, సత్ప్రవర్తన సర్టిఫికేట్ కలిగినవారికి 10 మార్కులు, అర్హత కలిగిన వికలాంగులకు 5 మార్కులు, మౌఖిక ఇంటర్వ్యూకు 20 మార్కులు వెరసి వంద మార్కులకు పరిగణించడం జరుగుతుందని కనకదుర్గ తెలిపారు.

# 73వ వార్డు కార్పొరేటర్ భూపతి రాజు సుజాత టిడిపిలో చేరిక



**గాజువాక: పెన్ పవర్ ,మార్చి 21 :**వార్డు అభివృద్ధి చేకూరాలని తెలుగుదేశం పార్టీలో చేరిన భూపతి రాజు సుజాత మరియు భూపతి రాజు శ్రీనివాస్ రాజును 73వ వార్డు టిడిపి అధ్యక్షుడు, ముఖ్య నాయకులు పుష్పగుచ్ఛాలని అందజేసి శాలువా కప్పి గౌరవంగా పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు గోలగాని రమణ, మొల్లి రాధా ప్రకాష్, ప్రభాకర్, రమేష్, ప్రసాద్, బొట్ట సత్యనారాయణ, బొట్ట సీతారాం, రామకృష్ణ నాయుడు, నాయుడు, కోటేశ్వరరావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాలలో పోషణ భి పడాయి భి శిక్షణ కార్యక్రమం

**ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీదేవి**



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 21:**అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గూడెం కొత్త వీధి మండలంలో ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఈనెల 20 నుండి 22 వరకు పోషణ బి పడాయి బి శిక్షణ కార్యక్రమం నిర్విరామంగా అమలు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమం మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో అమలు చేస్తున్నామని గూడెం కొత్త వీధి ఐ సి డి ఎస్ సి డి పి ఓ లక్ష్మీదేవి తెలిపారు ఈ మేరకు మండలంలోని ప్రతి అంగన్వాడి 20 నుండి 22వ తారీకు వరకు అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ బి పడాయి బి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఈ మూడు రోజుల సెక్షన్ లో అధర్శిల నవచేతన నేషనల్ కరికులం మీద శిక్షణ తరగతులు నిర్వహించబడుతున్నాయని పోసన గూర్చి పౌష్టికాహారం గూర్చి బరువు తక్కువ పిల్లల గుర్తించడం వారిని ఫాలోఅప్ చేయడం డాక్టర్ గారితో చెకప్ చేయించడం పౌచిస్తిక ఆహార పునరావాస కేంద్రాలకు రెఫర్ చేయడం 1000 రోజుల కేర్ గూర్చి వివరించడం ఈసీ సీఈ ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ గూర్చి నూతన జాతీయ విద్యా విధానంలో వచ్చిన స్టేజెస్ గూర్చి వివరించడం జరుగుతుందని ఈ శిక్షణలో అంగన్వాడి కార్యకర్తల కెపాసిటీ బిల్డింగ్ ఈ శిక్షణ తరగతులు బాగా ఉపయోగపడతాయని లక్ష్మీదేవి తెలిపారు మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని వాటిని పర్యవేక్షించడం కూడా ఉంటుందని ఆమె తెలిపారు.

# విశాఖలో పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా

- యుద్ధ ప్రాతిపదికన మెట్రో నిర్మాణం
- భూముల ధరలు పెంచుకోవడానికి మాస్టర్ ప్లాన్ ను వాడుకున్నారు
- వైసీపీ ప్రతిపాదనలు పక్కన పెట్టండి భీమిలి ఎమ్మెల్యే గంటా



**భీమిలి, పెన్ పవర్, మార్చి 21** :నగరాభివృద్ధితో, ప్రజల ఆకాంక్షలతో సంబంధం లేకుండా వైసీపీ హయంలో ప్రతిపాదించిన మా స్టర్ ప్లాన్ రోడ్లను మార్పు చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. విశాఖ ఎమ్మెల్యేలు, అధికారులతో మున్సిపల్ మంత్రి పి.నారాయణ శుక్రవారం జరిపిన సమీక్ష లో జూమ్ ద్వారా పాల్గొన్న ఆయన వివిధ అం శాలను ప్రస్తావించారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి నచ్చినట్టుగా మాస్టర్ ప్లాన్ మార్చార ని, ఇప్పుడు మళ్లీ దాన్నే ఎందుకు పరిగణనలోకి తీసుకోవాలని ప్రశ్నించారు. అవసరమైతే వైసీపీ ప్రభుత్వానికి ముందు రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను పరిశీలించాలన్నారు. విజయ సాయి రెడ్డి తదితర వైసీపీ నాయకులు కొన్న భూముల ధర పెంచుకోవడానికి ప్రధానమైన భీమిలి రోడ్డు ను వదిలి సంగివలస మీదుగా రోడ్డును మార్పు చేసుకున్నారని పేర్కొన్నారు. ఇష్టమొచ్చినట్టు మాస్టర్ ప్లాన్ మార్చి యావత్ విశాఖను గందర గోళంలోకి నెట్టేశారన్నారు. మాస్టర్ ప్లాన్ ను విజ యవంతంగా అమలు చేయడానికి సి.ఆర్.జెడ్. సడలింపులు తీసుకోవాలని తెలిపారు. బి.ఆర్. టి.ఎస్. రోడ్డులో స్థలాలు కోల్పోయిన బాధితు లకిచ్చిన టీడీఆర్ లకు తక్షణమే సేల్ యాక్సిస్ ఇవ్వాలని గంటా శ్రీనివాసరావు కోరారు. 30 గజాలు, 40 గజాలు కోల్పోయిన వాళ్లకి టీడీఆర్ లు ఇచ్చినప్పటికీ పోర్టల్ లో వాటి లావా దేవీలు జరగకుండా నిలిపివేశారని ఆయన చెప్పారు. రోడ్డు విస్తరణ పేరుతో వైసీపీ ప్రభు త్వం కట్టుబట్టలతో బాధితులను రోడ్డున పడే సిందన్నారు. 2018 లో గిఫ్ట్ డీడ్ లు ఇవ్వకపో యినా అఫిడవిట్లు తీసుకుని తెలుగుదేశం ప్రభు త్వం టీడీఆర్ లను ఇచ్చిన విషయం గుర్తు చేశారు. దీనికి స్పందించిన మంత్రి నారాయణ గిఫ్ట్ డీడ్ అవాంతరం ఉన్నప్పటికీ న్యాయమైన సమస్య కాబట్టి వచ్చే కేబినెట్ లో పెట్టి ఆమోది స్తామని ప్రకటించారు. అలాగే సంపత్ కుమార్ మున్సిపల్ కమిషనర్ గా ఉన్నప్పుడు రేవళ్ల పాలెం టీడీఆర్ లను నెల రోజుల్లో ఇస్తామని జనవరిలో ప్రకటించారని సమావేశంలో గంటా గుర్తు చేశారు. వాటిని సాధ్యమైనంత త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ చెప్పారు.విశాఖ అభి వృద్ధిని వారానికి ఒకసారి సీఎం సమీక్షించాలి

భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పో ర్టు పూర్తయ్యే నాటికి ఎలివేటెడ్ బీచ్ కారిడార్, ఫ్లయ్ ఓవర్లు, కనెక్టింగ్ రోడ్లు అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. వారానికి మూడు సార్లు సి.ఆర్.డి.ఎ.పనులు సమీక్షిస్తున్న మాదిరిగా వారానికి ఒకసారి విశాఖ అభివృద్ధిపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేస్తే ప నులు శరవేగంగా పూర్తవుతాయని చెప్పారు. విశాఖలో పెరుగుతున్న ట్రాఫిక్ ను దృష్టిలో ఉం చుకుని యుద్ధ ప్రాతిపదికన మెట్రో నిర్మాణం మొదలు పెట్టాలన్నారు.వైసీపీ ప్రభుత్వంలో తమ భూములను మోసపోయిన బాధితులకు అండగా నిలబడాలని చెప్పారు.

# ప్రకృతి వ్యవసాయం పద్దతిలో విత్తనా బంతులు తయారీ.






**గుమ్మలక్ష్మీపురం 21,మర్చి పెన్ పవర్.** ఎల్విన్ పేట పంచాయితీలో గల రేగులపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ యూనిట్ ఇంచార్జ్, కమిడి భూషణ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో విత్తనాల బంతులు తయారీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా యూనిట్ ఇంచార్జ్ మాట్లాడుతూ ఈ విత్తన బంతులు కి కావలసిన బీజ అమృతం, ఘనజీవామృతం, కట్టెలు కాల్చిన రొయ్య బంక మట్టి, మరియు విత్తనాలు తీసుకొని సీజన్ వారిగా ప్రస్తుతం ఏప్రిల్ మే నెలలో వేయవలసిన విత్తనాలను తీసుకొని విత్తనబంతులుగా తయారు చేసుకో వచ్చినని ఆయన అన్నారు. వీటివలన విత్తనాలకి చెద పట్టడం పక్షులు తినడము మొలకలు రాకపోవడం. తెగులు రావడం పురుగు సోకడం ఇవన్నీ జరగకుండా విత్తనాలకు జాగ్రత్తగా ఉంచుకోవడం కోసం ఈ యొక్క విత్తన బంతులని తయారు చేయడం జరుగుతుందని రైతులకు సూచించారు.

అంతేకాకుండా వర్షం లేకపోయినా వీటిలో తేమ శాతం ఉంటుంది కాబట్టి మొలకలు ఎక్కువ శాతం రావడానికి పుష్కలంగా మనకి ఎత్తడానికి ఉపయోగపడుతుంది అన్నారు. అదేవిధంగా వర్షాకాలం భూములు కాబట్టి వర్షము లేట్ అయిన మొలక శాతం అనేది పెరగడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అంతేకాకుండా అందరి నిమిత్తమే ఈ ఎత్తున బంతులు తయారు చేసుకోవాలని అన్నారు. ఇదే పద్ధతిలో మండలములో 7 యూనిట్లల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో ఈరోజు ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన చూచించారు. అదే విదంగా విత్తనం పాడవకుండా ఉండడం ఎక్కువ శాతం మొలకలు రావడం,తేమ శాతం 10 ఉండడం వలన విత్తనంలో ఉండే తెగులు భూములు ఉండే తెగులు నివారించడం ముందుగా విత్తనాలను బీజముతో విత్తన శుద్ధి చేసే మొదటి పొరలు బంక మట్టి పౌడర్ చేసి వేసి రెండో పొరలు ఘనజీవముతో వేయాలి మూడోపరులు కట్టెలు కాల్చిన బుగ్గి వేసి విత్తనాలని విరుదశలో కలపాలి గోనెసంచితో దీనివలన వచ్చిన బంతులు తయారవుతాయి నీడలో ఆరబెట్టి ఉంచుకోవాలని వివరించారు..ఏప్రిల్ మే నెలలో చల్లుకొని విత్తనాలను కాపాడు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎల్విన్పేట ఆర్ బి కే :-దివ్య, మార్కెట్ ఎం.టి నిర్మల దేవి, ఐ.సి.ఆర్.పి. దీప, వి.వో.ఏ. రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్, యువహెూ వాలీబాల్ టోర్నమెంట్



- వాలీబాల్ టోర్నమెంట్ కు అధిక సంఖ్యలో పాల్గొన్న టీంలు
- వైద్య శిబిరానికి విశేష స్పందన
- ముఖ్య అతిథులుగా అడిషనల్ ఎస్పీ ధీరజ్, ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో పెద్ద అగ్రహారం గ్రామంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ మరియు యువహెూ వాలీబాల్ టోర్నమెంట్ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ ఎస్పీ కె.ధీరజ్, ఎ.ఎస్.పి నవ జ్యోతి మిశ్రా పాల్గొని కార్యక్రమాలను ప్రారంభించారు. మెడికల్ క్యాంపుకు, వాలీబాల్ టోర్నమెంట్కు సుమారు 20 గ్రామాల నుంచి 800 వరకు ప్రజలు హాజరయ్యారు.అలాగే మెగా వాలీబాల్ టోర్నమెంట్కు అధిక సంఖ్యలో జట్లు పాల్గొన్నాయి.వాలీబాల్ టోర్నమెంట్ ఎంతో ఆసక్తికరంగా ఉత్సాహవంతంగా జరిగాయని, యువత క్రీడల పట్ల ఎంతో ఆసక్తిని కనబరిచారని సీఐ వి. వరప్రసాద్ తెలిపారు. మెడికల్ క్యాంపుకు, వాలీబాల్ టోర్నమెంటుకు వచ్చినవారికి, మరియు క్రీడలను తిలకించటానికి వచ్చిన అభిమానులకు, అక్కడకు వచ్చిన ప్రజలందరికీ పోలీస్ శాఖ మంచి భోజన సదుపాయాన్ని కల్పించింది. వైద్య శిబిరానికి సుమారు 250 మంది వినియోగించుకున్నారు. యువహెూ వాలీబాల్ టోర్నమెంట్ కు సుమారు 30 టీములు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమాలకు వచ్చిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వారి యొక్క సమస్యలను పోలీస్ అధికారులకు వివరించారు. తమ గ్రామాలకు మంచినీటి సదుపాయం, రహదారులు, పాఠశాల వసతులు కల్పించాలని అధికారులకు కోరారు. అందుకు పోలీస్ అధికారులు సానుకూలంగా స్పందించారు. వాలీబాల్ టోర్నమెంట్లో ప్రథమ బహుమతిని ఎర్రగడ్డ వాలీబాల్ టీం సాధించింది. వారికి పదివేల రూపాయలతో పాటు, మెమొంటోను అందించారు. ద్వితీయ బహుమతి 5000 రూపాయలను మరియు మెమొంటోను పాములాయి గ్రామం గెలుచుకుంది. మూడవ బహుమతి తీములబంధ గ్రామం 3000 రూపాయలు మెమొంటో గెలుస్తుంది. విజేతలకు అడిషనల్ ఎస్పీ ధీరజ్, ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా, సీఐ వరప్రసాద్, ఎస్సై అప్పలసూరి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది, గూడెం కొత్తవీధి,ఆర్ వి నగర్ పిహెచ్సిల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# మాతోట కాఫీ గోడౌన్ నుండి కాఫీ బస్తాలు దొంగతనం

**కోటి యాభై లక్షల రూపాయలు విలువ**






**చింతపల్లి పెన్ పవర్, మార్చి 21 :** చింతపల్లి మండలం పెంటపాడు గ్రామంలో మాతోట కాఫీ గోడౌన్ నుండి కోట్ల విలువైన కాఫీ గింజలు మాయమైన సంఘటన వెలుగులోకి వచ్చింది . ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు మా తోట సంస్థకు ఒక ప్రైవేటు కంపెనీ పెట్టు బడి కోసం నిధులను విడుదల చేసింది. ఆ నిధులతో మా తోట సంస్థ రైతుల నుండి కాఫీ కొనుగోలు చేసింది. కొనుగోలు చేసిన కాఫీని మంచి ధర వచ్చినప్పుడు అమ్ముదామనే ఉద్దేశంతో పెంటపాడు సమీపంలో ఉన్న గోడౌన్ లో బద్రపరిచింది. భద్రపరచిన కాఫీలో కోట్ల విలువ చేసే కాఫీని సంస్థలో పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తులు దొంగతనంగా ప్రైవేటు వ్యక్తులకు అమ్మేశారు. విషయం తెలుసుకున్న సిబ్బంది నిఘా వేసి ఒక రోజు రెడ్ హాండ్ గా పట్టుకుని పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. ఈ విషయమై మా తోట సిఈఓచిన్నారావును వివరణ కోరగా మాతోట కాఫీ గోడౌన్ నుండి 6500 కేజీల గుల్ల (సుమారు 110 బస్తాలు), 2700 కేజీల పార్చ్ మెంట్ కాఫీ మాయమైనట్లుగా గుర్తించామని, బహిరంగ మార్కెట్లో వాటి విలువ కోటి యాభై లక్షల వరకు ఉండవచ్చని అన్నారు. కాగా రైతులకు ఇంకా డబ్బై లక్షల వరకు బకాయి ఉన్నామని అన్నారు. పోలిస్ కేసు ఇంకా నమోదు చేయించలేదని, కాల్ డేటా ఆధారంగా మా సిబ్బంది నుండి కాఫీ కొనుగోలు చేసిన వ్యాపారస్తులను గుర్తించామని వారి వద్ద నుండి ఆ మొత్తాన్ని రికవరీ చేసేందుకు యోచిస్తున్నమని తెలిపారు. కాగా కోట్ల విలువైన కాఫీ మాయమైనప్పటికి పోలిస్ కేసు నమోదు చేయించక పోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు" ను వ్యతిరేకిస్తూ

- విశాఖలో ముస్లింలు "శాంతియుత నిరసన"
- వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు"ను రద్దు చేయాల్సిందే
- కేంద్రానికి పలు రాజకీయ ప్రజా సంఘాల డిమాండ్




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 21 :**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన"వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు" ను వ్యతిరేకిస్తూ విశాఖలో ముస్లింలు "శాంతియుత నిరసన" చేపట్టారు. యూనిటెడ్ ముస్లిం ఫ్రంట్ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించిన ముస్లింలకు పలు రాజకీయ, పార్టీలు,హిందు, క్రిస్టియన్, సిక్కు, ఆవాజ్,పలు ప్రజా సంఘాలతో పాటు మైనారిటీ మతాల సంఘాలు మద్ధతు తెలి పాయి మహాత్మా గాంధీ విగ్రహం నకు పూలమాలలు వేసిన పలువురు నేతలు కేంద్ర ప్రభుత్వనికి వ్యతి రేకంగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ గంగారావు మాట్లాడుతూ కేంద్రం లోని మోడీ ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా పార్ల మెంట్లో ఒక్కో బిల్లును ప్రవేశ పెడుతున్నారని విమర్శించారు దేశవ్యాప్తంగా లక్షల ఎకరాల్లో గల ముస్లింల వక్ఫ్ బోర్డు భూముల ను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి వక్ఫ్ బోర్డు బిల్లుకు సవరణలు చేపట్టిందని దుయ్యబట్టారు తక్షణం బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు భూములు పూర్తిగా ముస్లింలకు చెందిన ప్రైవేట్ భూములని అన్నారు వందల ఏళ్ళుగా ముస్లిం ల ఆధీనంలో ఉన్న వక్ఫ్ బోర్డు భూములకు రికార్డులు లేవంటూ వాటిని ప్రభుత్వ భూములుగా పేర్కొని వక్ఫ్ బోర్డు భూములకు స్వాధీనం చేసుకోవడానికి వక్ఫ్ బోర్డు బిల్లులో సవరణలను చేపట్టిందని విమర్శించారు ఏ మతస్తులకు చెందిన ఆధ్యాత్మిక వ్యవహారాలలో ఆమతస్తులే ఉండాలంటున్నా మోడీ ప్రభుత్వం ఒక వక్ఫ్ బోర్డు బిల్లులో మాత్రం హిందువులకు స్థానం కల్పిస్తున్న దని మండిపడ్డారు సిక్కు సంఘము నేత సచ్చేంద్ర సింగ్ మాట్లాడుతూ తక్షణం బిల్లును ఉపసంహరించుకోకపోతే దేశంలో లౌకికవాదం పూర్తిగా దెబ్బ తింటుందని ఆవేదన వ్యక్తం చేశారు ముస్లిం నేత అబ్దుల్ మునీర్ మాట్లాడుతూ దేశంలో ఎస్సీ,ఎస్టీల కంటే ముస్లిముల పరిస్థితి కడు దీనంగా ఉన్నదని ప్రభుత్వ నివేదికలే స్పష్టం చేస్తున్నాయని తెలిపారు కేవలం ముస్లింలపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిస్తున్నదని విమర్శించారు వక్ఫ్ బోర్డు బిల్లుకు సవరణలు చేసి ముస్లింలకు ఉన్నటు వంటి యావత్ భూములను ఆస్తులను స్వా ధీనం చేసుకోవడానికి కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చిందని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు తక్షణం వక్ఫ్ బోర్డు బిల్లును ఉప సంహరించుకో వాలని డిమాండ్ చేశారు ధర్నాలో యునైటెడ్ ముస్లిం ఫ్రంట్ ప్రెసిడెంట్ అబ్దుల్ మున్నన్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ఇలియాస్,ఉపా ధ్యక్షుడు అబ్దుల్ ఆహాద్,స్టేట్ మైనారిటీ యూత్ లీడర్ మహమ్మద్ ఇమ్రాన్,మాజీ కార్పొ రేటర్ గొల్లపల్లి ఆనంద్ తది తరులు పాల్గొన్నారు.

## చింతపల్లి అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం

ఐసిడిఎస్ పిఓ జీవి రమణి





**చింతపల్లి పెన్ పవర్ మార్చి 21:-** చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు, పరిధిలోని 254 అంగన్వాడి కేంద్రములకు పోషన్ బి పడాబి శిక్షణా కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్, చింతపల్లి నందు 20తేదీనుండి 22 తేదీ వరకు అనగా మూడు రోజులు శిక్షణలో భాగంగా శుక్రవారం రెండవ రోజు శిక్షణ ఇచ్చామని. ఈ శిక్షణ కార్యక్రమంలో పోషణ కార్యక్రమము,ఎదుగుదల, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలను ఇచ్చే ఆహార పదార్థాలు ఎలా తీసుకోవాలో, తల్లి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో పిల్లలు పట్ల ఇంకా అనేక విషయాలు ప్రొజెక్టర్ వీడియోల ద్వారా ఈ శిక్షణ కార్యక్రమానికి విచ్చేసిన అంగన్వాడి కార్యకర్తలు అందరికి భోజన సదుపాయం జరిగింది ఈ కార్యక్రమాన్ని సూపర్వైజర్లు సిబ్బంది స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు .

## అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 21 :**జీ.వీ.ఎం.సీ పరిధి దక్షిణ నియోజకవర్గ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి లో ఒక షాప్ లో అనుమతి లేకుండా మద్యం అమ్ముతున్నారని వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు రైడ్ నిర్వహించగా, మద్యం అమ్ముతున్న షాప్ ను గుర్తించి, ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని, 48 మద్యం సీసాలును స్వాధీనం చేసుకొవడమై నది ,డా.శంఖబ్రత బాగ్చి, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఒకటవ పట్టణ పోలీసు సిబ్బందిని అభినందించారు.

# గిరిజన మత్స్యకార్మికుల్ని గుర్తించడంలో ప్రభుత్వం విఫలం





- తక్షణమే గుర్తింపు కార్డులు మంజూరు చెయ్యాలి.
- ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగంంజనేయులు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 21.**ఆదివాసీ గిరిజన మత్స్య కార్మికుల్ని గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, తక్షణమే వారిని గుర్తించి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగాంజనేయులు డిమాండ్ చేశారు. మండలంలో గల సుజనకోట పంచాయితీ, కొత్త సుజనకోట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మత్స్య కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఐటియుసి జిల్లా కో- కన్వీనర్ వి.అమర్ అధ్యక్షతన శుక్రవారం గిరిజన మత్స్యకారులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో వేలాది మంది మత్స్య కార్మికులు ఉన్నప్పటికీ వారిని గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం, జిల్లాస్థాయి ఉన్నత అధికారులు విఫలం చెందారన్నారు. అలాగే మండలంలో వివిధ గ్రామాల్లో చేపల వేటే వృత్తిగా జీవనోపాధి పొందుతున్న అనేక కుటుంబాల్ని గుర్తించకుండా వారికి ఎటువంటి గుర్తింపు కార్డులు ఇవ్వకుండా స్థానిక అధికారులు నిర్లక్ష్య వైఖరి కనబరిచారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మత్స్యకారుల్ని గుర్తించి వెంటనే వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని అన్నారు. అలానే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి అందుతున్న పథకాలు గిరిజన ప్రాంతంలో ఉన్న మత్స్య కార్మికులకు అందేలా చూడాలని అధికారులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఐటియుసి జిల్లా కో- కన్వీనర్ వి.అమర్ మాట్లాడుతూ సుజనకోట పంచాయతీ కేంద్రంలో మత్స్యగెడ్డలో ఏర్పాటు చేసిన కేజీ కల్చర్ గత తొమ్మిదేళ్ల కిందట ప్రారంభించినప్పటికీ నేటి వరకు దానిని వినియోగంలో తీసుకోకుండా ఆదివాసి గిరిజన మత్స్యకారులకు ఎటువంటి ఉపయోగకరం లేకుండా నిరుపయోగం చేశారని విమర్శించారు. దానిని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు పైబడి ఉన్న మత్స్య కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలని, మత్స్య కార్మికుల పిల్లలకు చదువులో ప్రోత్సహించాలని, మత్స్య కార్మికులకు బోట్లు, వలలు మరియు ఇతర సామాగ్రి అందజేయాలని అన్నారు. అలాగే ప్రోత్సాహకాల సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని,జోలాపుట్టు డ్యాం పరిధిలో మత్స్య కార్మికులు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో ప్రభుత్వమే బాధ్యత తీసుకొని చేప పిల్లలని (సీడ్స్) వేయాలని, చేపలు పెరిగేందుకు ఫీడింగ్ అందజేయాలని డిమాండ్ చేశారు. అలానే అర్హులైన మత్స్య కార్మికులకు పక్కా గృహ నిర్మాణాలు ఏర్పాటు చేయాలని, ఇల్లు స్థలాలు లేని వారికి మూడు సెంట్లు కేటాయించి ఇల్లు కట్టేందుకు 5 లక్షలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు చనిపోయినటువంటి వారికి 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియషియా ప్రకటించాలని అన్నారు. దేశవ్యాప్తంగా మత్స్య కార్మికులకు అందుతున్న పథకాలను గిరిజన ప్రాంతంలో కూడా అమలు చేయాలని అన్నారు. అలానే రెండు నెలల క్రితం గొడుగులుపుట్టు గ్రామానికి చెందిన పనస గుడియా సొమ్రాన్న చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు బోటు తిరగబడటం వలన వలలో చిక్కుబడి ప్రాణాలు కోల్పోయినటువంటి వ్యక్తికి తక్షణమే 20 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మత్స్యకారుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, జిల్లాస్థాయి ఉన్నత అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో జిల్లాలో ఉన్న మత్స్య కార్మికులకు ఐక్యం చేసుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు రూపకల్పన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లా మత్స్య కార్మిక సంఘం నాయకులు లక్ష్మణ్, స్థానిక గిరిజన మత్స్యకార్మికులు నరేష్, లక్ష్మణరావు, భాస్కర్, సోమ్రాన్న, గణపతి, దస్సో, ధనార్జన తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలి






**ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి డిమాండ్**

**తాడేపల్లిగూడెం , పెన్ పవర్, మార్చ్ 21 :**ఆరేళ్లుగా పెండింగులో ఉన్న ఆర్టీసి ఉద్యోగుల పదోన్నతులకు మార్చి నెలాఖరులోగా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని , లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని ఎపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు , అమరావతి జేఏసీ సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు హెచ్చరించారు.

యూనియన్ పశ్చిమగోదావరి జిల్లా రీజనల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం స్థానిక సూర్యవంశీ ఎంక్లేవ్ లో రీజినల్ అధ్యక్షుడు ఎన్.వి.ప్రసాద్ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసి ఆరేళ్లు గడిచినా ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ సిబ్బందికి ప్రమోషన్లు ఇవ్వలేదని , దాదాపు మూడు వేలమంది సిబ్బంది ప్రమోషన్ల కోసం ఎదురు చూస్తున్నారని వివరించారు.

ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు చొరవ తీసుకొని పదోన్నతులకు వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 11 వ పిఆర్సీకి సంబంధించిన 24 నెలల బకాయిలు, డిఏ బకాయిలు, సరండర్ లీవ్ డబ్బులు దశలవారీగా చెల్లించాలని ఆయన కోరారు. ఇ.యు రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి యం.డి. ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ఉద్యోగులకు ఉపయోగకరంగా లైదనీ , దానిలో నగదు రహిత సేవలు జరిగేలా చూడాలని కోరారు. ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమసుందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20 వ తేదీన తలపెట్టిన జాతీయస్థాయి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలని కోరుతూ భవననిర్మాణ కార్మికులు ఈనెల 28 న పార్లమెంటు ఎదుట ధర్నా నిర్వహిస్తున్నారని, వేర్వేరు సమస్యలపై పోరాడుతున్న కార్మిక , ఉద్యోగ వర్గాలు ప్రభుత్వంపై విస్తృత ఐక్యతతో పోరాటాల్లో కలిసి పాల్గొనాలని సోమసుందర్ కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల బీమారావు, ఇ.యు రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు యస్.వి.రావు , ఇ.యు. స్టేట్ ఆర్గనైజింగు సెక్రటరీ యం.డి.ఏ. ఆలీ, విజయవాడ జోన్ జోనల్ కార్యదర్శి వై.శ్రీనివాసరావు మాట్లాడారు. సమావేశంలో ఏఐటీయూసీ ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓ.వి. రాజు, కార్యదర్శి మందలపర్తి హరీష్ , ఇ.యు జిల్లా కార్యదర్శి అల్లం నారాయణ, జోనల్ మెంబర్లు అరుణ , ఎం.ఆర్.పి.రాజు, జిల్లాలోని నాలుగు డిపోల అధ్యక్ష, కార్యదర్శులు, గ్యారేజ్ నాయకులు, జిల్లా నాయకులు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

**ఇయు కార్యాలయానికి శంకుస్థాపన**

తాడేపల్లిగూడెంలో ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యాలయ నిర్మాణం కోసం రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు శంకుస్థాపన చేసారు. యాభై ఏళ్ల క్రితం యూనియన్ నిర్మించిన భవనం శిథిలం కావడంతో దాని స్థానంలో అదే స్థలంలో నూతన భవనాన్ని నిర్మించాలని యూనియన్ తలపెట్టింది. నాలుగు డిపోలకు చెందిన. యన్.యం.యు కార్యకర్తలు 24 మంది రాష్ట్ర నాయకుల సమక్షంలో ఎంప్లాయిస్ యూనియన్ లో చేరారు.

# పాము కాటుతో ఒక వ్యక్తి మృతి...



**- ఉపాధి హామీ పని చేస్తుండగా ఘటన**

**కిర్లంపూడి, పెన్ పవర్,మార్చి 21:** ఉపాధి హామీ పని చేస్తుండగా పాము కాటు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో జరిగింది. దీనికి సంబంధించి ఉపాధి హామీ, ఏపీఓ నాయుడు, కిర్లంపూడి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం

కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామపంచాయతీ పరిధిలో పూస నారాయణమూర్తి పొలం నుండి, వెంకట ప్రగడ నారాయణమూర్తి పొలం వరకు పంట కాలువలో శుక్రవారం ఉపాధి హామీ పనిలో భాగంగా పూడిక తీత పని చేస్తుండగా అదే గ్రామానికి చెందిన వేతనదారుడు నీలాద్రి అప్పారావు(53)పాము కాటుకు గురయ్యారు. దీంతో వారిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు ఏపీఓ నాయుడు తెలిపారు. మృతుడి కుమారుడు రాజేష్ ఇచ్చిన ఇచ్చిన పిర్యాదు మేరకు కిర్లంపూడి పోలీస్ స్టేషన్ హెచ్ సి,ఎ.వి. సత్యన్నారాయణ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# వెదురుపల్లి గ్రామంలో రీ సర్వే అవగాహన ర్యాలీ.....




**నాతవరం పెన్ పవర్ ( మార్చి 21):** మండలంలో గల వెదురుపల్లి గ్రామంలో రీ సర్వే అవగాహన ర్యాలీని శుక్రవారం ప్రారంభించారు.త్వరలో వెదురుపల్లిలో రి సర్వే జరుగుతుందని అందరూ రైతులు సహకరించాలని, వెయ్యి ఎకరాల భూమి కలదని,నాలుగు బృందాలుగా విడదీసి సర్వే చేస్తారని తహసిల్దార్ వేణుగోపాల్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిటి శివ, సర్వేరు ప్రసాద్ ,పారుపల్లి చిన్నబాబు, వీఆర్వో ,పంచాయతీ సెక్రెటరీ ,వీఆర్ఏ,లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోకనాడ క్లబ్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు సన్మానం

**కాజులూరు,పెన్‌పవర్,మార్చి21:**మండల పరిధిలోని ఆర్యవటం గ్రామంలో మోటివేషన్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు పుట్టిన రోజును పురస్కరించుకుని శుక్రవారం అంగన్వాడీ టీచర్లు,ఆయాలను ఐసీఐ కోకనాడ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అలాగే అంగన్వాడీ సెంటర్ పిల్లలకు పలకలు, పెన్నులు, పుస్తకాలు,స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా క్లబ్ అధ్యక్షులు సీహెచ్ వివి సత్యనారాయణ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో యువతకు మోటివేషన్ క్లాసెస్ నిర్వహిస్తూ పలు నైపుణ్యాలపై అవగాహన కల్పించడంలో ఇంపేక్ట్ గంపా నాగేశ్వరరావు ఎంతోమందికి దోహదపడ్డారన్నారు. పర్సనాల్టీ డెవలప్‌మెంట్ క్లాసెస్‌పై ఎన్నో వేలమందికి ధైర్యం నింపారని గుర్తుచేశారు. ఆయన పుట్టిన రోజు వేడుకలను ఆర్యవటం గ్రామంలో జరుపుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్,ఆయాలతోపాటు క్లబ్ అధ్యక్షులు సీహెచ్ సత్యనారాయణ,కార్యదర్శి గుబ్బల నాగేంద్ర కుమార్, కోశాధికారి డి.రమేష్, చెల్లుబోయిన రాంబాబు, బి.రాజు, ఎరకం నాగేశ్వరరావు అంగన్వాడీ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆంజనేయ స్వామి వారి 4వ వార్షికోత్సవం.

**కె గంగవరం పెన్ పవర్ మార్చి 22:** కే గంగవరం మండలం కోటిపల్లి నుండి దాక్షారామ వెళ్ళే మెయిన్ రోడ్లు కొత్తకోట వద్ద కొత్తకోట గ్రామాన్ని చెందిన దొమ్మేటి లోవబాబు,దొమ్మేటి శ్రీనుబాబు అన్నదమ్ములు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయ నిర్మించారు. ఆంజనేయ స్వామి వారి 4వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు భక్తుల సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మార్చి 21:**స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. లోతట్టుగా ఉన్న ప్రాంగణాన్ని వాకింగ్ ట్రాక్ కి క్రీడలకు ఉపయోగపడే విధంగా తయారు చేయడంపై నిర్వహణ బాధ్యతలు తీసుకున్న ఎన్ వి సత్యనారాయణ మిత్ర బృందాన్ని ఎమ్మెల్యే అభినందించారు. పాఠశాల అభివృద్ధి కోసం సహకరించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు, తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన ప్రముఖులను ఆయన అభినందించారు.

## శ్రీనివాస స్మార్ట్ హాస్పిటల్ మొదటి వార్షికోత్సవం




**తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 21:**గత ఏడాది ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా, వైద్యం కోసం ఎక్కువ దూరం ప్రయాణించే అవసరం లేకుండా గ్రామీణ ప్రాంతాలకు వైద్యం అందుబాటులో ఉండాలనే సదుద్దేశంతో మండలంలోని ప్రక్కిలంక టీ జంక్షన్ వద్ద శ్రీనివాస స్మార్ట్ హాస్పటల్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు ప్రతి బుధవారం ఉచిత ఓపి అందుబాటులో ఉంది. ఎమర్జెన్సీ మెడిసిన్, గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, డాక్టర్లు 24 గంటలు సదుపాయ సేవలు అందిస్తున్నారు. పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో 50 రకాల రక్తపరీక్షలు కేవలం 1500 రూపాయలు, ఈసీజీ, ఎక్సరే, 2డి ఎకో సదుపాయం ఈ హాస్పిటల్లో కలదు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో శ్రీనివాస స్మార్ట్ హాస్పిటల్ పెట్టడం జరిగిందని హాస్పిటల్ యాజమాన్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.చరణ్(ఎమర్జెన్సీ మెడిసిన్), డా.భవ్య(గైనకాలజీ), డా.రామ్ కుమార్(డెర్మటాలజీ), డా.ఎస్.కె.రఘుకుమార్ (ఆర్థోపెడిక్), డా.ఉండవల్లి సత్తిబాబు(లంప్రోస్కోపిక్), తాళ్లపూడి, గోపాలపురం, పోలవరం మండలాల ఆర్ఎంపీ డాక్టర్లు, స్మార్ట్ హాస్పిటల్ సిబ్బంది, మేనేజ్మెంట్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్





● **విజేతలకు ప్రైజ్ మనీ, వాలీబాల్ కిట్లు పంపిణీ**

**వై రామవరం, పెన్ పవర్, మార్చి 21 :** వై. రామవరం,మంప పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న యువతకు శుక్రవారం పలక జీడి గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని వై రామవరం ఎస్సై బి రామకృష్ణ తెలిపారు.

ఈ టోర్నమెంట్లో 30 జట్లు పాల్గొన్నాయి అని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్ మాట్లాడుతూ గిరిజన ప్రాంత యువకులు క్రీడలలో రాణించడం కోసం పోలీస్ శాఖ తరపున తగిన సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ప్రధమ విజేతగా టి. ఎర్రగొండ టీం నిలిచిందని, ఎనిమిది వేల రూపాయలు నగదును డిఎస్పి అందజేశారని తెలిపారు. సెకండ్ ప్రైజ్ మనీ 5000 రూపాయలు కోట టీం గెలుసుకుందని అన్నారు. మూడో ప్రైజ్ గా 3000 రూపాయలు ములసలపాలెం టీం గెలుచుకుందని తెలిపారు. టోర్నమెంట్లో పాల్గొన్న అన్ని జట్లకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. టోర్నమెంట్ జరిగే పలకజీడి గ్రామంలో సుమారు 300 మందికి భోజన సదుపాయం కల్పించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. మెడికల్ క్యాంపు కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాధా, కొయ్యూరు సీఐ వెంకటరమణ, అడ్డతీగల సీఐ నరసింహమూర్తి, మంప ఎస్ఐ శంకర్, పి ఎస్ ఐ లు చక్రధర్,సత్యం, సురేష్,మహంతి, గౌరీశ్వరి, చందన, లోకేశ్వరి, డాక్టర్లు హేమంత్ చౌదరి రేణుక యూత్ పాలెం సర్పంచ్ బి రమేష్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.





# నేరస్తులపై బైండోవర్ నమోదు





**సారా రహిత గ్రామాలుగా తీర్చటమే లక్ష్యం –సిఐ శ్రీనుబాబు**

**కుక్కునూరు/వెలేరుపాడు,పెన్ పవర్,మార్చి 21 :** జంగారెడ్డిగూడెం ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ కె శ్రీను బాబు ఆధ్వర్యంలో కుక్కునూరు,వెలేరుపాడు మండలాలలో నాటు సారా అమ్మకాలు జరిపే వ్యక్తుపై,అక్రమ మద్యం అమ్మకాలు కేసులలో పట్టుబడిన 12 మంది నేరస్తులను కుక్కునూరు ఫస్టు క్లాస్ మేజిస్ట్రేట్ వారి ఎదుట హాజరుపరచగా వీరిపై లక్ష రూపాయల బైండోవర్ చేసినట్లు సిఐ శ్రీను బాబు తెలిపారు.అలాగే వేలేరుపాడు మండలంలోని నాటు సారా తయారీ అమ్మకాలు,అక్రమ మద్యం అమ్మకాల కేసులలో పట్టుబడిన 7 మంది నేరస్తులను వెలేరుపాడు ఫస్టు క్లాస్ మేజిస్ట్రేట్ వారి ఎదుట హాజరు పరిచారు.వెలేరుపాడు,నేరస్తులకు లక్ష రూపాయలు బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ శ్రీను బాబు తెలిపారు. తదుపరి నవోదయం 2.%ా% లో భాగంగా కుక్కునూరు,వేలేరుపాడు మండలాల్లో ఉన్న గ్రామాలు అయిన చీరవల్లి,కొండపల్లి,మారేడుబాక, వేలేరుపాడు,వసంతవాడ,దాచారం,ఎర్రబోరు,బండ్లబోరు,కన్నాయి గుట్టు,రుద్రమకోట

గ్రామాలలో వారి యొక్క గ్రామ సర్పంచ్ లు,విఆర్ఓ లు,మహిళా పోలీసులు అలాగే అంగన్వాడీ టీచర్లు తో కలిపి గ్రామ సభలు నిర్వహించి ఆయా గ్రామాలను నాటు సారా రహిత గ్రామాలు గా తీర్చిదిద్దటమే లక్ష్యమని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కే శీను బాబు తెలిపారు.ఈ దాడులలో ఎస్ఐ లు జి వెంకటలక్ష్మి ,ఎస్. ఎన్.ఎస్. సుబ్రహ్మణ్యం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# యువనేత జాస్తి వసంత్ పాదయాత్రకు ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి నేతలు సంఘీభావం





**ప్రత్తిపాడు, పెన్ పవర్ మార్చి 21 :** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మురారి గ్రామ ఉప సర్పంచ్, టిడిపి యువ నాయకుడు జాస్తి వసంత్ మురారి గ్రామం నుండి అన్నవరం శ్రీ సత్యదేవుని సన్నిధికి పాదయాత్ర చేపట్టారు. ఎమ్మెల్యేగా జ్యోతుల నెహ్రూ విజయం సాధిస్తే కొండకు వస్తానని మొక్కుకున్నామని, అలాగే మురారి గ్రామాభివృద్ధిని కాంక్షిస్తూ మొక్కులు చెల్లించడానికై ఆయన పాదయాత్ర చేపట్టారని ఆయన అనుచరులు తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గం నుండి ప్రత్తిపాడు నియోజకవర్గంలోకి పాదయాత్ర చేరుకోగానే ప్రత్తిపాడు మండలం ధర్మవరం వద్ద టిడిపి నాయకులు బస్వా వీరబాబు, వెన్నా శివ, భూపాలపట్నం ప్రసాద్, యాళ్ల జగదీశ్, యర్రాబత్తుల గోవింద్ నాయుడు, బొదిరెడ్ల సుబ్బారావు, అంబటి బుజ్జి, పంచాది వీరబాబు, బొల్లు మనోజ్ తదితరులు ఘన స్వాగతం పలికి పాదయాత్ర విజయవంతం అవ్వాలని ఆకాంక్షిస్తూ సంఘీభావం తెలిపారు. వన్నెపూడి జంక్షన్ వద్ద జనసేన నాయకుడు మొయిళ్ల నాగబాబు గెస్ట్ హౌస్ లో ప్రత్తిపాడు మండల టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన అల్పాహార విందు స్వీకరించారు. అనంతరం పాదయాత్ర పునః ప్రారంభించి సాయంత్రం అన్నవరం శ్రీ సత్యదేవుని దర్శించికొని మొక్కులు చెల్లించుకుంటామన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనకు నడుం బిగించాలి

**పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు రూపశంకర్**




**తాడేపల్లిగూడెం , పెన్ పవర్, మార్చి 21:**భగత్ సింగ్ ,రాజ్ గురు, సుకుదేవ్ 94వ వర్ధంతి ఈనెల 23న యువత ఘనంగా నివాళి నివాళులర్పించాలని కోరుతూ శుక్రవారం జూనియర్ కళాశాలలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు రూప శంకర్ మాట్లాడుతూ,మ నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా రంగాన్ని, కాషాయీకరణ, కార్పొరేటీకరణ ,కేంద్రీ కరణ చేస్తున్నారని తెలిపారు. విశ్వవిద్యాయాలు నిధుల 1, 113 యూనివర్సిటీలు 46వేల 796 కళాశాలలు ,దేశంలో ఉండగా వాటిలో యూనివర్సిటీలకు 34 వేల పైగా కళాశాలలకు నాక్ గుర్తింపు లేదన్నారు. విద్యా రంగంలో కూడా ప్రభుత్వ రంగాన్ని నీరుగార్చి పేదలకు విద్యను మరింత దూరం చేసే విధంగా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయ కరణ గావిస్తున్నారని చెప్పారు. విదేశీ విశ్వవిద్యా లయాలకు గేట్లు బార్లా తెలుస్తున్నారన్నారు, కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం 11 సంవత్సరాలుగా మూడో దఫా అధికారం నిర్వహిస్తున్నప్పటికీ సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని లక్ష్యం సాధనకు కృషి లేదనారు.విద్యారంగాన్ని సంక్షంబ లోకి నెట్టింది అన్నారు. దీన్ని తీవ్రంగా ప్రతికటించి ప్రభుత్వ విద్యాసంస్థలను ,దేశీయ విశ్వవిద్యాలయాలను కాపాడుకోవడానికి. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి ఎం. శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా వనదుర్గమ్మ అమ్మవారి 8వ వార్షికోత్సవం.

-ఆలయం వద్ద భారీ అన్నసమారాధన





**కిర్లంపూడిపెన్ పవర్, మార్చి 21:**కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో వేంచేసియున్న వనదుర్గమ్మ అమ్మవారి 8వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించార. ఈ సందర్భంగా ఆలయం వద్ద భారీ అన్న సమరాధన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. జేజే లు గురువు పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు సూర్యదత్త మోహన్ దత్త వారు ఆధ్వర్యంలో అమ్మ వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జేజేలు గురువు మాట్లాడుతూ వనదుర్గమ్మ అమ్మవారు కోర్కెలు తీర్చే కల్పవల్లి,అని భక్తులు కోర్కెలు నెరవేరడంతో భారీ సంఖ్యలో తరలి వచ్చి అమ్మ వారిని దర్శనం చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి జగంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అమ్మ వారిని దర్శించు కొన్ని ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్రి శ్రీను,వెలుగుల సూరిబాబు, చింతల సత్యానందరావు, చింతల విజయ్ కుమార్, దంటా సుబ్బారావు,అమ్మసాల యువరాజు, కర్రి సాయి,మర్ర సుబ్బారావు,మరోతి గోవిందు దంతా సరేష్ జనపరెడ్డి శివ పుర్రి రాంపండు పలువురు ఉన్నారు .

# కల్తీ ఆహారంపై చర్యలెక్కడ..?

**కానరాని ఫుడ్ సేఫ్టీ అధికారులు**

**సీతానగరం, పెన్ పవర్, మార్చి 21:**సీతానగరం మండలంలోని సెంటర్లో అనుకుని ఉన్న తోపుడు బండి మీద మధ్యాహ్నం సమయంలో హోటల్లలో అమ్ముతున్న ఆహార పదార్థాల వల్ల ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు, ఇటువంటి ప్రమాణాలు లేకుండా కలుషిత నీరుతో ఎక్కువ రోజులు నిల్వ ఉండే మాంసం చేపలు వివిధ రసాయనాలతో తయారు చేస్తున్న ఆహార పదార్థాలు తక్కువ ధరకే అందుతున్నందున కూలి పని చేసుకునే వాళ్ళు ఆటోడ్రైవర్లు ఆహారాన్ని తినడం వల్ల దీర్ఘకాలం వ్యాధులకు అనారోగ్యం పాలవుతున్నారు. అంతే కాకుండా చూడడానికి తోపుడు బండి అయినా రోజుకి 400 మందికి పైగా తినడం జరుగుతుంది. దానిమీద వచ్చే ఆదాయం 20, వేలకు పైగా సంపాదిస్తూ ప్రశ్నించే వారిని ఎదురు తిరుగుతూ బలాన్ని ఉపయోగించి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు, అంతే కాకుండా ఫుట్పాత్ మీద బండి పెట్టి వ్యాపారం చేయడం వలన నడిచే పాద చారులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నారు, దీని వ్యాపారానికి కొంతమంది అధికారులు చూసి చూడనట్లు వదిలేయడం ఆశ్చర్యకరం షాపులను అద్దెకు తీసుకున్న కొంతమంది వ్యాపారస్తులు వారి వ్యాపారాలకు గండిపడుతుందని అద్దెకు కట్టు కోలేకపోతున్నామని లబోదిబో అంటున్నారు.అద్దెలు కట్టుకున్న షాపులకు ఎన్నో పరిమితులు విధిస్తూ లైసెన్స్ లేబర్ లైసెన్స్ కమర్షియల్ సిలిండర్ వాడాలని ఫుట్పాత్ మీద ఉండకూడదని ఇలా అనేక వివిధ రూల్స్ పాటించమంటారు, మరి ఎటువంటి పరిమితులు ఖర్చు లేకుండా వ్యాపారం సాగిస్తూ ఆదాయం సంపాదిస్తూ ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్న ఇటువంటి వ్యాపారస్తులకు అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో చూడాలి,

## శ్రీ వడ్డీ పొలమ్మ ఉత్సవాలకు శ్రీకారం.



**మండపేట. పెన్ పవర్.మార్చి 21:** గాంధీనగర్‌లో వేంచేసియున్న శ్రీవడ్డిపోలమ్మ కుంచాలమ్మ అమ్మవార్ల ఉత్సవాలకు రాటముహూర్తం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రెల్లీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ చోడే శ్రీకష్ణ హాజరై అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీకష్ణకు ఘనంగా స్వాగతం పలికారు. ఈనెల 29వ తేదీ నుంచి ఉత్సవాలు మొదలై తొమ్మిదిరోజుల పాటు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ పెద్దలు మీసాల శ్రీను, ముత్యాల నాగేశ్వరరావు, బంగారు రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులవృత్తి పెద్దలతో సమావేశం -ఎంపీడీవో



**కాజులూరు, పెన్ పవర్ మార్చి 21:** మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆదరణ-3 కార్యక్రమంలో భాగంగా బీసీ కులవృత్తి సంఘాల పెద్దలతో ఎంపీడీవో జె.రాంబాబు సమావేశం నిర్వహించారు.ఆయా వృత్తులకు సంబంధించి అవసరమైన పరికరాలు, పనిముట్లు పై సభ్యులు నుండి వివరాలు సేకరించారు.ఈ సమావేశానికి ఎంపీపీ మాత భారతీ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఏ పనిముట్లు అవసరమో ప్రతీ ఒక్కరూ తెలియ జేయాలని సూచించారు. కుల వృత్తి దారులకు ప్రభుత్వం జీవనోపాధి కల్పిస్తుందని వివరించారు.కులవృత్తి నాయకులక పలు అంశాలపై ఎంపీడీవో అవగాహన కల్పించారు.ఎవరికీ ఏఏ పనిముట్లు కావాలో సభ్యులను అడిగి వాటి ప్రాముఖ్యతపై ఆయన బీసీ సంఘ పెద్దలకు అవగాహన కల్పించారు. సమావేశంలో 100 మంది వృత్తి సంఘాల నాయకులు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు హాజరయ్యారు.

## చమురు సంస్థలు నిర్లక్ష్య వైఖరి పై 19వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

- దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపిన జనసేన పార్టీ నాయకులు
- ఓడలరేవు గ్రామాన్ని దత్తత తీసుకోవాలి,స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి
- జనసేన నాయకులు డిమాండ్






**అల్లవరం, పెన్ పవర్, మార్చ్ 21:** చమురు సంస్థల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, ఓడలరేవు గ్రామ అభివృద్ధి కొరకు ఓడలరేవు గ్రామస్తులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి 19వ రోజుకు చేరుకుంది .శుక్రవారం అల్లవరం మండలం జనసేన పార్టీ నాయకులు ఓడలరేవు గ్రామంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు రొక్కాల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఓడలరేవు గ్రామంలో గత మూడు దశాబ్దాల నుండి చమురు సంస్థలు కోట్ల రూపాయలు తరలించుకుపోతున్నారు తప్ప ఓ గ్రామాన్ని అభివృద్ధి చేయటంలో,నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించటంలో నిర్లక్ష్య వైఖరి కొనసాగిస్తుందని, ప్రమోటెక్ కంపెనీలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి నిరోధ్యోగ యువతను మోసాగిస్తుందని ఆగ్రహ వ్యక్తం చేశారు.గత 19 రోజులనుండి దీక్షలు చేస్తున్న ఇప్పటివరకు చమురు సంస్థలు పట్టించుకోకుండా వుండటం దారుణమన్నారు.ఓఎన్జిసి టెర్మినల్ లో గ్రామానికి చెందిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా దూర ప్రాంతాలకు చెందిన ఇతరులకు ఉద్యోగాలు కల్పించడం దారుణమన్నారు.ఈ కార్యక్రమంలో క్షత్రియ్య కార్పొరేషన్ డైరెక్టర్,టిడిపి మండల అధ్యక్షుడు దెందుకూరు సత్యనారాయణ రాజు,కొల్లు విష్ణుమూర్తి, జనసేన నాయకులు గుర్రం కృష్ణ,గునిశెట్టి చినబాబు,కంకిపాటి గోపి,తిక్క శేషుబాబు,పోలిశెట్టి బాబులు, కామాడి గంగా భవాని,గోళ్ళ కమల,చెట్ల మంగ తయారు,నల్లరాము,ఆకుల నాగ శ్రీను,కాకీలేటి హరికృష్ణ,పోతుల రవికిరణ్,పిండి గణపయ్య,యాళ్ల బిందాస్,నాతి లెన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా .. అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి "**



**కాకినాడ. పెన్ పవర్ మార్చి 21 :** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని కో ఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ మూర్తి అనంత లక్ష్మి దంపతులు అన్నారు.నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు శుక్రవారం కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.

సుమారు 72 మందికి పైగా తమ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేసుకున్నారని వారిలో 22 మందికి సుమారు రూ.18 లక్షలు సీఎం సహాయ నిధి చెక్కులు వచ్చాయన్నారు. వీటితో పాటు రూ.7,28,361లు మొత్తంగా రూ.25,28361లు చెక్కులు అందించామని, 41 మందికి సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని త్వరలోనే వాటిని కూడా లబ్ధిదారులకు అందిస్తారని అన్నారు.ఈ నేపథ్యంలో నేమం గ్రామానికి చెందిన ములస శ్రీనివాస్ కి రూ.31,377 లు, కొప్పిశెట్టి మెరియ్య రూ .1,42, 296లు, తూరంగి గ్రామానికి చెందిన సూరడ లక్ష్మణ్ రావు కి రూ.57,205 లు, కరప మండలం పేపకాయల పాలెం కి చెందిన సలాది రాము రూ.1,61000 లు, కరప వలసపాకల గ్రామానికి చెందిన వాసంసెట్టి నాగ భీమా శంకర్ కి రూ.26,776 లు, రమణయ్య పేట గైగోలుపాడు కి చెందిన గుబ్బల అప్పారావు కి రూ.73,075లు, 50డివిజన్ కి చెందిన వాసంశెట్టి శ్రీను కి రూ.51,309, 2వ డివిజన్ చెందిన గుడాల సూరిబాబు కి రూ.1, 01914లు , గైగోలుపాడు కి చెందిన కొప్పిశెట్టి దుర్గా వీరేంద్ర రాజ్ కి రూ .83,409 లు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన పిల్లి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జగ్గంపేటలో మాదక ద్రవ్య రహిత ఆంధ్రప్రదేశ్ ర్యాలీ




**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 21:** మాదకద్రవ్యాల బారిన పడుతున్న యువతను రక్షించి, సమాజాన్ని ఆరోగ్యంగా తీర్చిదిద్దే లక్ష్యంతో జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మాదకద్రవ్య విముక్త ఆంధ్రప్రదేశ్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రారంభోత్సవంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చెన్నారావు మాట్లాడుతూ మాదకద్రవ్యాల ప్రభావం నుంచి యువతను కాపాడేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. ప్రతి విద్యార్థి ఈ సందేశాన్ని సమాజంలో విస్తరించాలి అని పేర్కొన్నారు. ర్యాలీ సందర్భంగా విద్యార్థులు మాదకద్రవ్య వ్యతిరేక నినాదాలు చేస్తూ, పోస్టర్లు ప్రదర్శిస్తూ, డ్రగ్స్ ను పూర్తిగా అణిచివేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ కు నో చెప్పండి - భవిష్యత్తును కాపాడుకోండి అనే నినాదాలతో సాగిన ఈ కార్యక్రమం ప్రజల్లో చైతన్యం కలిగించింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి.హెచ్. బాలరాజు, ఈ కమిటీ కన్వీనర్ డి.సత్యలత మరియు అకడెమిక్ కో-ఆర్డినేటర్ పి.విశ్వశ్వర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు




**తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 21:**
వేసవి తాపం పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు త్రాగు నీటి సౌకర్యం కలిగేలా ప్రధాన కూడళ్లలో మంచి నీటి చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తాళ్లపూడి మండల ఇంచార్జి తహశీల్ధార్ మోహన భారతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ వి.ఆర్.ఓ ల ద్వారా ప్రతి గ్రామంలోను చలివేంద్రాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని మరికొన్ని చోట్ల ఏర్పాటు చేస్తామని తహశీల్దార్ భారతి తెలియజేశారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లు అన్ని రికార్డులు కలిగి ఉండాలి





**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 21:** జగ్గంపేట మండలంలో అన్ని ప్రైవేట్ స్కూల్ బస్సు, ఆటోలు, వ్యాన్ డ్రైవర్లు అన్ని రికార్డులు కలిగి ఉండాలని లేకుంటే చర్యలు తప్పవని జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాథరావు హెచ్చరించారు. శుక్రవారం జగ్గంపేట మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో ఆర్.స్వామి ఆధ్వర్యంలో జగ్గంపేట మండలంలోని ప్రైవేట్ స్కూళ్ల బస్సులు, ఆటోలు ఇతర వాహన డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జగ్గంపేట ఎస్ఐ రఘునాథరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డ్రైవర్లు లైసెన్సు కలిగి ఉండాలని, వాహనాలకు ఫిట్నెస్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ ఉండాలన్నారు. వీటిలో ఒక్కటి లేకున్నా చట్టప్రకారం జరిమానా వసూలు చేసి అరెస్టు చేస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎంఈవో స్వామి మాట్లాడుతూ స్కూల్ టైం కొద్దిగా లేటు అయినా వాహనాలు చాలా నెమ్మదిగా నడపాలన్నారు. ఎక్కడైనా స్కూల్ వాహనాలకు ప్రమాదం జరిగితే తక్షణమే డ్రైవర్ ను అరెస్టు చేసి తదుపరి విచారణ చేస్తామన్నారు. వాహనాలకు సైడ్ అద్దాలు ఉండాలని, బ్రేక్ ఫెయిల్యూర్స్ వంటివి ప్రతీ క్షణం పరిశీలించి రిపేరు చేయించాలని, డ్రైవర్స్ ఇయర్ బడ్స్ వాడడం, పిల్లలతో మాట్లాడుతూ అజాగ్రత్తగా వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రయివేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు వర్మ, మండల విద్యాశాఖ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఐలాజ్ ఆధ్వర్యంలో నేషనల్ ప్రొటెస్ట్ డే...

- న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్




**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 21 :** ప్రత్తిపాడు కోర్టు వద్ద ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్(ఐలాజ్) ఒకరోజు దేశవ్యాప్త పిలుపు మేరకు మార్చి 21న దేశవ్యాప్తంగా న్యాయవాదుల రక్షణ చట్టం కోసం నేషనల్ ప్రొటెస్ట్ డే ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఐలాజ్ నాయకులు మాట్లాడుతూ రాజకీయ కేసులు, మానవ హక్కుల కేసులు వాదిస్తున్న న్యాయవాదుల పైన ఇటీవల దాడులు జరుగుతున్నాయని, సంఘవిద్రోహశక్తుల నుండి, పోలీసుల నుండి, ముఠాల నుండి న్యాయవాదులపై మూకుమ్మడి దాడులు జరుగుతున్నాయని, ఇటీవల కాలంలో ఈ దాడులు మరింత ఎక్కువ అయ్యాయని, ఇటువంటి దాడులను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాద రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజస్థాన్ - కర్ణాటక వంటి రాష్ట్రాల్లో రూపొందించినట్టుగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని, న్యాయవాదుల హక్కులు కాపాడాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఐలాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగత శివ , రాష్ట్ర కోశాధికారి అవసరాల దేవి ,ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు ,సీనియర్ న్యాయవాది బండారు నరసింహారావు, ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి పలివెల నాగేంద్ర రాజు, ఐలాజ్ నాయకులు జోగాప్రసాద్ ,జిగటాల కిషోర్ ,న్యాయవాద గుమస్తాలు చండిక బాబీ ,వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ యువ నాయకులు జాస్తి వసంత్ కు ఘన స్వాగతం

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 21:** గ్రామ శ్రేయస్సు కోసం అన్నవరం సత్యదేవుని దర్శనానికి పాదయాత్రగా వెళుతున్న గండేపల్లి మండల టిడిపి యువ నాయకులు, మురారి గ్రామ ఉప సర్పంచ్ జాస్తి వసంత్ గురువారం రాత్రి 9 గంటలకు జగ్గంపేట గ్రామం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ ధర్మ పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఘన స్వాగతం పలికారు. సాలువాలు కప్పి పూలమాలతో సత్కరించారు. అన్నవరం సత్యనారాయణ స్వామి వారి దర్శనం శోభాయమానంగా జరగాలని నాగేంద్ర చౌదరి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ అడబాల ఆంజనేయులు, కాలినడకన వెళుతున్న 30 మంది సభ్యులు ఉన్నారు.



## నీలాద్రిరావుపేట శివాలయానికి ధూప దీప నైవేద్యం పథకం ఏర్పాటు



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 21:** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను ఆలయ శాసవస్త్రంతో శుక్రవారం గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం కమిటీ సభ్యులు అర్చకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీలాద్రిరావుపేటలో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామివారి దేవస్థానంకు ధూప దీప నైవేద్యం పథకంలోకి ఈ ఆలయాన్ని చేర్చేందుకు విశేష కృషి చేసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ప్రతినెల రూ.10వేలు ఈ స్కీమ్ లో ఆలయానికి నిధులు ఏర్పాటు చేయడం జరుగుతుందని దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి జీవో రావడంతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ నక్క సత్యనారాయణ, మాజీ ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు బొడ్డు సత్తిరాజు, ఆలయ అర్చకులు చంద్రమౌళి రాజీవ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన 17మందిపై కేసు నమోదు

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 21:** జగ్గంపేట, గండేపల్లి పోలీస్టేషన్ల పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 17మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం వారిని కోర్టులో హాజరు పరచగా 12మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా విధించారని మరో ఐదుగురికి రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు సీఐ తెలిపారు. తాగి వాహనం నడి పితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలలో ఆరవ సైన్స్ ఎగ్జిబిషన్ “సై-లాండ్”- 2025






**కాకినాడ.పెన్ పవర్ మార్చి 21 :**స్థానిక ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి) సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో ఆరవ సైన్స్ ఎగ్జిబిషన్ “సై-లాండ్”- 2025 కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించినట్లు ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.శాస్త్ర సాంకేతిక విజ్ఞానం పెంపొందించి,నూతన ఆవిష్కరణలు జరిగే విధంగా విద్యార్థులలో సరికొత్త ఆలోచనలు రేకెత్తించే సైన్స్ ఎగ్జిబిషన్ “సై-లాండ్” రెండు రోజుల కార్యక్రమం ఆదిత్య కళాశాల క్రీడా మైదానంలో ఘనంగా ప్రారంభమైంది.ఆదిత్య కళాశాలలో బిఎస్సి, బీకాం,
ఎమ్మెస్సీ చదువుతున్న విద్యార్థులు బృందాలుగా ఏర్పడి వారి ఆలోచనలకు సాంకేతికతను జోడించి వారు రూపొందించిన ప్రాజెక్టులను సైన్స్ ఎగ్జిబిషన్ “సై-లాండ్” లో ప్రదర్శించారు. కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్ , కృత్రిమ మేధ ,భౌతిక, రసాయన, జీవ, గణాంక శాస్త్రం,ఎలక్ట్రానిక్, కామర్స్ విభాగాల్లో 170 ప్రాజెక్టులను రూపొందించి, సమాజానికి వాటి ఉపయోగాలను వివరించారు. జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన గీతంతో ప్రారంభమైన సైన్స్ ఎగ్జిబిషన్ “సై-లాండ్” కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్
నల్లమిల్లి సుగుణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా అభ్యసించినప్పుడే పరిపూర్ణం అవుతారని అన్నారు.ఆదిత్య డిగ్రీ కళాశాలలో అధునాతన ప్రయోగశాలలు ఉన్నాయని తెలిపారు.అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్ జ్ఞాన వినిమయ కేంద్రం అని అన్నారు.విద్యార్థులు పరిశోధకులుగా ఎదగాలని అందుకు ఈ విధమైన సైన్స్ ఎగ్జిబిషన్స్ ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు రూపొందించిన నూతన ప్రయోగాలు తక్కువ ఖర్చుతో సమాజహితంగా ఉన్నాయని అన్నారు. రెండు రోజులు జరిగే ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ను వివిధ కళాశాలల విద్యార్థులు సందర్శిస్తారని,అందుకు తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. అన్ని రకాల విద్యా ప్రమాణాలు కలిగి ఉండడం వలన కళాశాలకు న్యాక్ ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్, స్వయం ప్రతిపత్తి హోదా వచ్చిందని తెలిపారు. ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులను వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను, అధ్యాపకులను అభినందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టి-హబ్ సీఈఓ నీలం బాబ్జి రిబ్బన్ కత్తిరించి “ సైలాండ్ సైన్స్ ఎగ్జిబిషన్' ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ పాఠ్య పుస్తకాల జ్ఞానంతో పాటు, ఆచరణాత్మక విజ్ఞానం పెంపొందించడానికి ఈ విధమైన కార్యక్రమాలు మేలు చేస్తాయని అన్నారు.విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు సమాజానికి చాలా ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు పరిశోధన రంగం పట్ల ఆసక్తి చూపాలని అన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన క్రియాటివో ప్రాజెక్ట్ డైరెక్టర్ పి ఎస్ ఆర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందు ఉండడం అభినందనీయమని అన్నారు. ఆరు సంవత్సరాలుగా సై-లాండ్”
సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం హర్షించదగ్గ విషయమని, ఎంతోమంది నూతన పరిశోధకులకు ఇలాంటి కార్యక్రమం నాంది పలుకుతుందని అన్నారు. ఉత్తమ ప్రాజెక్టు రూపొందించిన విద్యార్థులను అభినందించారు.”సై-లాండ్” సైన్స్ ఎగ్జిబిషన్ లో ఫేక్ న్యూస్ డిటెక్టింగ్, ఆన్లైన్ కార్ పార్కింగ్, రోబో హ్యాండ్, బ్లాక్ హోల్ థియరీ , బిజినెస్ ఫోర్ కాస్టింగ్, బయోగ్యాస్,ఆర్గానిక్ వేస్ట్ నుండి ఇథనాల్ తయారు చేయడం, సముద్ర జలాల నుండి ఇంధనాన్ని తయారు చేయడం,సోయా మిల్క్ తయారీ,మిల్క్ ప్లాస్టిక్ , లేజర్ హోం సెక్యూరిటీ,మెగా మార్ట్, చార్ట్ బాట్ వంటి ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి సైన్స్ ఎగ్జిబిషన్ “సై-లాండ్” ను నిర్వహించిన సైన్స్ విభాగాల అధ్యాపకులను,ఎగ్జిబిషన్ కో ఆర్డినేటర్ ఎన్ మూర్తి ని, క్లబ్ కోఆర్డినేటర్స్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డీన్ సిద్ధార్థ రెడ్డి,కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వి ఎస్ ఎన్ కుమార్ అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సంబరాలు జరుపుకున్న ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాలు

- జిల్లా ఎం.ఆర్.పి.ఎస్ ఉపాధ్యక్షులు కొమ్మర వీర రాఘవ మాదిగ





**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 21:** డా.బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల సమావేశం ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షులు రాచర్ల అరుణకుమార్ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు .ఈ సమావేశానికి,ముఖ్యఅతిధులుగా జిల్లా ఎం.ఆర్.పి.ఎస్ ఉపాధ్యక్షులు కొమ్మర వీర రాఘవ మాదిగ , జిల్లా ఎం.ఎస్.పి ప్రదాన కార్యదర్శి గంధం యాకోబు మాదిగ , తోత్తరమూడి శ్రీనివాస్ మాదిగ, కముజు శ్రీను మాదిగ పాల్గొని మొదటగా బాబు జగజ్జీవన్ రాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు . అన్న 30 ఏళ్లుగా జాతి కోసం ఎన్నో త్యాగాలు చేస్తూ, జాతిని అనునిత్యం మేలు కొలుపుతూ, మాదిగ జాతి 100 తరాల భవిష్యత్తు అయిన రిజర్వేషన్ల వర్గీకరణ ప్రధాన లక్ష్యంగా సుదీర్ఘ పోరాటం చేసి ఫలాలను జాతికి అందించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి అందుకు సహకరించిన దేశ ప్రదాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ క్యాబినెట్లో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన మంత్రులకు, ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి, శాసన సభ్యులందరికీ నాయకులకు కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు కి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తరపున,ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిక చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్స్ పంచుకొని ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు.
ఈ సందర్భంగా 30 సంవత్సరాల వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరులకు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో ముప్పిడి రాజు - మండల ఎం.ఎస్.పి అధ్యక్షులు, పోసిపో మీరా సాహేబ్, రావులపాలెం మండల ఎం.ఆర్.పి.ఎస్.%డ% ఎం.ఎస్.పి అధ్యక్షులు కొడమంచిలి చిరంజీవి, యార్లగడ్డ మమ్ము, కాకిలేటి శ్రీను, పల్లేటి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గేట్ లో 9వ ర్యాంక్ సాధించిన సి.హెచ్.సాయి చరణ్ కు విసి అభినందన



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 21 :**గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (గేట్)-2025 పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చి 967 స్కోర్ తో జాతీయ స్థాయిలో 9 వ ర్యాంక్ సాధించిన యుసిఇకె ఈసీఈ విభాగపు విద్యార్థి సి హెచ్ సాయి చరణ్ ను జెఎన్టీయూకే ఉపకులపతి ప్రో.సీఎస్ఆర్ కె ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ సి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సాధన తో కృషి చేస్తే ఉత్తమ ర్యాంకులు సాధించవచ్చు అన్నారు. విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు పట్టుదలతో చదివినప్పుడు విజయాన్ని సునాయాసంగా అందుకోగలరన్నారు. రాబోయే కాలంలో పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జేఎన్టీయూకే కీర్తిని ఇనుమడింప చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వీ రవీంద్రనాథ్ ఐఐఐపి అండ్ టీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.టి కృష్ణ, యూ సిఈకే ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మోహన్ రావు, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ బి.లీలా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర మాసం.

- ఘనంగా మూడవ శుక్రవారం ప్రార్థనలు.
- ముస్లిం రమజాన్ ఉపవాసాలు.



**మండపేట. పెన్ పవర్.మార్చి 21 :**ముస్లిం లకు అత్యంత పవిత్రమైన రమజాన్ మాసంలోని ఉపవాసాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం దీక్షలు 20 వ రోజులు పూర్తి అయ్యాయి. ప్రసిద్ధి చెందిన పురాతన మండపేట హనపి అహలే సున్నత్ వల్ జమాత్ జామియా మస్జిద్ లో ఈ నెల లోని మూడవ శుక్రవారం ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ముస్లిం లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మస్జిద్ ఇమామ్ గులాం మొహమ్మద్ మూర్షిద్ రజ్వీ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఉపవాస దీక్షలు ప్రాధాన్యత వివరించారు. సాటి వారి ని ఆదుకోవడం కోసం జకాత్ దానం ఇవ్వాలని కోరారు. ఫిట్రా దానం ఇవ్వాలని పేర్కొన్నారు. మహనీయ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఉపదేశాలు అందజేశారు. మండపేట సైదాల్లి పేట లోని హజరత్ హంజా మస్జిద్ లో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గాంధీ నగర్ లోని ఆల్ అమీనా మస్జిద్ లో ప్రార్థనలు జరిగాయి. విజయలక్ష్మి నగర్ లోని మస్జిద్ అక్సా లో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఆయా మసీదుల్లో ముస్లిం లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం ఉపవాస దీక్ష విరమణ లు ఇఫ్తార్ విందు లు నిర్వహించారు. ఆయా మసీద్ కమిటీ సభ్యులు, నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

# అన్నీ డబ్బున్నవాళ్ళే చేస్తే, మిగతా జనం దేనికి పుట్టినట్టు

- సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమల చైర్మన్ టి.శివశంకర రావు




**కాకినాడ.పెన్ పవర్ మార్చి 21 :** వ్యాపారం, రాజకీయం అన్నీ డబ్బున్నవాళ్ళే చేస్తే, మిగతా జనం దేనికి పుట్టినట్టు అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమల చైర్మన్ టి.శివశంకర రావు అన్నారు. కాకినాడ విద్యుత్ నగర్ ఐడియల్ డిగ్రీ కళాశాలలో “సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలు “గ్రోత్ ఇంజన్ ఆఫ్ ఇండియా” అనే అంశంపై జరుగుతున్న రెండురోజుల జాతీయ సదస్సును ఆయన శుక్రవారం ప్రారంభించి ప్రసంగించారు. ప్రభుత్వ ఆలోచనలు అభివృద్ధి విషయంలో ప్రజా భాగస్వామ్యం కీలకమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తరచూ చెబుతున్నారని, ఇలాంటి సదస్సులు అందుకు తోడ్పడతాయని, ఎం.ఎస్.ఎం.ఈ. కార్పోరేషన్ ద్వారా డబ్బు పెట్టుబడి లేని వాళ్ళు కుడా సంపద సృష్టించగలరని, ఈ కార్పోరేషన్ ద్వారా లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన అన్నారు. ఇరవై లక్షల ఉద్యోగాల కల్పన అంటే అన్నీ ప్రభుత్వ ఉద్యోగాలే అని భావించడం సరికాదని, పరిశ్రమల స్థాపన ద్వారా కుడా ఉద్యోగ కల్పన జరుగుతుందని, పరిశ్రమలంటే నగరాల్నే ఊహించకూడదని, గ్రామీణ ప్రాంతాల్లోను అవకాశం ఉందని ఆయన అన్నారు. శాతవాహనుల కాలంలో దేశ విదేశాలకు సంపద ఎగుమతులు చేసిన సుసంపన్న రాష్ట్రంలో ఉన్నామని, ప్రజలు,ప్రభుత్వం కలికట్టుగా పనిచేస్తే ఏదీ మనకు అసాధ్యం కాదని శివశంకరరావు అన్నారు. ఇలాంటి ప్రయోజనకర సదస్సుల్లో విద్యార్థులు కాలక్షేపం చేయకూడదని, వక్తలు చెప్పే విషయాల్ని ఆకళింపు చేసుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన అన్నారు. ఐడియల్ కళాశాలల సెక్రటరీ కరెస్పాండెంట్ డా. పి. చిరంజీవిని కుమారి మాట్లాడుతూ.. చదివితే ప్రభుత్వమే ఉద్యోగాలిస్తుందనే భావంలో మార్పు వచ్చిందని, విద్యార్థి విజ్ఞాన సంపద పెంచుకుంటే ఎం.ఎస్.ఎం.ఈ. లాంటి సంస్థలు ద్వారా తన ఉద్యోగం తానే సృష్టించుకోగలడని, అందుకే ప్రభుత్వ, ఎం.ఎస్.ఎం.ఈ. సంస్థ ఆశయాల్ని విద్యార్థులకు అందివ్వడానికి తమ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ ఎం. రంజిత్, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ కె.ఎస్.వాసు సారథ్యంలో ఈ జాతీయ స్థాయి సెమినార్ నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. ఇంకా ఈ సదస్సులో తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కామర్స్ మరియు మేనేజ్మెంట్ విశ్రాంత ప్రొఫెసర్ ఆచార్య హిమాచలం దాసరాజు ప్రధాన వక్తగా పాల్గొని, ఎం.ఎస్.ఎం.ఈ. కార్పోరేషన్ - కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహం, వికసిత్ భారత్ ఉద్దేశాలు, యువ విద్యార్థులకు ఉన్న ఉద్యోగ ఉపాధి అవకాశాల్ని ఆయన వివరించారు. విద్యార్థులు ఈ దశలోనే కష్ట పడాలని తద్వారా విజయం సాధించవచ్చని అన్నారు.ఆంధ్ర విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ఆచార్య ఎం. ప్రసాద రావు, ఢిల్లీ కేంద్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. బి, శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. సత్యనారాయణ సదస్సుకు అధ్యక్షత వహించగా, కన్వీనర్ డా. జీ. స్టీవెన్ రాజు ఈ జాతీయ సెమినార్ ఉద్దేశాల్ని తెలియజేసారు.కళాశాల గవర్నింగ్ బాడీ సభ్యులు జి.వి.కృష్ణంరాజు, విశ్రాంత కామర్స్ ప్రొఫెసర్ జి.వి.కె.వర్మ, ఎస్.ఎస్. శివరామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ వి. కామరాజు, కామర్స్ విభాగ అధిపతి వి.నాగేశ్వర రావు, మేనేజ్మెంట్ స్టడీస్ విభాగ అధిపతి ఇ. శ్రీనివాస రావు, ఒయాసిస్ సంస్థ అధినేత అడపా ప్రభాకర్ బాబ్జీ, వై ఆర్ ఎల్ చౌదరి,డి. విశ్వనాధరాజు,ప్రొఫెసర్స్ పాకలపాటి ప్రసూన, ఎం. శశిరేఖ, డి. కిరణ్ ఎం.గోపాలకృష్ణ యాదవ్, కె. మౌనిక, ఎస్. రమణ, అర్జునరావు,కృష్ణ సీత, ప్రసన్న, జి. సాయి లక్ష్మి, పవన కుమారి, కే. మౌనిక వివిధ కళాశాలల అధ్యాపకులు,విద్యార్థులు అధిక సంఖ్యలో విద్యార్థులు ఈ సెమినార్ లో పాల్గొన్నారు.

## బిల్లు బకాయిలు చెల్లింపు కోరుతూ కాంట్రాక్టర్ల ఆందోళన




**కాకినాడ.పెన్ పవర్ మార్చి 21 :** వివిధ నిర్మాణ పనులలో గత ఆరు సంవత్సరాలుగా బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారని తక్షణమే బకాయిలు చెల్లించాలని కోరుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కాంట్రాక్టర్లు ఆందోళన చేపట్టారు.ఈసందర్భంగా కాంట్రాక్టర్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్ఎస్.శాంతారామ్ మాట్లాడుతూ
కాంట్రాక్టర్ల ప్రస్తుత ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ పోషించుకోవడంలో ఇబ్బందులు కారణంగా మార్చి, 2025 నాటికి మా బకాయి బిల్లులకు అవసరమైన చెల్లింపులు అందకపోతే,తిరిగి టెండర్లు వేయడం మరియు పనులను చేయలేని స్థితిలో ఉన్నామన్నారు.తమ సమస్యలను పరిష్కరించడానికి, పెండింగ్ బిల్లులను సకాలంలో చెల్లించడానికి వీలుగా సీఎఫ్ఎమ్మెస్ నిధి పోర్టల్లోని సాంకేతిక అడ్డంకులను పరిష్కరించడంతో పాటు,ఏజ్ వైజ్ ఫిఫో ప్రాతిపదికన బకాయిల క్లియరెన్సుకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఆర్ అండ్ బి విభాగంలో 1,350 కోట్లు,నాబార్డుతో సహా వివిధ ప్రణాళికల కింద నిధుల క్లియరెన్స్ చేయాలన్నారు.అదనంగా బడ్జెట్ కేటాయింపు లేకపోవడం వల్ల అప్లోడ్ చేయని బిల్లులు మొత్తం రూ. 500 కోట్లు,పంచాయతీ రాజ్ విభాగంలో పెండింగ్లో ఉన్న చెల్లింపులు:రూ. 800 కోట్లు,అదేవిధంగా అదనంగా రూ.500 కోట్లు బడ్జెట్ పరిమితుల కారణంగా అప్లోడ్ చేయని బిల్లులను కలిగి ఉంటాయన్నారు.ఇతర రంగాలలో పెండింగ్ చెల్లింపులు: రూ.5,000 కోట్లు క్లియరెన్స్ చేయాలన్నారు.
కార్యక్రమంలో ఉమ్మడి వెస్ట్ గోదావరి, ఈస్ట్ గోదావరి కాంట్రాక్టర్స్, మునిసిపల్ కాంట్రాక్టర్స్, అసోసియేషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోషకాహాకం వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన





**కాజులూరు,పెన్‌పవర్,మార్చి21:**మండలకేంద్రమైన కాజులూరు ఎంపీపీ స్కూల్లో అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుపాటు శిక్షణా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రెండవ రోజు తాళ్లరేవు సీడీపీవో వి.మాధవి ఆదేశాలమేరకు సూపర్‌వైజర్లు పి.కనకరత్నం,ఎస్.బి.మాణిక్యాంబ సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించారు.ఆరేళ్ల లోపు పిల్లలలో వచ్చే పోషకాహారలోపం,నివారణపై డిజిటల్ క్లాస్ నిర్వహించడం జరిగిందని సపర్‌వైజర్ మాణిక్యాంబ తెలిపారు. పోషన్ బి అంటే ఏమిటో అంగన్వాడీ టీచర్లకు పూర్తి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.అంగన్వాడీ కార్యకర్తలు హోం విజిట్స్‌లో సమతుల్యపోషకాహారం,వ్యక్తిగత పరిశుభ్రతపై పిల్లల తల్లులకు అవగాన ఏ విధంగా అవగాహన కల్పించాలన్న అంశంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.పిల్లల బరువును పట్టి ఎత్తు ఎంత ఉండాలో తల్లులకు వివరించాలని సూచించారు. సూక్ష్మ,స్థూలపోషకాల అవసరం ,అవి దొరికే వనరుల కోసం శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు.కిషోర బాలికలకు ఐరన్ లోపం రాకుండా చూడాలని సూచించారు.తల్లి గర్భవతిగా ఉన్నప్పుడు ఎనీమియాను నివారంచడం ద్వారా ఆరోగ్యవంతమైన శిశుకు జన్మనిస్తోందని వివరించారు. తద్వారా భవిష్యత్తు తరంలో పోషకాహార లోపం లేకుండా చేయవచ్చని అంగన్వాడీ టీచర్లకు పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సీడీపీవో సూపర్ వైజర్లు, అన్వాడీ టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో కలకలం దొంగ సంతకాలపై చర్చ

**విజయవాడ, మార్చి 21, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ సమావేశాలను వైఎస్ఆర్‌సీపీ బహిష్కరించింది అనేది అందరికీ తెలిసిన విషయం. అయితే ఏడుగురు ఎమ్మెల్యేలు మాత్రం రహస్యంగా వచ్చి హాజరైనట్లుగా రిజిస్టర్ లో సంతకాలు చేసి వెళ్లారు. మొత్తంగా ఉన్నకొండు మంది ఎమ్మెల్యేల్లో జగన్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రం సంతకాలు చేయలేదు. అసెంబ్లీ చివరి రోజున ఈ విషయం స్పీకర్ అయ్యన్న పాత్రుడు దృష్టికి వచ్చింది. ఆయన సభలో ప్రకటించారు వైసీపీ ఎమ్మెల్యేలు దొంగల్లా వచ్చి రిజిస్టర్ లో సంతకాలు పెట్టి కోవాల్సిన అవసరం ఏముదంని ప్రశ్నించారు. ఆయన బయట పెట్టడంతో ఆ ఎమ్మెల్యేలు ఎవరో తెలిసిపోయింది. స్కూలు, ఆఫీసుల్లో విద్యార్థులు, ఉద్యోగులు పంచ్ కొట్టి బయటకు వెళ్లిపోయినట్లుగా ఈ ఎమ్మెల్యేల వ్యవహారం ఉండటంతో ఎమ్మెల్యేల్లోనే కాదు..రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. అసెంబ్లీకి వెళ్లకూడదని అనుకున్నప్పుడు వెళ్లకుండా ఉండాలి కానీ రహస్యంగా సంతకాలు పెట్టాల్సిన అవసరం ఏమిటన్నది చర్చనీయాంశం అయింది. అసెంబ్లీకి హాజరు కాకపోతే అనర్హతా వేటు పడుతుందని స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదే పదే చెబుతున్నారు. అందుకే వారు గవర్నర్ ప్రసంగం రోజున హాజరై కొంత సేపు ఉండి వెళ్లిపోయారు. అయితే తర్వాత ఆ రోజు వర్కింగ్ డే కాదని అసెంబ్లీ వర్గాలు చెప్పాయి. దాంతో మరో రోజు హాజరు కావాల్సిన అవసరం పడింది. అలా హాజరు కాకుండా.. ఎప్పుడు వచ్చారో కానీ.. నేరుగా అసెంబ్లీకి వచ్చి రిజిస్టర్ లో సంతకాలు పెట్టి వెళ్లిపోయారు. ఒక్క నిమిషం కూడా సభలోకి రాలేదు. ఈ సంతకాలు చెల్లుతాయా లేదా అన్నది స్పీకర్ రూలింగ్ ను బట్టి ఉంటుంది. చెల్లుబాటు అంశంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఎలాంటి ప్రకటన చేయలేదు. అదే సమయంలో అసెంబ్లీకి హాజరైనప్పుడు ప్రత్యేకంగా జీతభత్యాలు వస్తాయి. వాటి కోసం సంతకాలు చేసి ఉంటారని అంటున్నారు. ఎమ్మెల్యేలకు జీతభత్యాలు లక్షల్లోనే ఉంటాయి. అసెంబ్లీకి హాజరు కాని కారణంగా వాటిని ఆపేస్తే.. సమస్యలు వస్తాయని వచ్చి సంతకాలు పెట్టి ఉంటారని భావిస్తున్నారు. ప్రజలు ఓట్లు వేసి పంపించింది..అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలు చర్చించడానికి. అయితే ఎమ్మెల్యేలు జగన్ కు ప్రతిపక్ష హోదా ఇవ్వాలన్న కారణంగా అసెంబ్లీకి వెళ్లడం లేదు. జగన్ కు ప్రతిపక్ష హోదా ఇస్తేనే వెళ్తామంటున్నారు. వైసీపీకి ఉన్న పదకొండు మంది ఎమ్మెల్యేలలో చాలా మంది కొత్త ఎమ్మెల్యేలు. అసెంబ్లీకి హాజరై అధ్యక్ష అని ప్రసంగించాలని అనుకుంటున్నారు. కానీ అధినేత అంగీకరించకపోవడంతో అసెంబ్లీకి వెళ్లలేకపోతున్నారు.



**దొంగ సంతకాలపై వైసీపీ సైలెన్స్**

అసెంబ్లీలో వైసీపీ సభ్యులు దొంగల్లా వచ్చి సంతకాలు పెట్టి సభలోకి రాకుండా పారిపోతున్నారంటూ సాక్షాత్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చాలా పెద్ద కామెంట్ చేశారు. సహజంగా ఇలాంటి కామెంట్లపై వెంటనే వైసీపీ నుంచి రియాక్షన్ రావాలి. సభకు వస్తున్నామనో, లేక రాలేకపోతున్నామనో, అసలు తాము సంతకాలు పెట్టలేదనో, లేక తమ పేరుతో ఇంకెవరైనా పెడుతున్నారనో అనాలి. కానీ ఇంత వరకు వైసీపీ నుంచి సౌండ్ లేదు. అంటే దొంగ సంతకాలు నిజమేనని ఆ పార్టీ ఒప్పుకున్నట్లైందని టీడీపీ ఎద్దేవా చేస్తోంది. ఆఖరికి ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న నేతలు కూడా ఇంత చీప్ గా ప్రవర్తిస్తారా అంటూ కౌంటర్లిస్తున్నారు.వైసీపీ వాళ్లు జగన్ ని సింగిల్ సింహంతో పోలుస్తుంటారు. ప్రతి ఎన్నికల్లోనూ ఎవరితో పొత్తు పెట్టుకోకుండా జగన్ సింగిల్ గా బరిలో దిగుతారనేది వారి మాటల సారాంశం. ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యేలు కూడా జగన్ ని ఒంటరి చేశారంటూ టీడీపీ ఓ రేంజ్ లో కౌంటర్లివ్వడం విశేషం. ఎమ్మెల్యేలుగా తమపై అనర్హత వేటు పడుతుందేమోననే భయంతో కొంతమంది అసెంబ్లీ రిజిస్టర్ లో సంతకాలు పెడుతున్నారు. అయితే సభకు మాత్రం రావడం లేదు. ఇది జగన్ తీర్మానానికి విరుద్ధం. తనను ప్రతిపక్షనేతగా గుర్తిస్తేనే సభకు వస్తామని భీష్మించుకు కూర్చున్నారాయన. అయితే వైసీపీ ఎమ్మెల్యేలు మాత్రం ఆయన శపథం పట్టించుకోకుండా తమ సీట్లు కాపాడుకోవడం కోసం పాకులాడటం విశేషం.జగన్ కి ప్రతిపక్ష నేత హోదా కావాలి, ఆ పార్టీ ఎమ్మెల్యేలకు మాత్రం తమ పదవులు మిగలాలి. ఈ క్రమంలో స్పష్టంగా అక్కడ సంఘర్షణ మొదలైంది. ఒకవేళ జగన్ పై అనర్హత వేటు పడినా.. ఆయన మాత్రం తన సీటులో గెలిచే అవకాశాలు ఎక్కువ. అదే సమయంలో మిగతా వైసీపీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే.. ఆయా ప్రాంతాల్లో వారు గెలవాలంటే కత్తిమీద సాము చేయాలి. ఆర్థికంగా బాగా చితికిపోతారనేది వేరే విషయం. దీంతో వారంతా సేఫ్ గేమ్ ఆడుతున్నారు. అసెంబ్లీకి వచ్చి సంతకాలు పెట్టిపోతున్నారు. అయితే ఇక్కడ సంతకాలపై వైసీపీ పూర్తిగా కార్నర్ అయిపోయింది. తమ సభ్యులు అసెంబ్లీకి వస్తున్నారనే విషయంపై కనీసం స్పందించడానికి కూడా ఆ పార్టీ తరపున ఎవరూ ముందుకు రాకపోవడం విశేషం. ఈ విషయంలో వైసీపీ, ఆ పార్టీ అనుకూల మీడియా తేలు కుట్టిన దొంగలా మారింది. కనీసం దానిపై స్పందించేంత సాహసం కూడా వైసీపీ నేతలెవరూ చేయట్లేదు. జగన్ పేరెత్తితేనే అంతెత్తున ఎగిరిపడే సోషల్ మీడియా మేథావులు కూడా ఈ దొంగసంతకాలను కవర్ చేయలేక కష్టపడుతున్నారు. ఇప్పటి వరకూ వైసీపీ స్పందించలేదంటే దానర్థం దొంగ సంతకాలు నిజమనే. దీంతో ఆ పార్టీ పరువు పూర్తిగా మంటగలిసిందని అంటున్నారు. అయితే ఇక్కడ యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాత్రం స్పందించారు. ఇక్కడ కూడా ఆయన బహుజన ఎమ్మెల్యేలను దొంగలన్నారంటూ టాపిక్ ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం విశేషం. ఆయన రెస్పాన్స్ ని మాత్రం వైసీపీ సోషల్ మీడియా ప్రచారం చేసుకుంటోంది కానీ, పార్టీ తరపున ఎవ్వరూ మాట్లాడే సాహసం చేయడం లేదు.

# జైలు పక్షిలా పోసాని... పాపం.. పట్టించుకొనేవారేరి

**కడప, మార్చి 21, పెన్ పవర్:** పోసాని కృష్ణమురళీ జైళ్లు పట్టుకు తిరుగుతున్నారు. ఒకచోట కస్టడీ అయిపోగానే మరోచోటకు వెళుతూ రాష్ట్రంలోని అన్ని జైళ్లను చుట్టేస్తున్నారు. సినిమా రంగంలో అత్యంత గౌరవ, మర్యాదలు అందుకున్న వ్యక్తికి ఇలా జరగాలని ఎవరూ కోరుకోరు.. కానీ ఆయన ప్రవర్తన, మాటలే ఆయన ప్రస్తుతం అనుభవిస్తున్న జీవితానికి కారణం అని అంతా అంటున్నారు. అయితే.. ఇదే పోసాని ఎవరి కోసం అయితే నోటికి వచ్చినట్లు మాట్లాడారో.. అదే నాయకుడు కనీసం పోసాని గురించి మాట్లాడడం లేదు. ఆయన్ను పలకరించేందుకు సైతం ప్రయత్నించలేదు. ఏ వైసీపీ కోసం అయితే కష్టపడ్డారో, ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారో.. అదే వైసీపీ పోసాని గురించి పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించడం లేదు. మొదట్లో.. వైసీపీలోని కొంత మంది నేతలు.. ముఖ్యంగా పొన్నవోలు సుధాకర్ రెడ్డి ప్రయత్నాలు చేసారు. కానీ..ఇప్పుడు మాత్రం ఎవరూ స్పందించడం లేదు.కూటమి పార్టీలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అందరికీ మాటలు హద్దులు దాటాయి. వాళ్ల స్థాయిని, స్థానాన్ని మరిచిపోయి? పార్టీల రొచ్చులో దొర్లారు. అలాంటి వారిలో పోసానికి కూడా పెద్ద గజమాలే వేయాలి అంటున్నారు కూటమి మద్ధతుదారులు. పోసాని కంటే ముందు మరింత పెద్ద సత్కారం చేయాల్సి వస్తే.. బోరుగడ్డ అనిల్ కుమార్ అనే వ్యక్తికి చేయాల్సి ఉంటుంది. అతని నోటికి అయితే పచ్చి బూతులే వస్తుంటాయి. ఆయా వీడియోలు ఇప్పటికీ.. సోషల్ మీడియాలో అందుబాటులోనే ఉన్నాయి. కాగా.. అతని పరిస్థితీ పోసాని లాగానే రాష్ట్రంలోని జైళ్లకు రిమాండ్ మీద సందర్శించుకుని వస్తున్నాడు. వీరిద్దరి విషయంలో వైసీపీ డైరెక్టుగా సపోర్టు చేయకపోవడాన్ని చాలా మంది ప్రశ్నిస్తున్నారు.వాస్తవానికి వైసీపీ అధినేతకు ఓదార్పులు బాగా కలిసి వస్తాయంటున్నారు కూటమి నేతలు.. ఆయన తొలినాళ్ల నుంచి ఓదార్పులతోనే పార్టీని నెట్టుకు వస్తున్నారు. అలా.. టీడీపీ కేంద్ర కార్యాలయం మీద దాడి కేసులో అరెస్టు అయిన వల్లభనేని వంశీ, ఎలక్షన్ సమయంలో ఈవీఎం మెషిన్ పగులగొట్టిన కేసులో పిన్నెల్లి రామకృష్ణా రెడ్డితో సహా వివిధ కేసుల్లో జైలుకు వెళ్లిన నందిగం సురేష్ వంటి వారిని జగన్ స్వయంగా పలకరించారు. మిగతా వారికి వైసీపీ కేడర్, జిల్లా స్థాయి పార్టీ నాయకులు అండగా నిలుస్తున్నారు. కానీ.. పోసాని, బోరుగడ్డకు మాత్రం ఎవరూ మద్ధతు నిలవడం లేదు. అంటే.. ఎవరైనా దిగజారుడు మాటలు మాట్లాడితే.. వారిని అవసరాలకు వాడుకుంటారు కానీ, ఆపదలో ఆదుకోరు అనే విషయం వీరిని చూసైనా తెలుసుకోవాలంటున్నారు.పోసాని కృష్ణమురళి సినిమా పరిశ్రమలో గుర్తింపు స్థాయి రచయిత, నటుడిగానే ఉన్నారు. ఆయనను పట్టించుకోని వైసీపీ నాయకులు.. వివాదాస్పద సినిమాల దర్శకుడు రామ్ గోపాల్ వర్మ విషయంలో మాత్రం హడావిడి చేశారు. ఒంగోలు పోలీసు స్టేషన్ లో విచారణకు హాజరైన ఆర్జీవీ కి స్వాగతం పలికే దగ్గర నుంచి తిరిగి ఆయన్ను విచారణ అనంతరం విడిచిపెట్టే వరకు దగ్గరుండి వైసీపీ నాయకులు చూసుకున్నారు. అంత మాత్రం గౌరవం కూడా పోసానికి దక్కలేదు.అయితే.. స్టార్టింగ్ లో గట్టిగానే నిలబడిన పోసాని.. ఆ తర్వాత మాత్రం తన మాటల వెనుక అసలు కారణాల్ని వెల్లడించారు. తొలుత వైసీపీ సకల శాఖ మంత్రి సజ్జల రామాకృష్ణ రెడ్డి డైరెక్షన్ లోనే తాను మాటల్ని తూలానని ఒప్పుకున్నారు. ఆ తర్వాత వైసీపీకి చెందిన ఓ పత్రికకు సంబంధించిన వ్యక్తులు అందించిన స్క్రిప్ట్ కారణంగానే మాట్లాడాను అంటూ ఉన్నది ఉన్నట్లు చెప్పేసారు. దాంతో? వైసీపీ కార్నర్ కావాల్సిన పరిస్థితులు తలెత్తాయి. దాంతో.. అతనికి సపోర్టు చేసి మరీ ఇరుకున పడడం ఎందుకులే అనుకుని.. వైసీపీ క్యాడర్ సైలెంట్ అయ్యింది అంటున్నారు.

# వెతుకుతున్న నిఘా కళ్లు

**విజయవాడ, మార్చి 21, పెన్ పవర్:** ట్రాఫిక్ పోలీసులు లేరని లైట్ తీసుకున్నారు.. నిబంధనల్ని పట్టించుకోలేదు. కట్ చేస్తే ఆన్‌లైన్‌లో చెక్ చేస్తే వాహనాలకు భారీగా చలానాలు కనిపించాయి. విజయవాడకు చెందిన ఆటో డ్రైవర్ ఒక రెడ్ సిగ్నల్ పడినా పట్టించుకోకుండా జంప్ చేశాడు. రెండు రోజుల తర్వాత ఈ-చలానా చెక్ చేస్తే రెడ్ సిగ్నల్ జంప్ చేసినందుకు రూ.వెయ్యి జరిమానా పడింది. మరో విద్యార్థి హెల్మెట్ లేకుండా ఇద్దరు ఫ్రెండ్స్‌తో కలిసి ఒకే బైక్‌పై ట్రిపుల్ రైడింగ్ చేశారు. దీంతో ఈ బైక్‌కు రూ.2000 జరిమానా పడింది. పోలీసులు లేకుండా జరిమానాలు ఎలా సాధ్యమంటూ ఆరా తీస్తే అసలు సంగతి తెలిసింది.విజజయవాడలో ట్రాఫిక్ కూడళ్లపై పోలీసులు నిఘాను పెంచారు. మొన్నటి వరకు సిగ్నల్స్ దగ్గర వాహనదారులకు అవగాహన కల్పించిన పోలీసులు.. తాజాగా ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ/ ఐటీఎంఎస్ (ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్)ల ద్వారా నిఘా పెంచారు. ఐటీఎంఎస్ ద్వారా ఈ చలానాలను నమోదు చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు లేరని గీత దాటితే జరిమానాలు పండుతున్నాయి. నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులు ఈ ఐటీఎంఎస్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. మార్చి 1 నుంచి అమల్లోకి రాగా.. ముందే అధికారులు ప్రకటనలు కూడా ఇచ్చారు. ఐటీఎంఎస్ విధానం ఉందని చాలామందికి తెలియలేదు.. దీంతో కెమెరాలకు అడ్డంగా దొరికిపోతున్నారు.విజయవాడలో ట్రాఫిక్ పెరిగిపోయింది.. పోలీసు సిబ్బంది కూడాసరిపడా లేరు. అయినా సరే మొన్నటి వరకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. అయితే పోలీసులు లేనిచోట్ల కొందరు వాహనదారులు రెడ్ సిగ్నల్ పడినా ఆగకుండా వెళ్లిపోతున్నారు. ఇలా వెళ్లడంతో మిగిలిన వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. నిబంధనల్ని పాటించనివారిని కట్టడి చేసేందుకుఐటీఎంఎస్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు ట్రాఫిక్ పోలీసులు. విజయవాడలోని ఆరు కూడళ్లలో ప్రయోగాత్మకంగా వీటిని ఏర్పాటు చేయగా.. మరో 10 చోట్ల కూడా తీసుకురావాలని భావిస్తున్నారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని.. చలనాలు కొని తెచ్చుకోవద్దంటున్నారు పోలీసులు.రెడ్ సిగ్నల్ పడిన తర్వాత వెళితే జరిమానా పడుతుందన్నారు. ట్రాఫిక్ పోలీసులు లేరని ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వెళితే కెమెరాకు దొరికిపోతారంటున్నారు.

## నాడు చంద్రబాబు తల్లి ఆశీస్సులు తీసుకుని
# పాదయాత్ర ప్రారంభించాను

- మొదటి పేజి తరువాయి

చిత్తశుద్ధితో కృషి చేశారని చెప్పారు. 1997-98లోనే తొలిసారి తీర్మానం ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. ఇచ్చిన మాట కోసం చంద్రబాబు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా న్యాయం వైపే నిలబడ్డారని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణపై ఏకగ్రీవ తీర్మానంలో చంద్రబాబుదే కీలకపాత్ర అని స్పష్టం చేశారు. దీన్ని చారిత్రక విజయంగా భావిస్తున్నామని తెలిపారు. 30 ఏళ్ల పోరాటంలో అమరులైన వారికి ఈ విజయం అంకితం ఇస్తున్నామని చెప్పారు. తమ ఉద్యమంలో న్యాయం ఉందనే దానికి ఈ ఏకగ్రీవ తీర్మానాలే నిదర్శనం అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తమకు అండగా నిలిచారని మంద కృష్ణ మాదిగ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మాదిగల ఉద్యమాన్ని గుర్తుచేస్తూ పవన్ కల్యాణ్ కూడా మద్దతు ఇచ్చారని వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణపై ఏకగ్రీవ తీర్మానంలో చంద్రబాబు చతురత ఉందని, ఎస్సీ వర్గీకరణ అంశం ద్వారా చంద్రబాబు సామాజిక న్యాయం చేశారని కొనియాడారు.ఎస్సీ వర్గీకరణపై వైసీపీ ఇప్పటికీ తమ అభిప్రాయాన్ని చెప్పలేదని అన్నారు. గతంలో కనీసం వినతిపత్రం ఇచ్చేందుకు కూడా జగన్ తమకు అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు. జగన్ ఉండి ఉంటే ఎస్సీ వర్గీకరణను ఇక చూసేవాళ్లమే కాదని మంద కృష్ణ వ్యాఖ్యానించారు.

## మంత్రి ఫరూఖ్ కు భార్యావియోగం...
# దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చంద్రబాబు, పవన్, లోకేశ్

- మొదటి పేజి తరువాయి

రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ అర్ధాంగి షహనాజ్ మరణించారని తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానని సీఎం చంద్రబాబు తెలిపారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని, ఈ కష్ట సమయంలో గుండె నిబ్బరంతో ఉండాలని మంత్రి ఫరూఖ్ ను కోరుతున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీ న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ అర్ధాంగి షహనాజ్ కన్నుమూశారని తెలిసి చింతించానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. జీవిత భాగస్వామి దూరమైన బాధను తట్టుకునే మనోధైర్యాన్ని ఫరూఖ్ గారికి ఇవ్వాలని దేవుడ్ని కోరుకుంటున్నానని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ గారి అర్ధాంగి షహనాజ్ గారు పవిత్ర రంజాన్ మాసంలో ఇంతిఖాల్ అయ్యారని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఆమెకు జన్నత్ లో ఉన్నతమైన స్థానం ప్రసాదించాలని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని అల్లాను ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఫరూఖ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని లోకేశ్ పేర్కొన్నారు.

# చిరంజీవికి ఒక్కసారి చెబితే మానేశాడు... స్పిరిట్ అంటే అదీ!

- మొదటి పేజి తరువాయి

కోకాకోలా తాగడం అనారోగ్యమని, పిల్లలను చెడగొడుతున్నావని చెప్పాను. ఇది గనుక ఆపకపోతే చిల్డ్రన్స్ డే సందర్భంగా ధర్నా చేస్తామని చెప్పాను. ఆదే రోజు అల్లు అరవింద్ నాకు ఫోన్ చేశాడు. ఏంది నారాయణా... చిరంజీవి గారిపై బాంబులు వేశావు అన్నాడు. నేనేం అనలేదయ్యా అని బదులిచ్చాను. మేం ఈ యాడ్ ద్వారా వచ్చే డబ్బులు చిరంజీవి రక్తనిధికి ఖర్చు పెడుతున్నామని అల్లు అరవింద్ చెప్పాడు. అడుసు తొక్కనేల కాలు కడగనేల అనుకున్నాను... రక్తం చెడగొట్టేందుకు ఓవైపు మీరు ప్రచారం చేస్తూ... చెడిపోయిన రక్తాన్ని మళ్లీ బాగు చేయడానికి ఖర్చు పెడుతున్నారా? అదేం అన్యాయమండీ అని అడిగాను. మరుసటి రోజు మళ్లీ ఫోన్ చేశాడు. మాకు 3 నెలలు టైమ్ ఇవ్వు... మాకు అగ్రిమెంట్ ఉంది అని చెప్పాడు. కరెక్ట్ గా మూడు నెలల తర్వాత ఆపేశాడు. మళ్లీ చిరంజీవి ఎప్పుడూ కోకాకోలా యాడ్ లో నటించలేదు. ఎంత డబ్బులు ఇస్తామన్నా ఆయన దాని జోలికి వెళ్లలేదు... అలా ఉండాలి స్పిరిట్" అని వివరించారు.ఢిల్లీలోని ఆంధ్రా భవన్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో నారాయణ మాట్లాడుతూ సినీ పరిశ్రమ ద్వారా వచ్చిన ఖ్యాతిని అడ్డం పెట్టుకొని డబ్బు సంపాదన వ్యామోహంతో అనైతిక చర్యలకు పాల్పడదాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.బెట్టింగ్ యాప్ ల ను ప్రమోట్ చేయడం ద్వారా యువత జీవితాలను నాశనం చేస్తున్నారని ఆక్షేపించారు. గతంలో అల్లూరి రామలింగయ్య వంటి వారు కళను సమాజ అభివృద్ధి కి ఉపయోగ పరచారని గుర్తు చేశారు.సినీ పరిశ్రమలో సక్రమంగా వచ్చే సంపాదన ఉన్నవారు కూడా మరింత సంపాదన కోసం సమాజాన్ని పక్కదారి పట్టించే అనేక అనైతిక ప్రకటనల్లో నటించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తమకే తెలియకుండా బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేశామని ఒకరు, చట్ట పరంగా అవకాశం ఉంది కాబట్టి చేశామని ఒకరు చెబుతున్నారని మండిపడ్డారు. మీకు ఉన్న పాపులరిటి కారణంగా మీరు నటించే, ప్రమోట్ చేసే అంశాలను ప్రజలు సులభంగా నమ్మి తీవ్రంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తించాలన్నారు. బెట్టింగ్ యాప్ లకు వేలాది మంది యువత బలి అవుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నా వాటిని ఇంకా ప్రమోట్ చేయడం నేరమేనని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం కఠినముగానే చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. గుట్కా, పాన్ మసాలాలు, తప్పుడు పద్ధతుల్లో సాగే రియల్ ఎస్టేట్, మోసపూరిత బంగారు వ్యాపారాల ప్రకటనల్లో నటించి సమాజానికి కీడు చేస్తున్నారని పేర్కొన్నారు.

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం...
# విద్యాశాఖ మూసివేత...

- మొదటి పేజి తరువాయి

చేశారు. వైట్‌హౌస్‌లో పాఠశాల విద్యార్థులతో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. విద్యాశాఖ ద్వారా ఎలాంటి ప్రయోజనం లేదని, దాని అధికారాలను రాష్ట్రాలకు తిరిగి అప్పగిస్తామని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, విద్యార్థుల ఫీజు రాయితీలు, కొన్ని ముఖ్యమైన పథకాలను కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ట్రంప్ చర్యను డెమోక్రాట్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇది ఆయన తీసుకున్న అత్యంత వినాశకరమైన చర్యలలో ఒకటని వారు అభివర్ణిస్తున్నారు.విద్యాశాఖ అధికారాలను రాష్ట్రాలకు అప్పగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ మంత్రి లిండా మెక్‌మాన్ తెలిపారు. ప్రజలకు అందుతున్న సేవల్లో ఎటువంటి అంతరాయం లేకుండా చూస్తామని ఆమె స్పష్టం చేశారు. ట్రంప్ ప్రభుత్వంలో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు.

ట్రంప్ బాధ్యతలు స్వీకరించే నాటికి విద్యాశాఖలో 4,100 మంది ఉద్యోగులు ఉండగా, వారిలో 600 మంది స్వచ్ఛందంగా పదవీ విరమణకు ముందుకొచ్చారు. మిగిలిన సిబ్బందిని తగ్గించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. అవసరానికి మించి ఉన్న సిబ్బందిపై వేటు వేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నామని లిండా మెక్‌మాన్ తెలిపారు.కాగా, విద్యాశాఖ మూసివేతపై ఎలాన్ మస్క్ తనదైన శైలిలో సోషల్ మీడియాలో పోస్టుపెట్టారు. విద్యాశాఖను ట్రంప్ సమాధి చేశారన్న అర్థం వచ్చేలా ఒక ఫొటోను పంచుకున్నారు.

## అఖిలప్రియ సొంత పార్టీలో శత్రువులు..
# బయిట పడేదెలా...

**కర్నూలు, మార్చి 21,** మాజీమంత్రి అఖిలప్రియ నిత్యం కాంట్రవర్సీకి కేరాఫ్ అడ్రస్ గా ఉంటారు. ఎవరికైనా ప్రత్యర్థి పార్టీల నుంచి శత్రువులుంటారు. కానీ అఖిలప్రియకు మాత్రం శత్రువులందరూ సొంత వాళ్లే. వాళ్లతో ఈమె శతృత్వం పెంచుకుంటుందో లేక అఖిలప్రియతో వాళ్లు విభేదిస్తున్నారో తెలియదు కానీ సొంత పార్టీ నేతలే ఆమెకు ఇబ్బందికరంగా మారారు. ఆళ్లగడ్డ తన సొంత అడ్డా అని భావించిన అఖిలప్రియకు 2019 ఎన్నికల్లో ఓటమి తప్పలేదు. అయితే ఆ ఓటమికి గల కారణాన్ని అఖిల ప్రియ విశ్లేషించుకోకుండా ఈసారి గెలిచిన తర్వాత కూడా అదే పంథాను కొనసాగిస్తుండటంతో పరిస్థితి మారలేదు. తండ్రి, తల్లి కి ఉన్న బంధాలను కావలని తెంచుకున్నట్లే కనపడుతుంది. ఒంటరిపోరు చేయడానికే అఖిలప్రియ ఇష్టపడుతున్నారని స్పష్టంగా తెలుస్తోంది. భూమా శోభానాగిరెడ్డి, నాగిరెడ్డితో అనుచరులు, బంధువులను అఖిలప్రియ ఇప్పటికే దూరం చేసుకున్నారు. సొంత బంధువులను కూడా ఆమె దగ్గరకు రానివ్వడం లేదు. కనీసం వారి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అఖిలప్రియ 2014లో తల్లి మరణంతో ఆమె రాజకీయాల్లోకి చిన్న వయసులో అడుగు పెట్టారు. వెంటనే ఏకగ్రీవంగా ఆళ్లగడ్డకు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తర్వాత తన తండ్రి భూమా నాగిరెడ్డితో కలసి ఆమె టీడీపీలో చేరారు. నాగిరెడ్డి మరణంతో అఖిలప్రియను మంత్రి పదవి వరించింది. అప్పటి నుంచి ఆమె వ్యవహార శైలి మారింది. మంత్రి పదవిలో ఉన్నంత కాలం అయిన వారిని కూడా కాల్చుకుతిన్నారన్న పేరు పొందడంతో 2019 ఎన్నికలలో ఓటమి పాలు కావాల్సి వచ్చింది.. భూమా నాగిరెడ్డికి అత్యంత సన్నిహితుడు ఏవీ సుబ్బారెడ్డితో బద్ధ శత్రుత్వాన్ని పెంచుకున్నారు.

# ఐపీఎల్ మహా సంగ్రామానికి కౌంట్ డౌన్ : 74 మ్యాచ్ లు.. 65 రోజులు.. 13 నగరాలు..




**హైదరాబాద్ పెన్ పవర్:** మరో సమ్మర్ వచ్చేసింది.. మినీ క్రికెట్.. ఫటాఫట్ క్రికెట్ పండుగ వచ్చేసింది.. ఐపీఎల్ 2025 మహా సంగ్రామానికి కౌంట్ డౌన్ మొదలైంది. 2025, మార్చి 22వ తేదీ నుంచి ప్రారంభం కాబోతున్న మ్యాచ్ తో ప్రపంచం అంతా క్రికెట్ ఫీవర్ లోకి వెళ్లిపోతుంది. ఇప్పటికే టికెట్లు అన్నీ హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. 13 నగరాల్లోని స్టేడియాలు ముస్తాబయ్యాయి. 65 రోజులు.. 74 మ్యాచ్ లు.. 13 నగరాల్లో జరిగే ఐపీఎల్ క్రికెట్ మహా సంగ్రామం పూర్తి వివరాలు.. ఫటాఫట్ తెలుసుకుందామా..

ఈ ఐపీఎల్ లో మొత్తం 10 టీమ్స్ వారి వారి హోమ్ గ్రౌండ్స్ లో మ్యాచ్ లు ఆడనున్నాయి

3 టీమ్స్ మాత్రం అదనంగా సెకండ్ హోమ్ గ్రౌండ్ లో ఆడతాయి

ఢిల్లీ క్యాపిటల్స్ కొన్ని మ్యాచ్ లు విశాఖపట్నంలో ఆడుతుంది

పంజాబ్ కింగ్స్ సెకండ్ హోమ్ గేమ్ ధర్మశాలలో ఆడుతుంది

రాజస్థాన్ రాయల్స్ సెకండ్ హోమ్ గేమ్ గువహతిలో ఆడనుంది.

**ఫార్మాట్ ఎలా ఉంటుంది:**

మొత్తం 10 టీమ్స్ రెండు గ్రూపులుగా విభజించడం జరిగింది.

గ్రూప్ %ూా: జూఖ, ఖఖ=, ==, =జదీ,ౖాదీఖూ

గ్రూప్ %దీ: వీ×, ా=ు, +ు, ఱజ, ౌా+

గ్రూప్ లో ఉన్న ప్రతి టీమ్ ఇతర ఒక్కో టీమ్ తో రెండేసి మ్యాచ్ లు ఆడుతుంది

ఇతర గ్రూప్ లో ఉన్న ఒక్కో టీమ్ తో కూడా రెండు మ్యాచ్ లు ఆడుతుంది

హోమ్ గ్రౌండ్ లో ప్రతి టీమ్ 7 మ్యాచ్ లు ఆడుతుంది

ఇతర గ్రౌండ్ లో కూడా 7 మ్యాచ్ లు ఆడాల్సి ఉంటుంది.

**మ్యాచ్ టైమింగ్స్:**

మధ్యాహ్నం మ్యాచ్ లు 3.30 గంటలకు స్టార్ట్ అవుతాయి

సాయంత్రం మ్యాచ్ లు 7.30 కు ప్రారంభం అవుతాయి.

**మారిన రూల్స్:**

బాల్ పై లాలాజలం (ఉమ్ము) రుద్దడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తేశారు.

అంటే ఇక నుంచి బాల్ పైన ఉమ్ము రుద్దవచ్చు

స్లో ఓవర్ రేట్ కారణంగా కెప్టెన్స్ పై బ్యాన్ ఇకనుంచి ఉండదు

కాకపోతే వారి మ్యాచ్ ఫీజు లో కోత విధిస్తారు

స్లో ఓవర్ రేట్ పై కెప్టెన్స్ కు డీమెరిట్ పాయింట్స్ కూడా ఇస్తారు

మూడేళ్లు ఈ పాయింట్స్ పరిగణనలో ఉంటాయి

ఆఫ్ సైడ్, తలపైనుంచి వెళ్లే వైడ్స్ కోసం డేగకన్ను (Hawk-eye) వినియోగిస్తారు

గతంలో నడుము పైనుంచి వెళ్లే నోబాల్స్ కోసమే వాడేవారు

**5 మంది కొత్త కెప్టెన్లు:**

ఈ ఐపీఎల్ లో 5 టీమ్స్ తమ కెప్టెన్లను మార్చాయి..

పంజాబ్ కింగ్స్ – శ్రేయస్ అయ్యర్

కోల్ కతా నైట్ రైడర్స్ – అజింక్యా రహనే

లక్నో సూపర్ గెయింట్స్ – రిషభ్ పంత్

ఢిల్లీ క్యాపిటల్స్ – అక్షర్ పటేల్

రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ – రజత్ పాటిదార్

**ఫ్యాన్స్ మిస్ అవ్వనున్న ప్లేయర్లు:**

బ్యాక్ ఇంజురీ (వెన్ను నొప్పి) కారణంగా బుమ్రా కొన్ని మ్యాచ్ లకు దూరంగా ఉండనున్నాడు.

లక్నో ప్లేయర్ మయాంక్ సగం మ్యాచ్ లకు దూరం అవుతున్నాడు

అల్లా గజన్ఫర్, లిజాడ్ విలియమ్స్, బ్రైడన్ కెర్సే లు గాయాల కారణంగా అందుబాటులో లేరు

హారీ బ్రూక్ సీజన్ మొత్తానికే తొలగించడ జరిగింది.

# నో బాల్, వైడ్ బాల్ నిర్ణయం మరింత పక్కాగా.. ఇక నుంచి కొత్త టెక్నాలజీ.. కొత్త రూల్స్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ అంటేనే కొత్త కొత్త ప్రయోగాలకు, మార్పులకు, రూల్స్ కు వేదిక. ప్రతి సీజన్ లో ఏదో ఒక నిబంధనను తీసుకురావడం చూస్తూనే ఉన్నాం. క్రికెట్ మరింత ఈజీగా ఉండేందుకు టెక్నాలజీని వినియోగించుకుని మార్పులు చేస్తూ వస్తోంది బీసీసీఐ. తాజాగా IPL 2025 లో భాగంగా నోబాల్స్ కు సంబంధించి కొత్త రూల్స్, కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చింది బీసీసీఐ.

ఈ ఐపీఎల్ లో నోబాల్, వైడ్ బాల్ నిర్ణయం 100 శాతం పక్కాగా ఉండేందుకు.. షార్ట్ డెలివరీస్ ను అంచనా వేసేందుకు వినూత్నమైన పద్ధతిని తీసుకొచ్చింది బీసీసీఐ. ప్రస్తుతం ఫాస్ట్ బౌలర్స్ కు రెండు బౌన్సర్స్ వేసుకునే చాన్స్ ఉంది. మూడో బౌన్సర్ ను వైడ్ గా కన్సిడర్ చేస్తారు. అయితే బ్యాటర్ తలపై నుంచి వెళ్లే బాల్ ను వైడ్ బాల్ గా డిసైడ్ చేస్తారు. ఇవి ఇప్పటివరకు ఉన్న నియమాలే.

నడుము పైనుంచి వెళ్లే ఫుల్ టాస్ బాల్ ను కొలిచేందుకు.. కచ్చితత్వం కోసం ప్రతి ప్లేయర్ నడుమును టేప్ తో కొలిచేలా IPL2024 లో నిబంధనలు తెచ్చింది బీసీసీఐ. అయితే ఈ సారి నడుముతో పాటు భుజం (షోల్డర్), తల (హెడ్) ను కొలిచేలా కొత్త నిబంధన తీసుకొచ్చింది. బ్యాటర్ క్రీజ్ లో బాల్ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నపుడు అతడి నడుము, భుజం, తల ఎంత ఎత్తు ఉంటుందో దాన్ని కన్సిడర్ చేస్తారు. ఈ కొలతలను సిస్టమ్ లోకి ఎంట్రీ చేస్తారు. థర్డ్ అంపైర్ల దగ్గర కూర్చునే హాక్ ఐ (పై నుంచి చూసే కెమెరా – డేగ కన్ను) ఆపరేటర్లకు నడుంపై నుంచి వెళ్లే ఫుల్ టాస్ వైడ్లకు, నోబాల్ వైడ్ బాల్ కు సంబంధించిన బౌన్సర్ లను రివ్యూ చేసేందుకు ఇది చాలా ఉపయోగపడుతుంది.

**ఈ సారి 7 మంది కొత్త అంపైర్లు:**

హై ప్రెజర్ మ్యాచ్ ల కోసం ఈసారి 7 మంది కొత్త అంపైర్లను ప్రవేశపెడుతోంది బీసీసీఐ. అందులో స్వరూపానంద్ కన్నూర్, అభిజీత్ భట్టాచార్య, పారాశర్ జోషి, అనిశ్ సహస్రబుద్ధే, కేయూర్ కేల్కర్, కౌశిక్ గాంధీ, అభిజీత్ బెనర్జీ. అయితే సీనియర్ అంపైర్లైన ఎస్.రవి, సీకే నందన్ ఈ కొత్త అంపైర్లకు మెంటర్స్ గా వ్యవహరిస్తున్నారు.

# ఉప్పల్ స్టేడియం భద్రతకు సర్వం సిద్ధం : ఇక మ్యాచ్‌లు హ్యాపీగా ఆడుకోవటమే



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్న %ఖూా% పండుగ మరికొన్ని గంటల్లో షురూ అవ్వబోతోంది. ఫ్యాన్స్ ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకుని రెడీ గా ఉన్నారు. ఐపీఎల్ అంటే ఫుల్ హంగామా చేసే హైదరాబాద్ ఫ్యాన్స్.. మ్యాచ్ కోసం ప్లాన్స్ సిద్ధం చేసుకున్నారు. శనివారం (మార్చి 22) ఐపీఎల్ ప్రారంభం కానుండటంతో ప్రేక్షకుల్లో సందడి మొదలయ్యింది. ఐపీఎల్ మ్యాచ్ ల కోసం ఉప్పల్ స్టేడియం సిద్ధమయ్యింది. మ్యాచ్ ల కోసం పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు సీపీ సుధీర్ బాబు తెలిపారు. మొత్తం 3 వేలకు పైగా పోలీస్ బలగాలతో, 450 సీసీ కెమెరాలతో నిత్యం నిఘా ఉంటుందని తెలిపారు. ప్రతి గేట్ దగ్గర మొబైల్ చెకింగ్ ఉంటుందని ప్రెస్ మీట్ లో చెప్పారు. ఉప్పల్ లో మొత్తం 7 లీగ్ మ్యాచ్ లు ఉన్నాయి. అందుకోసం ఉప్పల్ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. మ్యాచ్ సందర్భంగా వచ్చే ప్రేక్షకులకు వాటర్ బాటిల్స్, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని అన్నారు. ఖఆదివారం (మార్చి 23) మధ్యాహ్నం 3.30 కు మ్యాచ్ సన్ రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. మ్యాచ్ కోసం 3 గంటల ముందే గేట్లు ఓపెన్ చేస్తామని తెలిపారు. ప్రేక్షకులు ముందుగానే స్టేడియానికి చేరుకోవాలని సూచించారు. ప్రేక్షకుల వాహనాల పార్కింగ్ కోసం19 పార్కింగ్ ప్లేసులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రేక్షకుల రవాణా సౌకర్యం కోసం మెట్రో సర్వీసులు అర్ధరాత్రి వరకు ఉంటాయని తెలిపారు.



**ఐశ్వర్య రాజేష్ గోల్డెన్ ఆరా ప్రకాశవంతంగా మెరిసింది**

# దేవరకొండ కింగ్‌డమ్.. పార్ట్ 2 ఉంది కానీ..



విజయ్ దేవరకొండ కెరీర్‌లో మరో పాన్ ఇండియా మాస్ ఎంటర్టైనర్‌గా వస్తున్న చిత్రం కింగ్‌డమ్. ఈ సినిమా గురించి మొదటి అనౌన్స్‌మెంట్ నుంచే హైప్ కొనసాగుతోంది. 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం, విజయ్ దేవరకొండ అభిమానులను ఎప్పటి నుంచో ఉత్కంఠలో పడేసింది. స్టార్ హీరోకు సరిపోయే స్థాయిలో భారీ యాక్షన్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం, రీసెంట్‌గా మరో ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను అందుకుంది. ఇప్పటివరకు ఈ సినిమాను స్ట్రాంగ్ స్టోరీ లైన్ ఉన్న మూవీగా మాత్రమే చూశారు. కానీ ఇప్పుడు ఇది రెండు పార్ట్‌లుగా తెరకెక్కనున్నట్లు అధికారికంగా బయటకొచ్చింది. సినిమా షూటింగ్ దశలోనే ఉన్నప్పటికీ, మేకర్స్ ప్రమోషన్స్‌కి మోడ్రన్ స్ట్రాటజీ ఫాలో అవుతున్నారు. ఇటీవలే మ్యాడ్ స్క్వేర్ ప్రమోషన్స్‌లో భాగంగా నిర్మాత నాగవంశీ ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమా హై బడ్జెట్‌లో రూపొందుతుండటంతో పాటు, యాక్షన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కలిపి విజయ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ మూవీల్లో ఒకటిగా నిలవబోతోందని తెలిపారు. ఈ సినిమా మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నాగవంశీ మాట్లాడుతూ, "కింగ్‌డమ్ కథ రెండు పార్ట్‌లుగా నాకు చెప్పబడింది. స్టోరీని బలవంతంగా లెంగ్త్ పెంచి సీక్వెల్ చేయడం లేదు. గౌతమ్ మొదటి భాగం చెప్పినప్పుడు, రెండో పార్ట్‌కు వేరే స్క్రీన్‌ప్లే ఉంటుందని చెప్పాడు. అయితే, రెండో భాగానికి టైటిల్ ఇంకా ఖరారు కాలేదు. మొదటి పార్ట్ విజయాన్ని బట్టి సీక్వెల్ తీసే విషయంపై నిర్ణయం తీసుకుంటాం. ఈ సినిమా ప్రేక్షకుల అంచనాలను అందుకునేలా అన్ని మేజర్ టిక్ బాక్స్‌లను పూర్తి చేస్తుందని నమ్మకంగా చెబుతాను" అంటూ క్లారిటీ ఇచ్చారు. ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందించగా, సితార ఎంటర్టైన్మెంట్స్ భారీగా నిర్మిస్తోంది. విజువల్స్ పరంగా, సాంకేతికంగా కింగ్‌డమ్ కొత్త లెవెల్‌లో ఉంటుందని టాక్. యాక్షన్ ఎపిసోడ్స్ మాస్ ప్రేక్షకులను థ్రిల్ చేసేలా ఉంటాయని సమాచారం. విజయ్ దేవరకొండ కెరీర్‌లో ఇదివరకు చూడని యాక్షన్ మోడ్‌ను ఇందులో చూపించబోతున్నారని ఫిల్మ్ సర్కిల్స్ చెబుతున్నాయి. ఇప్పటి వరకు విడుదలైన పోస్టర్లు, వీడియో గ్లింప్స్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. మే 30న గ్రాండ్ రిలీజ్ కోసం సన్నాహాలు జరుగుతుండగా, మూవీ ప్రీ రిలీజ్ బిజినెస్ కూడా హాట్ టాపిక్‌గా మారింది. కింగ్‌డమ్ విజయం సాధిస్తే, రెండో భాగం మరింత భారీ స్థాయిలో తెరకెక్కించే అవకాశం ఉం ది. మరి, విజయ్ దేవరకొండ ఈ సినిమా ద్వారా బ్లాక్‌బస్టర్ అందుకుంటాడో లేదో చూడాలి.




**దివ్య భారతి పసుపు రంగులో స్టన్స్ చేస్తూ, కింగ్‌స్టన్ యొక్క థ్రిల్స్‌కి జీవం పోసింది**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com